
టంగుటూరు-అలకూరపాడు మధ్య పొంగుతున్న వాగులో నుంచి వస్తున్న యువకుడు


ఉధృతంగా ప్రవహిస్తున్న కొత్తకోట వాగు

జిల్లాకు వాయుగుండం ముప్పుతప్పింది. నాలుగు రోజుల పాటు దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందన్న వాతావరణశాఖ సమాచారం, ప్రభుత్వ విపత్తుల విభాగం హెచ్చరికలు, తదనుగుణంగా తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజానీకం ఆందోళన చెందింది. భారీవర్షాలు కురిసి, వరదలు వస్తే ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూసే ప్రయత్నంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా నేతృత్వంలో రాత్రింబవళ్లూ యంత్రాంగం కంటి మీద కునుకు లేకుండా పని చేసింది. గురువారం తెల్లవారుజామున వాయుగుండం తీరం దాటడంతో అందరూ కుదుటపడ్డారు. ప్రజానీకం తేరుకుని ఎవరి పనులపై వారు దృష్టిసారించగా అధికార యంత్రాంగం కాస్తంత ఊపిరిపీల్చుకుంది.

తప్పిన ముప్పు

తేరుకుంటున్న ప్రజానీకం

ఊపిరిపీల్చుకున్న యంత్రాంగం

- వారంలో 15.32 సెం.మీ వర్షపాతం నమోదు
- అధిక ప్రాంతాల్లో భారీ వానలు
- పలు ప్రాంతాల్లో వాగులు, వంకలలో ఉధృతంగా నీటి ప్రవాహం

ఒంగోలు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): వాయుగుండం తీరం దాటడంతో ముంపు గండం తప్పింది. గురువారం మధ్యాహ్నం నుంచి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చాయి. ప్రభుత్వ యంత్రాంగం ఊపిరిపీల్చుకుని తమ పనుల్లో నిమగ్నమయ్యారు. తమిళనాడు ప్రాంతంలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత ఆదివారం నుంచి వర్షాల జోరు పెరగ్గా అల్పపీడనం వాయుగుండంగా బలపడి భారీవర్షాలు కురుస్తాయన్న సంకేతాలు జిల్లా యంత్రాంగానికి అందాయి. దీంతో మొత్తం యంత్రాంగాన్ని కలెక్టర్ అన్సారియా అప్రమత్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరించినట్లుగానే ఆదివారం ప్రారంభమైన వర్షాలు బుధవారం రాత్రి వరకు తెరిపి లేకుండా సాగాయి. అప్పటికే మూడు రోజులు నుంచి ఒక మోస్తరు వానలు పడుతుండగా తొలుత అల్పపీడనంగా తర్వాత వాయుగుండంగా మారి దానితో భారీవర్షాలు కురిశాయి. అలా ఈనెల 11 నుంచి గురువారం వరకు జిల్లాలో సగటున 15.32 సెం.మీ వర్షపాతం నమోదైంది. జిల్లాలో వార్షిక వర్షపాతం 755.50మి.మీ కాగా అత్యధికంగా అక్టోబరులోనే కురుస్తుంది. సగటున ఈ నెలలో 205.50 మి.మీ నమోదు అవుతుంది. అలా ఈనెల 10వతేదీ రాత్రి నుంచి వర్షాలు ప్రారంభమయ్యాయి. రోజు ఏదో ఒక ప్రాంతంలో జల్లులు కొన్నిచోట్ల ఒక మోస్తరు వర్షం పడింది.

అప్రమత్తంగానే యంత్రాంగం

ఇటీవల విజయవాడ వరదల అనుభవంతో జిల్లాలో అలాంటి దుస్థితి ఏర్పడకుండా చూడాలన్న లక్ష్యంతో కలెక్టర్ అన్సారియా నాలుగు రోజుల పాటు కంటి మీద కునుకు లేకుండా తాను పనిచేయడమే కాకుండా మొత్తం యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి నడిపించారు. వరుసగా నాలుగు రోజులు స్కూళ్లకు సెలవులు కూడా ముందు జాగ్రత్తగా ఇచ్చారు. భారీవర్షాలు కురిస్తే

6వ పేజీలో...

అంతా ఇబ్బందికరమే

దాదాపు 12 మండలాల్లో ప్రత్యేకించి తూర్పు, దక్షిణ ప్రాంత మండలాల్లో 20 నుంచి 34 సెం.మీ వరకు సగటు వర్షపాతం నమోదైంది. ఆ ప్రభావం అటు పంటలపైనా ఇటు అన్నివర్గాల ప్రజలపైనా కనిపించింది. సుమారు లక్షా 60వేల హెక్టార్లలో వివిధ రకాల పైర్లు పొలంలో ఉండగా వర్షాలు అధికమైతే తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆందోళన చెందారు. సముద్రంలోకి వేటకు వెళ్లకుండా మత్స్యకారులు ఆగిపోయారు. పట్టణాలలో చిరు వ్యాపారులు నష్టపోగా, పండుగల వేళ ఆశించిన స్థాయిలో వ్యాపారాలు జరగలేదని పెద్దస్థాయి వ్యాపారులు ఆందోళన చెందారు. ఇక వాగులు, వంకలు పొంగి రవాణాకు ఆటంకం ఏర్పడింది.

మండలం	వర్షపాతం
ఈనెల 11 నుంచి నమోదైన వర్షపాతం వివరాలు	
టంగుటూరు	34.10
సింగరాయకొండ	30.42
ఒంగోలు	29.23
జరుగుమల్లి	28.60
కొండపి	27.89
నాగులుప్పలపాడు	25.60
మద్దిపాడు	23.96
తాళ్లూరు	23.59
కొత్తపట్నం	22.64
పొన్నలూరు	22.64
సీఎస్‌పురం	21.56
సంతనూతలపాడు	20.53
మర్రిపూడి	19.00
చీమకుర్తి	18.91
పీసీపల్లి	15.52
పొదిలి	15.02


వెలిగండ్లలో దెబ్బతిన్న సజ్జను పరిశీలిస్తున్న అధికారులు

2,062 హెక్టార్లలో పంటలకు నష్టం

జిల్లాలో కురిసిన భారీవర్షాలకు 2,062 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయాధికారులు ప్రాథమికంగా గుర్తించారు. పది మండలాల పరిధిలోని 48 గ్రామాల్లో పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. సజ్జ 1,565 మినుము 457 వరి 40 హెక్టార్లలో దెబ్బతిన్నట్లు గుర్తించారు. 1,706 మంది రైతులకు సంబంధించి పైర్లు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా గుర్తించి ప్రభుత్వానికి నివేదించారు.

పొదిలిలో సజ్జ పంటను పరిశీలిస్తున్న నారాయణరెడ్డి




విద్యుత్‌శాఖ కార్యాలయం తాళాలు పగులగొట్టి తలుపులు తీస్తున్న అధికారులు

ముదురుతున్న వివాదం

కార్యాలయం తాళాలు పగులగొట్టి లోపలకు ప్రవేశించిన విద్యుత్‌శాఖ అధికారులు

చర్చలకు సహకరించని ఇంటి యజమానులు

దర్శి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్‌శాఖ కార్యాలయ అద్దె భవనం వివాదం రోజురోజుకూ ముదురుతోంది. ఇంటి యజమానులతో విద్యుత్ శాఖ అధికారులు జరిపిన చర్చలు ఫలించలేదు. దీంతో విద్యుత్ శాఖ అధికారులు, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు, పెద్దమనుషుల సమక్షంలో గురువారం కార్యాలయ భవనం తాళాలు పగులకొట్టి లోపలికి వెళ్లి విధులు నిర్వహించారు. గత మూడు రోజులుగా ఇంటి యజమానులకు విద్యుత్‌శాఖ అధికారులకు మధ్య వివాదం జరుగుతున్న విషయం తెలిసిందే. అక్కడ పనిచేస్తున్న జేఏవో నాదెళ్ల వేణుగోపాల్ అద్దె ఖరారు పత్రాల కోసమని నమ్మించి ఖాళీ పత్రాలపై సంతకాలు చేయించుకొని మోసం చేశాడని ఇంటి యజమానులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ ఖాళీపత్రాలలో ఇంటి పక్కన ఉన్న స్థలాన్ని తనకు విక్రయించినట్లు వేణుగోపాల్ రికార్డు సృష్టించుకొని తమను ఇబ్బందిపెడుతున్నాడని

6వ పేజీలో...


వైద్యులను ప్రశ్నిస్తున్న మంత్రి

ఇంకా వైఎస్సార్ ఆరోగ్యశ్రీనా?

జీజీహెచ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి స్వామి

గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు డీఎడిక్షన్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు

ఒంగోలు, కార్పొరేషన్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్) అధికారుల నిర్లక్ష్యంపై మంత్రి డాక్టర్ శ్రీబాల వీరాంజనేయ స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం కలెక్టర్ అన్సారియా, ఎమ్మెల్యే జనార్దన్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి ఆసుపత్రిలో వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ బోర్డు ఉండటాన్ని చూసి మండిపడ్డారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు పూర్తయినా ఇంకా అధికారులు తీరు మారలేదన్నారు. వెంటనే ఎన్టీఆర్ వైద్యసేవ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలో అందుతున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. లోపాలు సరిదిద్దుకుని మెరుగైన సేవలు అందించాలన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ వైసీపీ హయాంలో జీజీహెచ్‌ను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. జగన్ ప్రభుత్వంలో నాసిరకం మద్యంతో 20 ఏళ్ల నుంచి 40 ఏళ్ల వయస్సు ఉన్న యువకులు వేలాది మంది లివర్ దెబ్బతిని చనిపోయారని చెప్పారు. కూటమి ప్రభుత్వం రూ.99లకే నాణ్యమైన మద్యం అందించడంతోపాటు, ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. వైసీపీ హయాంలో పాఠశాలలు, కాలేజీలు గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మారాయని, అవి అమ్మే వారిపై రౌడీషీట్లు తెరుస్తామని హెచ్చరించారు. వీధుల్లో వాళ్ల ఫొటోలతో ఫ్లెక్సీలు వేయిస్తామని హెచ్చరించారు. డీఎడిక్షన్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి గంజాయి, డ్రగ్స్ నిర్మూలిస్తామని మంత్రి స్వామి స్పష్టం చేశారు.

రోగులకు మెరుగైన సేవలే లక్ష్యం

మంత్రి స్వామి

6వ పేజీలో...

ఎక్సైజ్ శాఖలో కలవరం

మద్యం మాల్స్‌లో రూ.2.34 కోట్లు గోల్‌మాల్

విచారణ చేపట్టిన ఒంగోలు ఆర్డీవో

మేము బాధితులమయ్యామంటూ కలెక్టరేట్ ఎదుట సిబ్బంది బంధువుల ఆందోళన

పరారీలో ఎక్సైజ్ కానిస్టేబుల్, సూపర్ వైజర్

ఒంగోలు క్రైం, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): మద్యం మాల్స్‌లో రూ.2.34 కోట్లు గోల్‌మాల్ కావడం ఎక్సైజ్ శాఖలో కలవరం సృష్టిస్తోంది. అందులోనూ ఓ కానిస్టేబుల్ సూత్రధారి అని ఆరోపణ రావడం, అంతేకాదు అతనిని అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలని మాల్స్‌లో పనిచేసిన సిబ్బంది బంధువులు కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేయడం ఇందుకు కారణమైంది. ఇదే క్రమంలో ఎక్సైజ్ కమిషనర్ నేరుగా జిల్లా అధికారులతో మాట్లాడి ఏమి జరిగిందని ఆరా తీయడంతో అధికారులు తలలు పట్టుకున్నారు. జేసీ గోపాలకృష్ణ ఆదేశాల మేరకు ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్నను విచారణాధికారిగా నియమించారు. ఒంగోలులోని మద్యం మాల్స్‌లో రూ.2.34 కోట్లు నగదు మాయం అయినట్లు ఈఎస్ ఎస్.కె. ఖాజామొహిద్దీన్ తెలిపారు. మంగమ్మ కాలేజీ వద్ద ఉన్న మాల్‌లో రూ.1,53,10,600, మంగమూరు రోడ్డు జంక్షన్ వద్ద ఉన్న మాల్‌లో

6వ పేజీలో...



డీఈవో తీరుపై తీవ్ర వ్యతిరేకత

ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల్లో అసంతృప్తి

అవినీతి వ్యవహారాలపై ఆర్జేడీ విచారణ

సంజాయిషీ నోటీసు జారీ

ఒంగోలు విద్య, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యాశాఖాధికారి డి.సుభద్ర వ్యవహార శైలిపై ఆ శాఖ ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అలాగే జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు కూడా అసంతృప్తిలో ఉన్నారు. ఇప్పటికే ఆమెపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. విజయవాడ వరద బాధితుల సహాయార్థం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో వసూలు చేసిన విరాళాల్లో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం(టీఎన్‌యుఎస్) నాయకులు పాఠశాల విద్యా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రైవేటు పాఠశాలల ప్రారంభ అనుమతులు, గుర్తింపు కోసం భారీ మొత్తాలు వసూలు చేస్తున్నట్లు ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. ఈ ఫిర్యాదులపై పాఠశాల విద్య గుంటూరు ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి డీఈవోకు సంజాయిషీ నోటీసు జారీచేశారు. అదేవిధంగా విజయవాడ వరద బాధితుల కోసం వసూలు చేసిన విరాళాల గోల్‌మాల్ పైనా ఆయనే స్వయంగా విచారణ చేశారు.

ప్రజాప్రతినిధుల్లోనూ అసంతృప్తి

డీఈవో వ్యవహారశైలిపై అటు జిల్లా ఉన్నతాధికారులు, ఇటు ప్రజాప్రతినిధుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రజాప్రతినిధుల సిఫార్సులకు విలువ ఇవ్వకపోవడంతో వారు భగ్గుమంటున్నారు. సమాధానం చెప్పే తీరు కూడా వారికి ఆగ్రహం

6 పేజీలో...

అతితక్కువ కాలంలోనే వ్యతిరేకత

డీఈవోగా బాధ్యతలు స్వీకరించిన అనతి కాలంలోనే ఆమెపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. కార్యాలయ సిబ్బందిని కనీసం మనుషులుగా చూడకపోవడం, వారిని పరుషంగా మాట్లాడటం వారికి బాధ కలిగించింది. వచ్చిన కొత్తల్లోనే ఒక ఉద్యోగిని తన చాంబర్‌కు పిలిచి యూజ్‌లెస్ ఫెలో అంటూ రెచ్చిపోయారు. ఆమె మాటలకు బిక్కచచ్చిన ఆ ఉద్యోగికి కన్నీళ్లే తక్కువ. ఇలాంటి వాతావరణం నడుమ డీఈవో పిలిస్తే ఆమె చాంబర్‌లోకి వెళ్లాలంటేనే ఉద్యోగులు భయపడిపోతున్నారు. కార్యాలయంలో ఒకరిద్దరు తప్ప అందరిదీ ఇదే పరిస్థితి. జిల్లాలో ఇప్పటివరకు పనిచేసిన డీఈవోల్లో తక్కువ కాలంలో ఇంత వ్యతిరేకతను మూటగట్టుకున్న అధికారిగా సుభద్ర నిలిచారు.

ఆ చేతులతో అద్భుతాలు



7వ పేజీలో...

ఇండస్ట్రియల్ ఏరియాలో ఆక్రమణల తొలగింపు

ఒంగోలు నగర పరిధిలో అధికారుల చర్యలు

పల్లెల్లో పండుగ

6వ పేజీలో...



జోరుగా శంకుస్థాపనలు

పాల్గొంటున్న టీడీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు

వైపాలెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎరిక్షన్‌బాబు



నేడు నేతలతో చంద్రబాబు సమావేశం

సభ్యత్వ నమోదు, ఇసుక, మద్యం పాలసీలపై దిశానిర్దేశం

జిల్లా నుంచి హాజరుకానున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

ఒంగోలు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ కీలక ప్రజాప్రతినిధులతో శుక్రవారం ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లాలకు చెందిన టీడీపీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను ఆహ్వానించారు. పార్టీ సభ్యత్వనమోదు ప్రక్రియ గత ఎన్నికల సమయంలో వాయిదా పడటంతో ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు చేపట్టాలని టీడీపీ అధిష్ఠానం భావిస్తున్నది. అందుకు సంబంధించి షెడ్యూల్‌ను ఈ సమావేశంలో ఇవ్వనున్నారు. అదే సమయంలో రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇసుక సరఫరా, మద్యం అమ్మకాలలో నూతన పాలసీలను తెచ్చింది. ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని నిర్ణయించి అమలులోకి తెచ్చారు. అలాగే వైసీపీ ప్రభుత్వం మద్యం దుకాణాలు పెట్టి అమ్మకాలు చేయగా పెద్ద ఎత్తున ప్రభుత్వ పెద్దలు దోపిడీ చేశారు. దీంతో టీడీపీ ప్రభుత్వం ప్రస్తుతం ప్రైవేటు మద్యం షాపులు ఏర్పాటు చేసింది. రెండు రోజుల క్రితమే అందుకు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేయగా కొత్త దుకాణాలు ప్రారంభమయ్యాయి. పలు ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా, మద్యం దుకాణాల్లో సిండికేట్లు చేయడం, తమ అనుమతి లేకుండా లైసెన్సుకు దరఖాస్తులు చేయరాదని చాలా మంది టీడీపీ ఎమ్మెల్యేలు బెదిరింపులకు దిగారు. దీంతో శుక్రవారం నాటి సమావేశంలో ఈ రెండింటిపైనా చంద్రబాబు హెచ్చరికలతో కూడిన దిశానిర్దేశం చేయనున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 15నుంచి 20 మంది పట్ల చంద్రబాబు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని, అందులో ఐదారుగురి గురించి సమావేశంలో ప్రస్తావించవచ్చని కూడా తెలుస్తుండగా, అలాంటి వారిలో జిల్లా నేతలున్నారా, లేదా అన్నది స్పష్టత లేదు. మంత్రి డాక్టర్ స్వామి, ఎంపీ మాగుంటతో పాటు జిల్లాలోని టీడీపీ ఎమ్మెల్యేలు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. అలాగే ఓటమి చెంది నియోజకవర్గ ఇన్‌చార్జిలుగా ఉన్నవారితోనూ అధినేత చంద్రబాబు ఈ తరహా సమావేశం నిర్వహించనున్నారు.

ముదురుతున్న వివాదం

(5వ పేజీ తరువాయి)

ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. విజయవాడ నుంచి కార్పొరేట్ అధికారులు ఇక్కడకు వచ్చి విచారణ చేసి వెళ్లారు. అయినప్పటికీ ఇంటి యజమానులు అద్దెకు ఇచ్చిన విద్యుత్ కార్యాలయ భవనానికి రెండురోజుల క్రితం తాళాలు వేశారు. ప్రభుత్వ విధులకు అడ్డంకి కల్గించకూడదని అధికారులు నచ్చజెప్పినప్పటికీ వారు వినిపించుకోలేదు. ఈనేపథ్యంలో గురువారం పోలీసు, రెవెన్యూ అధికారులను పిలిపించుకొని పెద్దల సమక్షంలో ఇంటితాళాల పగులకొట్టి విధులు నిర్వహించారు. ఈ కార్యాలయంలోనే విద్యుత్ వినియోగదారులు బిల్లులు కూడా కట్టించుకుంటారు. కార్యాలయం తాళాలు వేయటంతో బిల్లులు చెల్లించే వీలులేక వినియోగదారులు కూడా ఇబ్బంది పడ్డారు. ఎట్టకేలకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాళాలు పగుల కొట్టి విధులు గురువారం యథావిధిగా నిర్వహించారు.

ఎక్సైజ్ శాఖలో కలవరం

(5వ పేజీ తరువాయి)

రూ.81,23,170లు మొత్తం రూ.2,34,33,770 గోల్‌మాల్ జరిగింది. అందుకు అక్కడ వెరిఫికేషన్ అధికారిగా ఉన్న కానిస్టేబుల్ మార్నేని వెంకటరమణ కారణమని రెండు మాల్స్‌లో పని చేసే సిబ్బంది బంధువులు ఆరోపిస్తున్నారు. అంతేకాదు ఆ కానిస్టేబుల్‌కు ఎక్సైజ్ శాఖ సహకరిస్తుందని వారు పేర్కొన్నారు. ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

పరారీలో కానిస్టేబుల్ రమణ, సూపర్‌వైజర్

మాల్స్‌లో నగదు గోల్‌మాల్ జరిగిందని అక్కడ పనిచేస్తున్న సిబ్బంది మంగళవారం ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. అందుకు బాధ్యుడు కానిస్టేబుల్ రమణ అంటూ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఒంగోలు తాలూకా పోలీసులు మంగళవారం ఒంగోలు ఎక్సైజ్ సీఐ, కానిస్టేబుల్ రమణను పిలిపించి విచారణ చేశారు. అయితే శాఖ నుంచి ఫిర్యాదు వచ్చిన తర్వాత కేసు నమోదు చేస్తామని సీఐ ఆజయ్‌కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో కానిస్టేబుల్ రమణ, సూపర్‌వైజర్ అనిల్‌కుమార్ పరారీలో ఉన్నారు. మిగిలిన ఒక సూపర్‌వైజరు, ఆరుగురు సేల్స్‌మెన్లను బుధవారం రాత్రి ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

అన్నీ అనుమానాలే

ప్రభుత్వం నిర్వహిస్తున్న మద్యం మాల్స్‌లో భారీగా గోల్‌మాల్ జరగడం చర్చనీయాంశంగా మారింది. అక్కడ పనిచేసేది ప్రైవేటు వ్యక్తులు. అయినప్పటికి వారిపై ఎక్సైజ్ శాఖ అధికారుల పర్యవేక్షణ ఉంటుంది. అంత మొత్తంలో గోల్‌మాల్ అయితే అక్కడ పనిచేస్తున్న సిబ్బంది ఎస్పీకి ఫిర్యాదు చేసే వరకు బయటకు రాలేదు అంటే అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోంది.

డీఈవో తీరుపై తీవ్ర వ్యతిరేకత

(5వ పేజీ తరువాయి)

కలిగిస్తోంది. ఇకపోతే ప్రజాప్రతినిధులతో సిఫార్సు చేయించుకున్న ఉద్యోగులపైనా డీఈవో విశ్వరూపం చూపిస్తుండటంతో వారు వణికిపోతున్నారు. ఒక ప్రజాప్రతినిధి అయితే డీఈవోను పిలిపించి వెంటనే సెలవులో వెళ్లిపోమ్మని ఆదేశించారు. ఇంకో ప్రజాప్రతినిధి అయితే 'డీఈవోను బదిలీ చేయిస్తున్నాం, కొత్త అధికారి వచ్చిన తర్వాత మన పనులు చేయించుకుందాం' అంటున్నారంటే డీఈవో పనితీరు పట్ల వారు ఎంత విసిగిపోయారో ఇట్టే తెలుస్తోంది.

డీఈవోపై అవినీతిపై విచారణ

విజయవాడ వరద బాధితుల కోసం ఎంత మొత్తం విరాళాలు వసూలు చేశారు. ఆ మొత్తాన్ని ఏ అంశాలకు వ్యయం చేసింది డీఈవో గోప్యంగా ఉంచారు. దీంతో అందరిలో విరాళాలు గోల్‌మాల్ జరిగినట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీనిపై టీఎన్‌యూఎస్ చేసిన ఫిర్యాదుపై ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి విచారణ నిర్వహించారు. ఈ అంశంపై ఇంకా విచారణ నివేదికను సమర్పించలేదని తెలిసింది.

సుభద్రకు సంజాయిషీ నోటీసులు

ప్రైవేటు పాఠశాలలకు ప్రారంభ అనుమతులు, గుర్తింపు జారీలో డీఈవో భారీమొత్తంలో అవినీతికి పాల్పడినట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ప్రజాసంఘాల నాయకులు ఈ మేరకు పాఠశాల విద్య కమిషనర్‌కు, ఆర్జేడీకి ఫిర్యాదు చేశారు. పాఠశాల ప్రారంభ అనుమతికి రూ.50 వేలు, గుర్తింపు ఉత్తర్వుల జారీకి రూ.50వేలు వంతున వసూలు చేస్తున్నట్లు వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలల గుర్తింపు వ్యవహారం మొత్తం ఆన్‌లైన్ కావడంతో మూడో కంటికి తెలియకుండా ఈ వసూళ్లపర్వం జరుగుతోంది. ఈ ఫిర్యాదులపై ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి డీఈవోకు సంజాయిషీ నోటీసులు జారీచేశారు. నోటీసు రావడంతో కార్యాలయ సిబ్బందిపై డీఈవో చిందులు తొక్కినట్లు తెలిసింది. కాగా ఈ వ్యవహారం నడుస్తున్న సమయంలో డీఈవో వారంపాటు సొంత పనుల కోసం సెలవులో వెళ్లడం గమనార్హం.

తప్పిన ముప్పు

(5వ పేజీ తరువాయి)

ఎనిమిది మండలాల్లోని 13 గ్రామాల్లో వాటి పరిధిలో 52 ఆవాసాలల్లోని 56 వేల కుటుంబాల వారు మునకకు గురయ్యే అవకాశం ఉందని గుర్తించి చర్యలు చేపట్టారు. అయితే బంగాళాఖాతంలో వాయుగుండం జిల్లాలో వరదలు వచ్చేస్థాయికి రాకుండా వర్షాలకే పరిమితమైంది. ఉత్తర తమిళనాడులో చెన్నైకి సమీపంలో గురువారం తెల్లవారుజామున వాయుగుండం తీరం చేరడంతో జిల్లాపై ఆ ప్రభావం గురువారం ఉదయం నుంచి తగ్గిపోయింది. అలా వాయుగుండం ముప్పు జిల్లాకు తప్పిపోవడంతో నాలుగు రోజుల పాటు ముందస్తు చర్యలతో రాత్రింబవళ్లు పనిచేసిన యంత్రాంగం ఊపిరిపీల్చుకున్నారు. అదేసమయంలో వర్షం తెరపి ఇవ్వడంతో వివిధ వర్గాల ప్రజలు ఎవరి పనులలో వారు నిమగ్నమయ్యారు. అయితే భారీవర్షాలు కురవడంతో వివిధ ప్రాంతాల్లోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

తహసీల్దార్‌పై కేసు నమోదు

- పొదిలి జూనియర్ సివిల్‌కోర్టు తీర్పు
- మరో ఐదుగురిని నిందితులుగా చేర్చాలని ఆదేశం

పొదిలి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఒకరి భూమి మరొకరికి దక్కేలా తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించిన అధికారులపై కేసు నమోదు చేయాలని పొదిలి జూనిర్ సివిల్‌కోర్టు తీర్పు నిచ్చింది. ఆ మేరకు తీర్పు ఉత్తర్వులను స్థానిక పోలీసు స్టేషన్‌కు పంపించింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని జూనియర్ కళాశాల సమీపంలో విశ్వనాథ శాస్త్రి సొసైటీకి చెందిన సర్వే నంబరు 212, 213లో 15 సెంట్ల భూమి ఉంది. దీనిలో ఇంచుమించు 3 సెంట్ల భూమి వివాదంలో ఉంది. సదరు భూమి వెలిశెట్టి వెంకటేశ్వర్లు, అనే వ్యక్తి టి.ఏడుకొండలు, వెంకట్రావుల వద్ద కొనుగోలు చేసి రిజిస్ట్రర్ చేయించుకొన్నాడు. సదరు భూమికి గతంలో రెవెన్యూ కార్యాలయంలో పనిచేసిన తహసీల్దార్ దేవప్రసాద్, సర్వేయర్ డి.బ్రహ్మం, వీఆర్‌వో యాకోబులు తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి ఆ పత్రాల ఆధారంగా బెల్లం పద్మజ అనే మహిళ 2022లో వి.రాజ్యలక్ష్మి, టి.వరలక్ష్మిలకు విక్రయించారు దీనిపై వెలాశెట్టి వెంకటేశ్వర్లు తన వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ పత్రాలతో న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. బుధవారం కోర్టు ఆదేశాలతో అప్పటి తహసీల్దార్ దేవప్రసాద్, సర్వేయర్ డి.బ్రహ్మం, వీఆర్‌వో యాకోబు తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసిన బెల్లం పద్మజ, కొనుగోలు చేసిన వి.వరలక్ష్మి, డి.రాజ్యలక్ష్మిలపై కేసు నమోదు చేశారు. అధికారులు జారీ చేసిన తప్పుడు ధ్రువపత్రాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

రోగులకు మెరుగైన సేవలే లక్ష్యం

సిబ్బందిలో సమన్వయలోపం
శానిటేషన్ అధ్వానం
జీజీహెచ్‌ని తనిఖీ చేసిన మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారీయా, ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, కార్పొరేషన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించడమే టీడీపీ కూటమి లక్ష్యమని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ, సచివాలయల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం ఒంగోలులోని జీజీహెచ్‌ను కలెక్టర్ తమీమ్ అన్సారీయా, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో కలిసి మంత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ, మందుల పంపిణీ, తల్లీ పిల్లల విభాగం, నవజాత శిశు కేంద్రం, క్యాథ్‌ల్యాబ్, పలు జనరల్ వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవలు, వారికి కల్పిస్తున్న ఇతర సౌకర్యాలను పరిశీలించారు. కాగా అక్కడ పారిశుధ్యం అధ్వానంగా ఉండటం, ఫ్యానులు సక్రమంగా పని చేయకపోవడం, వార్డుల్లో మరుగుదొడ్లు అస్తవ్యస్తంగా ఉండటాన్ని గుర్తించిన వారు జీజీహెచ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం వీడాలని హెచ్చరించారు. అధికారులు, సిబ్బంది, వైద్యుల మధ్య సమన్వయం లోపించిందని గుర్తించిన వారు పనితీరు మార్చుకోవాలని సూచించారు. ఇకపై జీజీహెచ్‌లో వైద్య సేవలపై ఫిర్యాదులు వచ్చినా, ప్రజలకు తగిన విధంగా సేవలు అందించకపోయినా ప్రక్షాళన తప్పదన్నారు. గడచిన ఐదేళ్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని, ఇకపై అలాంటివి కుదరవని అన్నారు.

సుమారు 3 గంటలపాటు జీజీహెచ్‌లో విస్తృతంగా పర్యటించిన అనంతరం సూపరింటెండెంట్, ఆర్ఎంవో, డిప్యూటీ సూపరింటెండెంట్‌లతో ప్రత్యేకంగా సమావేశం అయి, వారి పనితీరు పట్ల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. త్వరలోనే మరోసారి సమీక్ష నిర్వహిస్తామని, పనితీరులో, వైద్య సేవల్లో మార్పులు లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో టూరిజం బోర్డు చైర్మన్ నూకసాని బాలాజీ, మేయర్ గంగాడ సుజాత, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ చెంచయ్య, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్‌కుమార్, డాక్టర్ బాలాజీ నాయక్‌తోపాటు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు పాల్గొన్నారు.



గైనిక్‌వార్డులో అధ్వానంగా ఉన్న మరుగుదొడ్లు పరిశీలించి, ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మంత్రి స్వామి

సిబ్బంది మధ్య సమన్వయలోపం - మంత్రిస్వామి

ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే టీడీపీ లక్ష్యమని మంత్రి స్వామి అన్నారు. జీజీహెచ్‌ను తనిఖీ చేసిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ తమ పరిశీలనలో సిబ్బంది మధ్య సమన్వయం లోపించిందని గుర్తించామన్నారు. అలాగే శానిటేషన్, సెక్యూరిటీలో నిర్లక్ష్యం కనిపిస్తున్నదని, ఆసుపత్రిలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని అన్నారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులోనే పెద్దాసుపత్రిగా ఉన్న జీజీహెచ్‌కు కర్నూలు, మార్కాపురం, యర్రగొండపాలెం వంటి ప్రాంతాల నుంచి రోగులు వస్తున్నారని, అయితే ఇక్కడ మెరుగైన వైద్య సేవలు పూర్తి స్థాయిలో లభించడం లేదని తెలిపారు. అందుకు అనుగుణంగా అధికారులు, వైద్యులకు తగు సూచనలు చేశామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ వైద్యశాలలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అన్నారు. అలాగే బ్లడ్ బ్యాంకుల్లో రక్తం కొరత కూడా కనిపిస్తుందని అన్నారు.

జీజీహెచ్‌లో సమస్యలపై ప్రత్యేక దృష్టి - కలెక్టర్ అన్సారీయా

జీజీహెచ్‌లో రోగులకు అందిస్తున్న సేవలను మరింత మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్సారీయా తెలిపారు. తనిఖీలలో భాగంగా పలు వార్డులు పరిశీలించామని, కొన్ని సమస్యలు గుర్తించామని, వాటిని సరిచేసుకుని రోగులపట్ల బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించినట్లు తెలిపారు.

త్వరలోనే సమీక్ష నిర్వహిస్తామని అన్నారు. అంతేకాకుండా వైద్య పరికరాలు, డాక్టర్ల పని తీరు, మందులు, రోగులతోపాటు వచ్చే సహాయకులకు అవసరమైన వసతి వంటి ఇతరత్రా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

పనితీరు మార్చుకోకపోతే చర్యలు

- మంత్రి స్వామి హెచ్చరిక
- జీజీహెచ్‌లో సూపరింటెండెంట్, ఆర్ఎంవోపై సీరియస్

జీజీహెచ్‌లో వైద్యాధికారుల పనితీరుపై మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి సీరియస్ అయ్యారు. గురువారం కలెక్టర్ తమీమ్ అన్సారీయా, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌లతో కలిసి జీజీహెచ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గాదేవి హాజరుకాకపోవడంతో మంత్రి మండిపడ్డారు. ఆ సమయంలో వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో ఉన్నందున తాను రాలేకపోయానని తెలిపారు. అయితే ఆ విషయం తనకు చెప్పి అధికారుల అనుమతి తీసుకోవాలి కదా అని ప్రశ్నించారు. అయితే వీసీల పేరుతో మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యేలు వచ్చినా రాకపోవడంతో నిర్లక్ష్యం తెలుస్తుందని సీరియస్ అయ్యారు. జిల్లా అధికారులు, మంత్రి వస్తేనే పట్టించుకోకుంటే ఇక సామాన్య రోగులకు ఏ విధమైన సేవలు ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదన్నారు. అదేవిధంగా గైనిక్‌వార్డులో దుర్వాసన కొడుతూ అస్తవ్యస్తంగా ఉండటం, ఫ్యానులు పనిచేయకపోవడంపై ఆర్ఎంవో డాక్టర్ చెంచయ్యపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణులు, బాలింతలు ఉండే వార్డులో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. ఇదే సమయంలో నర్సింగ్ సూపరింటెండెంట్ సంపూర్ణమ్మ పనితీరుపైనా మంత్రి స్వామి అసహనం వ్యక్తం చేశారు. బాలింతల వార్డులో కనీస సౌకర్యాలు, పరిశుభ్రత పాటించకపోవడం మీ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని, పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని సూపరింటెండెంట్, ఆర్ఎంవో, నర్సింగ్ సూపరింటెండెంట్‌లను ఆయన హెచ్చరించారు.

అర్హులందరికీ కొత్త పింఛన్‌లు

- దీపావళి నుంచి ఉచిత గ్యాస్
- మంత్రి రవికుమార్

అద్దంకి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): త్వరలో అర్హులైన వారందరికీ పింఛన్‌లు మంజూరు చేస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అద్దంకి మండలంలోని మోదేపల్లిలో పల్లె పండుగ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. మంత్రికి స్వాగతం పలికే సందర్భంలో ఎలాంటి ఆర్భాటాలు వద్దు... ప్రజలు నేరుగా వచ్చి సమస్యలు చెప్పుకునేలా ఉం డాలి, అలా కాకుండా డీజే సౌండ్‌లు, బాణసంచాలతో ఊరేగింపుగా వస్తే ఏమిటి ప్రయోజనమని నాయకులను, అధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఇక నుంచి ఎక్కడ కార్యక్రమాలకు హాజరైనా హంగామా చేయవద్దని కోరారు. రోడ్డు మీదుగా నడిచి వస్తుంటే ప్రజలు నేరుగా వచ్చి సమస్యలు చెప్పుకునే విధంగా ఉండాలన్నారు. స్టేజిని ఏర్పాటు చేసి పైన కూర్చుంటే ప్రజలు వచ్చి అర్జీలు ఎలా ఇస్తారన్నారు. వెంటనే స్టేజిపై నుంచి దిగి ప్రజలతో కూర్చొని గొట్టిపాటి



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మం త్రి రవికుమార్

అర్జీలను స్వీకరించారు. దివ్యాంగుడు నర్రా కర్లయ్య పూర్తి అంధుడైనప్పటికీ వైసీపీ పాలనలో సాంకేతిక కారణాలతో పింఛన్ తొలగించిన విషయాన్ని మంత్రికి తెలిపారు. త్వరలో అర్హులందరికీ కొత్త పింఛన్‌లు మంజూరు చేస్తామన్నారు.

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇళ్లు నిర్మించుకొని బిల్లులు పొందని లబ్ధిదారులకు త్వరలో డబ్బులు వస్తాయన్నారు. తిమ్మాయపాలెం-ఇలపావులూరు రోడ్డు మరమ్మతులకు రూ.70లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలులోకి వస్తుంద న్నారు. వైసీపీ పాలనలో ఆరోగ్యశ్రీ అటకెక్కిందన్నారు.

ప్రజల ఆరోగ్యాన్ని వారు గాలికొదిలేశారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెల్లింపులు జరగలేదన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటికే ఇద్దరు చిన్నారుల ఆరోగ్యం కోసం రూ.15లక్షలు మంజూరు చేశామన్నారు. మరికొందరికి సీఎం సహాయం అందిందన్నారు. తాళ్లూరు వైపు నుంచి వెళ్లే శ్రీశైలం, విజయవాడ బస్సులను మోదేపల్లి మీదుగా నడపాలని మం త్రిని కోరారు. కార్యక్రమంలో డ్వామా పీడీ విజయలక్ష్మి, తహసీల్దార్ శ్రీచరణ్, ఎంపీడీవో శింగయ్య, విద్యుత్ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, ఏఈలు శివప్రసాద్, వెంకటేశ్వర్లు, సర్పంచ్ అంజనాయి, టీడీపీ నేతలు నాగినేని రామకృష్ణ, కరి పరమేష్, జొన్నలగడ్డ గోపి, భీమని శ్రీనివాసరావు, నర్రా వీరయ్య, ఏపీవో గాయత్రి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని జార్లపాలెం, తిమ్మాయపాలెం, గోపాలపురంలో పల్లె పండుగ కార్యమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

భవనంపై పడిన పిడుగు

- భయకంపితులైన ప్రజలు
- రూ.లక్షల్లో నష్టం
- భగవాన్‌రాజుపాలెంలో ఘటన

పంగులూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని భగవాన్‌రాజుపాలెం గ్రామంలో భవనంపై పిడుగు పడింది. ఈ ఘటన బుధవారం ఉదయం 7.30గంటల సమయంలో జరిగింది. పిడుగు భవనంపై ఉన్న నీటి ట్యాంక్‌లో పడడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగనప్పటికీ, దాని ధాటికి నివాస గృహంలో ఉన్న దంపతులతో పాటు సమీప ప్రజలు భయకంపితులయ్యారు. నీళ్ల ట్యాంక్‌పై పటిష్ఠంగా నిర్మించి ఇనుప మూత ముక్కలై చెల్లాచెదురుగా పడిపోగా, ట్యాంక్ పైకి ఎక్కేందుకు నిర్మితమైన కొన్ని మెట్లు ఛిద్రమయ్యాయి. ఇంట్లో ఉన్న రూ.30 వేల విలువ చేసే ఇన్‌వర్టర్‌తో పాటు నాలుగు ఫ్యానులు, నాలుగు సీసీ కెమేరాలతో పాటు ప్యానల్ బోర్డ్ కాలిపోయి లక్షన్నర వరకు నష్టం వాటిల్లిందని ఇంటి యజమాని జాగర్లమూడి వెంకటరావు తెలిపారు. పిడుగుపాటుకు సమీప ఇళ్లల్లో మూడు ఇన్‌వర్టర్లు, అధిక సంఖ్యలో ఫ్యాన్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు మాడిపోయాయి.



భగవాన్‌రాజుపాలెంలో భవనంపై ఉన్న నీటి ట్యాంక్‌పై పిడుగు పడి ముక్కలైన ఇనుప మూత (ఇన్‌సెట్లో) ధ్వంసమైన మెట్లు

జిల్లాలో చెడ్డీ గ్యాంగ్‌లు!

- అనుమానంతో అప్రమత్తమైన పోలీసులు
- ఒంగోలులో నాలుగు ప్రాంతాల్లో దొంగతనాలు
- చీమకుర్తిలో ఏటీఎంలో చోరీకి యత్నం

ఒంగోలు క్రైం, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోకి చెడ్డీగ్యాంగ్‌లు ప్రవేశించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులను ఎస్పీ ఏఆర్.దామోదర్ అప్రమత్తం చేశారు. బుధవారం రాత్రి ఒంగోలులో నాలుగు ప్రాంతాల్లో దొంగతనాలు జరగడం, చీమకుర్తిలో ఏటీఎం చోరీకి విఫలయత్నం చేయడం ఇందుకు కారణంగా తెలుస్తోంది. అదేవిధంగా రావ్ అండ్ నాయుడు కాలేజీలో సీసీ ఫుటేజి ఆధారంగా చెడ్డీగ్యాంగ్ అయి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు ఎస్పీ అప్రమత్తమై జిల్లాలో గస్తీ పెంచారు. అంతేకాకుండా ఆయుధాలతో గస్తీ తిరిగే విధంగా ఏర్పాట్లు చేశారు. ఒంగోలు నగరంలో 50 బృందాలను సిద్ధం చేయాలని ఆదేశాలు జారీచేశారు. దీంతో ఒంగోలు నగరంలో ప్రత్యేక బృందాలు సిద్ధమయ్యాయి. అదేక్రమంలో అనుమానితులను అదుపులోకి తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడంతో లాడ్జీలలో తనిఖీలు చేస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్‌లను తీస్తున్నారు. ఒంగోలులో డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు జరుగుతున్నాయి.

భారీ వర్షాలకు కూలిన పెంకుటిల్లు

టంగుటూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎడతెరపి లేని భారీ వర్షాలకు టంగుటూరు అరుంధతీనగర్‌లోగల పట్నా కోటేశ్వరరావు పెంకుటిల్లు కుప్పకూలింది. ఆ సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేక పోవడంతో ప్రమాదం తప్పింది. కోటేశ్వరరావును ఎంపీటీసీ సభ్యుడు కొమ్ము ప్రభుదాస్ పరామర్శించారు. విషయం తెలిసిన వెంటనే సచివాలయ ఉద్యోగులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుదాస్ కోరారు.

వైసీపీ ఇన్‌చార్జులతో జగన్ సమావేశం

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 17 : తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, రీజనల్ కో ఆర్డినేటర్లు, జిల్లా ఇన్‌చార్జీలు, అనుబంధ సంఘాల రాష్ట్ర అధ్యక్షులతో ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీమంత్రులు ఆదిమూలపు సురేష్, నాగార్జున, జూపూడి ప్రభాకరరావు, టీజేఆర్.సుధాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో పండుగ

- జోరుగా శంకుస్థాపనలు
- గ్రామాల్లో సందడిగా కార్యక్రమాలు
- పాల్గొంటున్న టీడీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులు

ఒంగోలు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం చేపట్టిన పల్లెపండుగ కార్యక్రమం జిల్లాలో ఉత్సాహంగా సాగుతున్నది. గ్రామాల్లో ఉపాధి పథకం నిధుల కింద మంజూరైన సిమెంట్‌రోడ్లు, కాలువలు, ఇతర పనులకు జోరుగా శంకుస్థాపనలు జరుగుతున్నాయి. పలు గ్రామాల్లో సందడి, స ందడిగా ఈ కార్యక్రమం సాగుతుండగా తమ పరిధిలోని కొన్ని గ్రామాల్లో టీడీపీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు పాల్గొంటున్నారు. అలాంటి చోట్ల మరింత సందడిగా పల్లెపండుగ కార్యక్రమం సాగుతున్నది. జిల్లాలో గురువారం పరిశీలిస్తే.. ఒంగోలు రూరల్ మండలంలోని యరజర్ల, సర్వేరెడ్డిపాలెం గ్రామాల్లో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పాల్గొనగా సంతనూతలపాడు మండలం గుమ్మళంపాడులో ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ పాల్గొన్నారు. పీసీపల్లిమండలంలోని గ్రామాల్లో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొనగా, పొదిలి, తర్లుపాడు మండలాల్లోని గ్రామాల్లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. అలాగే టీడీపీ వైపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గుడూరి ఎరిక్షన్‌బాబు యర్రగొండపాలెం మండలంలో పాల్గొనగా, దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి ముండ్లమూరు మండలంలోని పలు గ్రామాల్లో పాల్గొన్నారు. ఇతర చోట్ల స్థానిక టీడీపీ నేతలు, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని శంకుస్థాపనలు నిర్వహిస్తున్నారు. కాగా శుక్రవారం టీడీపీ ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న సమావేశానికి ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. దీంతో జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమంలో ఎవరూ శుక్రవారం పాల్గొనే అవకాశం లేదు.



మృతిచెందిన తిరుపతమ్మ పక్కన మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై మహేంద్ర

ఊళ్లపాలెంలో దారుణం

- భార్యను హతమార్చిన భర్త
- మద్యం మైకంలో దాడి
- అడ్డుకున్న గృహిణి
- అందుకు ఆగ్రహించి కత్తితో ఆమె గొంతులో పొడిచిన వైనం
- ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి

సింగరాయకొండ, అక్టోబరు 17 : మద్యం మైకంలో భార్యతో ఘర్షణ పడి ఆమెపై దాడి చేశాడు. ఆ దెబ్బలకు తట్టుకోలేక రక్షణ చర్యల్లో భాగంగా భార్య కర్ర తీసుకుని భర్త తలపై కొట్టింది. మత్తులో ఉన్న భర్త కోపోద్రిక్తుడై పక్కనే ఉన్న కత్తితో భార్య గొంతులో విచాక్షణారహితంగా పొడిచాడు. దీంతో ఆమె ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ దారుణ సంఘటన గురువారం రాత్రి మండలంలోని ఊళ్లపాలెంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. ఊళ్లపాలేనికి చెందిన పుట్టా వెంకట్రావు సింగరాయకొండలో ఒక కూరగాయల దుకాణంలో పనిచేస్తుంటాడు. తరచూ మద్యం సేవించి వచ్చి భార్యతో ఘర్షణకు దిగుతుంటాడు. ఎప్పుడు మాదిరిగానే గురువారం రాత్రి పూటుగా మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. రాగానే భార్య తిరుపతమ్మ(24)తో ఘర్షణకు దిగాడు. మద్యం మత్తులో ఆమెపై దాడిచేశాడు. రక్షణ కోసం భార్య కర్రతో వెంకట్రావు తలపై కొట్టింది. దీనికి ఆగ్రహం చెందిన భర్త పక్కనే ఉన్న కత్తి తీసుకుని తిరుపతమ్మ గొంతులో పొడిచాడు. రక్తస్రావం ఎక్కువ కావడంతో ఆమె అక్కడే కుప్పకూలింది. కుటుంబ సభ్యులు గమనించి ఆటోలో తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. మృతురాలికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. సమాచారం అందుకున్న ఎస్సై బి. మహేంద్ర సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



అవగాహన కల్పిస్తున్న బ్యాంకు ఉద్యోగులు

రూ.10 నాణేల చెల్లుబాటుపై అవగాహన

చీమకుర్తి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): పది రూపాయల నాణేల చెల్లుబాటుపై చీమకుర్తి పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆర్‌బీఐ నిబంధనల మేరకు పదిరూపాయల నాణేలు చెల్లుబాటు అవుతాయని చెప్పారు. అపోహలు, పుకార్లు నమ్మవద్దని, అందరూ పది రూపాయాలు నాణేలను చలామణి చేసుకోవాలని మేనేజర్ పి.లక్ష్మన్ కోరారు. కార్యక్రమంలో బ్యాంక్ ఉద్యోగులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

రేపు వాలీబాల్ బాల, బాలికల జట్లు ఎంపిక

ఒంగోలు కార్పొరేషన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన అండర్0-17 బాల, బాలికల వాలీబాల్ ఉమ్మడి జిల్లా జట్లు ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ ఇన్‌చార్జి సెక్రటరీ ఎండీ.హాజీరాబేగం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9గంటలకు త్రోవగుంట హైస్కూలులో నిర్వహించే ఎంపిక పోటీలకు క్రీడాకారులు హాజరుకావాలని, ఆయా ప్రభుత్వ పాఠశాలల వ్యాయామోపాధ్యాయులు ఫారం-బితో వారిని పంపించాలని ఆమె కోరారు.

25 వరకు గడువు పెంపు

ఒంగోలు విద్య, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఏపీ ఓపెన్‌స్కూలు సొసైటీలో 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్ కోర్సుల్లో ఎటువంటి అపరాధ రుసుం లేకుండా అడ్మిషన్ల గడువును ప్రభుత్వం ఈనెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ శివకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.200 అపరాధ రుసుంతో ఈనెల 28నుంచి 29 వరకు, రూ.1000 రుసుంతో ఈనెల 30,31 తేదీల వరకు అడ్మిషన్లకు అవకాశం ఇచ్చారన్నారు. జిల్లాలో ఓపెన్ స్కూలు స్టడీ సెంటర్ల కో ఆర్డినేటర్లు ఈ విషయాన్ని గమనించి అడ్మిషన సంఖ్య పెంచాలని ఆయన కోరారు.

టెట్ పరీక్షకు 670 మంది హాజరు

ఒంగోలు విద్య, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హతా పరీక్ష(టెట్)కు గురువారం 670 మంది అభ్యర్థులు హాజరయ్యారు. జిల్లాలోని నాలుగు పరీక్షా కేంద్రాలకు గాను ఒంగోలులోని ఎన్‌సీసీఎస్‌ఐ కేంద్రం, బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటర్, మార్కాపురంలోని కృష్ణచైతన్య ఇంజనీరింగ్‌కళాశాలలో పరీక్ష నిర్వహించారు. పరీక్షకు మొత్తం 791 మంది అభ్యర్థులను కేటాయించగా 670 మంది హాజరు కాగా 121 మంది గైర్హాజరయ్యారు. ఉదయం సెషన్‌కు 396 మంది అభ్యర్థులను కేటాయించగా 57 మంది, మధ్యాహ్నం సెషన్‌కు 395 మందిని కేటాయించగా 64 మంది గైర్హాజరయ్యారని ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కె.శివకుమార్ తెలిపారు.



వస్త్రాలపై వర్క్ చేస్తున్న కార్మికులు

ఆదరణ పెరిగింది



నేను యూపీ నుంచి వచ్చాను. 12 ఏళ్ల నుంచి ఈ వృత్తిలో ఉన్నా. చిన్నతనంలో ఖాళీగా ఉన్నప్పుడు నేర్చుకున్న మగ్గం వర్క్ ఉపాధి మార్గమైంది. నేను వచ్చిన తొలినాళ్లలో మగ్గం వర్క్‌కు ఇంత డిమాండ్ లేదు. కష్టంగా ఉండేది. కొన్నేళ్లుగా మగ్గం వర్క్ డిజైన్లను మహిళలు ఎక్కువ ఆదరిస్తున్నారు. నా దగ్గర ఇప్పుడు 10 మంది పనిచేస్తున్నారు. వారంతా యూపీకి చెందినవారే.

- సల్మాన్, మగ్గం వర్క్ డిజైనర్, బెస్తపాలెం

ఆ చేతుల్లో అద్భుతాలెన్నో..!

ఆకట్టుకుంటున్న మగ్గం వర్క్

- యూపీ, గుజరాత్ నుంచి వచ్చిన కళాకారులు
- చీరలు, జాకెట్లపై అందమైన డిజైన్లు
- చీరాలలో 150 మంది ఇదే పనిలో..
- మహిళల ఆదరణ పొందుతున్న కళ

వారి చేతి వేళ్లు అలవోకగా కదులుతాయి. మగ్గం వర్క్‌లో అందమైన ఆకృతులు ఆవిష్కృతమవుతాయి. వారు స్థానికులు కాదు. ఇక్కడి భాష రాదు. కానీ వారి పనితనం ఆకట్టుకుంటోంది. వారి ఆదాయాన్ని పెంచుతోంది. మహిళల ఆదరణ దక్కుతోంది. అతివల అభిరుచి మేరకు బ్లౌజ్‌లపై రకరకాల డిజైన్లలో మగ్గం వర్క్ చేస్తూ మరికొందరికి ఉపాధినిస్తున్నారు. వారే ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన మగ్గం కళాకారులు.

చీరాల, అక్టోబరు 17, (ఆంధ్రజ్యోతి) : చీరాలలో మగ్గం వర్క్ కళాకారులు సుమారు 150 మంది ఉంటారు. వీరిలో అత్యధికులు యూపీ నుంచి వచ్చిన వారే. దశాబ్దకాలంగా వారు మగ్గం వర్క్ చేస్తున్నారు. బ్లౌజ్‌లపై డిజైన్ చేయించేందుకు మహిళలు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఇప్పుడు పార్టీ వేర్ అంటే బ్లౌజ్ డిజైన్‌పై ఆధారపడి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ క్రమంలోనే మగ్గం వర్క్ డిజైన్లు ట్రెండింగ్ అయ్యాయి. సాధారణంగా ఒక్కో బ్లౌజ్‌పై డిజైన్ చేసేందుకు రూ.1000 నుంచి రూ.2,500 వరకు తీసుకుంటారు. ఇక కంప్యూటర్ డిజైన్ వర్క్‌తో చేసేందుకు రూ.3వేల నుంచి రూ.8వేల వరకు వసూలు చేస్తున్నారు. బ్లౌజ్ పీస్ ధర కంటే డిజైన్ వర్క్‌కు ఎక్కువ ఖర్చు అవుతుందని వినియోగదారులు చెప్తున్నారు. అయినప్పటికీ పార్టీ వేర్ అంటే ఇదే ట్రెండింగ్ అంటున్నారు. ఆర్థిక స్థితి, వారి అభిరుచుల మేరకు మహిళలు డిజైన్‌లను ఎంచుకుంటున్నారు.







వర్కౌట్ అయ్యింది

చీరాలలో మహిళల వ్యాయామశాలకు విశేష ఆదరణ

మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహణ

ప్రత్యేక ట్రైనర్ పర్యవేక్షణలో వ్యాయామాలు

చీరలు నేస్తూ కొందరు మహిళలు.. చిన్నచిన్న ఉపాధి పనులు చేసుకుంటూ మరికొందరు.. మత్స్యసంపదపై ఆధారపడి బతుకుతూ ఇంకొందరు... గృహిణిగా ఇంటి పనులకు పరిమితమై బిజీబిజీగా కాలం గడుపుతూ ఉండే మహిళలనే చీరాలలో ఇప్పటివరకూ చూశాం. ఇప్పుడు ట్రెండ్ మారింది. పట్టణంలోని మహిళల ఆలోచనా మారింది. ఆరోగ్యానికి సమయం కేటాయిస్తున్నారు. వ్యాయామానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. మహిళల కోసం పట్టణంలో తొలిసారిగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌కు క్రమంతప్పకుండా వచ్చి వ్యాయామాలు చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు.


చీరాల, (అక్టోబరు 17), ఆంధ్రజ్యోతి : ప్రస్తుత యాంత్రిక జీవనంలో వయస్సుతో సంబంధం లేకుండా ప్రజలు రుగ్మతలకు గురవుతున్నారు. మానసిక ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడమే అందుకు కారణం. ఆహారంలో సమతుల్యత లోపించడమూ మరో కారణం. ఈ నేపథ్యంలో ప్రస్తుతం శారీరక వ్యాయాయంపై మహిళలు కూడా దృష్టి సారించారు. అందులో యువతులు ప్రధానంగా బాడీ ఫిట్‌నెస్ జిమ్‌లను ఆశ్రయిస్తున్నారు. నిర్దీత శిక్షణ ఇచ్చే వారి సమక్షంలో వ్యాయామం చేస్తున్నారు. ఈ క్రమంలో మహిళల కోసం పట్టణంలోని ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ ప్రాంగణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిమ్ సత్ఫలితాలనిస్తోంది. ఈ ఏడాది మార్చిలో రూ.20 లక్షల వ్యయంతో దీన్ని ఏర్పాటు చేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో జిమ్‌ను ఉపయోగించుకునే విధంగా వచ్చే వారికి ప్రణాళిక రూపొందించారు. చిన్నారులు, యువతులు, మహిళలు జిమ్ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రారంభంలో ఐదు నుంచి పది మంది మాత్రమే వచ్చేవారు. ఇప్పుడు రోజుకు 50 నుంచి 60 మంది మహిళలు వచ్చి వ్యాయామం చేస్తున్నారు. షిఫ్ట్ పద్ధతిని ప్రవేశపెట్టారు. నెలకు రూ.100 చార్జి చేస్తున్నారు. మున్సిపాలిటీకి చెందిన ఓ మహిళా ఉద్యోగిని అక్కడ పర్యవేక్షణకు నియమించారు. జిమ్‌లో పరికరాలతో వ్యాయాయం చేసిన తరువాత ప్రాంగణంలో సేద తీరేందుకు బల్లలను ఏర్పాటు చేశారు. చిన్నారులు ఆడుకునేందుకు వీలుగా ఊయల బల్లలను ఏర్పాటు చేశారు. ఆహ్లాదంగా ఉండేందుకు పచ్చదనానికి లాన్ గ్రాస్, చెట్లను పెంచుతున్నారు.

జిమ్‌కు వచ్చే వారి సంఖ్య పెరిగింది



జిమ్‌కు నన్ను పర్యవేక్షకురాలిగా నియమించారు. మహిళలు జిమ్ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. వయోభేదం లేకుండా అన్ని వయస్సుల వారు వస్తున్నారు. వ్యాయామం చేసేందుకు మొదట కొద్ది సమయం కేటాయించేవారు. ప్రస్తుతం ప్రతి షిఫ్ట్‌లో ఒక్కొక్కరు 40 నిమిషాలకు తక్కువ కాకుండా వ్యాయామం చేస్తున్నారు. ఇది మంచి పరిణామం. మహిళలకూ ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగిందని అర్థమవుతోంది.

- అఖిల, జిమ్ పర్యవేక్షకురాలు, చీరాల



డాక్టర్‌గా నాడి పట్టిన మంత్రి..!

ఆయన వృత్తి రిత్యా వైద్యులు. ఆ తర్వాత వైద్య వృత్తిని వదిలి, రాజకీయాలవైపు ఆసక్తి చూపారు. నేడు రాష్ట్ర మంత్రిగా ఉన్నారు. ఆయనే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి. గురువారం ఒంగోలులోని జీజీహెచ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడుతూ, వారి అనారోగ్య సమస్యలు తెలుసుకున్నారు. గైనకాలజీ విభాగంలో ఓ బాలింత నాడి పట్టిచూశారు. తల్లీ, బిడ్డ తీసుకోవాల్సిన జాగ్రత్తలను మంత్రి స్వామి వారికి వివరించారు.

- ఒంగోలు కార్పొరేషన్, (ఆంధ్రజ్యోతి)

ఇండస్ట్రియల్ ఏరియాలో ఆక్రమణల తొలగింపు

ఒంగోలు కార్పొరేషన్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం కర్నూలురోడ్‌లోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతంలోని ఆక్రమణలను రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు గురువారం తొలగించారు. ఈ స్థలంలో ఆక్రమణలపై కొంతకాలంగా కోర్టు వివాదం నడుస్తోంది. ఆ స్థలం తమది అంటూ ఏపీఐఐసీ వారు కోర్టును ఆశ్రయించగా, తాము 40 ఏళ్లుగా నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నామని అక్కడి ప్రజలు పేర్కొంటున్నారు ఈ క్రమంలో ఆ స్థలం ఏపీఐఐసీ వారికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో రెవెన్యూ, కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలు తొలగించారు. దీంతో అక్కడ నివాసితులు అధికారుల తీరును తప్పుపట్టారు. కొన్నేళ్లుగా తాము నివాసాలు కలిగి ఉన్నామన్నారు. ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా అర్థాంతరంగా తొలగించడం దుర్మార్గమని వారు అడ్డుకున్నారు. అయితే కోర్టు ఉత్వర్వుల ఆదేశాల మేరకు తాము నడుచుకుంటున్నామని అధికారులు సమాధానమిచ్చారు. దీంతో ఆ ప్రాంతంలో కొద్దిసేపు అధికారులు, స్థానికుల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. 14 ఇళ్లను, మరి కొన్ని దుకాణాలను అధికారులు తొలగించారు.



ఆక్రమణలు తొలగిస్తున్న అధికారులు



ఈదుమూడి వద్ద పొలాల్లో చేరిన వరదనీరు

వీడని వరద

- ఉధృతంగా ప్రవహిస్తున్న కొత్తకోట వాగు
- నిలిచిన రాకపోకలు
- చదలవాడ హైవేపై వరదనీటి ప్రవాహం
- ముప్పాళ్ల, ఈదుమూడిలో మునిగిన పొలాలు
- పంటలను పరిశీలించిన అధికారులు

నాగులుప్పలపాడు అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : అల్పపీడన ప్రభావంతో నాగులుప్పలపాడు మండంలో భారీ వర్షాలు కురిశాయి. దీంతో పలు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గురువారం ఉదయం నుంచి కొత్తకోట, హనుమాపురం వాగులు పొంగి ప్రవహించడంతో ఇరువైపులా రాకపోకలు నిలిచిపోయాయి. ఆ రెండు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకొన్నాయి. చదలవాడలోని రామన్న చెరువు కట్ట తెగిపోవడంతో రెండో రోజు కూడా చెరువులోని వరద నీరు జాతీయరహదారిపై ప్రవహించడంతో పోలీసులు సాయంత్రం వరకు రాకపోకలను మళ్లించారు. చెరువులోని నీరు త్వరగా బయటికి వెళ్లేలా చెరువు కట్ట తెగిన ప్రాంతంలో రెండు వైపులా జాతీయ రహదారి మార్జిన్‌లోనున్న చిల్లచెట్లను ఎక్స్‌కవేటర్‌తో తొలగించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు ఎస్ఈ అబుత్‌అలీం, తహసీల్దార్ కె.ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో మహాలక్ష్మి పర్యవేక్షించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రామన్నచెరువు కట్టకు రాతికట్టడంతో రివిట్‌మెంట్ పనులు చేపట్టేందుకు నివేదిక సిద్ధం చేయనున్నట్టు ఎస్ఈ అబుత్‌అలీం తెలిపారు. ఉప్పుగుండూరు అంబేడ్కర్‌కాలనీలో చేరిన వరదనీటిని అధికారులు ఎక్స్‌కవేటర్ సాయంతో బయటికి మళ్లించారు.



చదలవాడ వద్ద 216పై ప్రవహిస్తున్న వరదనీరు

వాగులో పడి యువకుడు గల్లంతు

మద్దిపాడు : ప్రమాదవశాత్తు వాగులో పడి యువకుడు గల్లంతయిన సంఘటన గురువారం రాచవారిపాలెం వద్ద చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. రాచవారిపాలెంకు చెందిన గంగిశెట్టి బ్రహ్మనాయుడు రేషన్ బండి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆయన తన స్నేహితులతో కలిసి గ్రామానికి సమీపంలోని వాగులో ప్రవహిస్తున్న వరద ఉధృతిని చూసేందుకు వెళ్లాడు. ఆ సమయంలో అతను అందులో పడి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న ఎస్సై శివరామయ్య ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు.

జిల్లాలో 29.3 మి.మీ వర్షపాతం

ఒంగోలు కలెక్టరేట్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. గురువారం ఉదయానికి గడిచిన 24 గంటల్లో 29.3 మి.మీ వర్షపాతం నమోదైంది. జరుగుమల్లి మండలంలో 80.8, మద్దిపాడు 71.6, కొండపి 68.8, టంగుటూరు 67.7, తాళ్ళూరు 56.6, ఒంగోలు 50.8, మర్రిపూడి 40.4, పొన్నలూరు 39.2, సంతనూతలపాడు 39.2, చీమకుర్తి 35.6, సింగరాయకొండ 34.8, సిఎస్‌పురం 32.4, కొత్తపట్నం 32.1, తర్లుబాడు 30.8, బేస్తవారపేట 29.8, నాగులుప్పలపాడు 29.2, దోర్నాల 25.6, గిద్దలూరు 24.2, మార్కాపురం 23.0, పుల్లలచెరువు 22.2, రాచర్ల 21.8, కురిచేడు 20.8, కొనకనమిట్ల 20.4, పొదిలి 19.5, వైపాలెం 19.4, ముండ్లమూరు 17.6, పామూరు 16.8, హనుమంతునిపాడు 15.0, త్రిపురాంతకం 15.0, పెద్దారవీడు 14.6, దొనకొండ 124, అర్ధవీడు 12.0, వెలిగండ్ల 11.4, పిసిపల్లి 11.4 మి.మీ వర్షపాతం నమోదైంది. మిగిలిన మండలాల్లో కొద్దిపాటి జల్లులు పడ్డాయి



ముప్పాళ్ల వద్ద పొల్లాల్లో చెరువుని తలపిస్తున్న వరద నీరు

నీట మునిగిన పంటలు

ఇక వరద ధాటికి పలు గ్రామాల్లో సాగు చేసిన మిరప,సజ్జ పంటలు దెబ్బతిన్నాయి. ఈదుమూడి ,ముప్పాళ్ల గ్రామాల్లోని వ్యవసాయ భూముల్లోకి వరదనీరు భారీగా చేరి ఆ ప్రాంతమంతా చెరువులను తలపిస్తున్నాయి. ఆ ప్రాంతంలో రోడ్డు మార్జిన్‌లు కోతకు గురయ్యాయి. మాచవరం వద్దనున్న దొండవాగు తెగి పొలాల్లోకి వరద చేరడంతో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, పంచాయతీరాజ్ అధికారులు పరిశీలించారు. ఉప్పుగుండూరు, నీలాయపాలెం గ్రామాల రోడ్డుకి ఇరువైపులా గత నాలుగు రోజుల నుంచి వరదనీటితో చెరువులను తలపిస్తున్నాయి. ఇక పలు గ్రామాల్లో సాగు చేసిన మినుము, టమోటా, వరి, కూరగాయల తోటలు దెబ్బతిన్నాయి. పొలాల్లోని నీరు వెళితేగాని పంటల పరిస్థితి అర్థం కాదని రైతులు వాపోతున్నారు. నాగులుప్పలపాడులో దెబ్బతిన్న సజ్జ పంటను జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు పరిశీలించారు.

చీమకుర్తి ఎస్‌బీఐ ఏటీఎంలో

చోరీకి విఫలయత్నం

- అలారం మోగడంతో అగంతుకుడు పరార్

చీమకుర్తి, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి) : చీమకుర్తి పట్టణం ఎన్ఎస్‌పీకాలనీ వద్ద ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని అగంతకుడు చోరీకి విఫలయత్నం చేశాడు. ఏటీఎంలోకి వెళ్లిన అగంతుకుడు తొలుత సీసీ కెమెరాను పనిచేయకుండా చేద్దామనే ఉద్దేశంతో దానిపై రంగు స్ప్రే చేశాడు. దీంతో అలారం పెద్దఎత్తున మోగటంతో అదురుపోయిన దుండగుడు అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఏటీఎం వద్దకు చేరుకొని పరిశీలించారు. అగంతకుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్టు సీఐ సుబ్బారావు తెలిపారు.



ఏటీఎంలో సీసీ కెమెరాపై స్ప్రే చల్లిన దృశ్యం

మునిసిపల్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

ఒంగోలు విద్య, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు వర్తింపజేస్తున్న అన్ని సౌకర్యాలను మునిసిపల్ టీచర్లకు కూడా వర్తింపజేయాలని యూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మునిసిపల్ టీచర్ల సమస్యల పరిష్కారం కోసం గురువారం స్థానిక డీఈవో కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో జిల్లా ప్రధానకార్యదర్శి డి.వీరాంజనేయులు మాట్లాడుతూ మునిసిపల్ పాఠశాలల్లో పండిట్, పీఈటీ, ఎస్‌జీటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, ఆ పోస్టుల్లో మునిసిపల్ టీచర్లకే ఉద్యోగోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ టీచర్లకు వెంటనే బదిలీలు చేపట్టాలని, ఆర్థికభారం లేని జీపీఎఫ్ ఖాతాలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా గౌరవాధ్యక్షుడు ఎస్.రవి కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.బాలరాజు, నగర అధ్యక్షుడు డి.జ్యోత్స్న, ప్రధానకార్యదర్శి సీహెచ్.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంపీ మాగుంట రాక

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి శుక్ర, శనివారాల్లో ఒంగోలు నియోజకవర్గంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం ఐదు గంటలకు ఒంగోలు నగరంలో జరిగే పలు కార్యక్రమాలకు హాజరవుతారు. శనివారం ఉదయం 8 గంటలకు స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో ప్రజలకుఅందుబాటులో ఉంటారు. అనంతరం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో మాగుంట పాల్గొంటారు.

వెబ్‌సైట్‌లో మెరిట్ జాబితాలు

ఒంగోలు విద్య, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో(కేజీబీవీ)ఖాళీగా ఉన్నబోధన, బోధనేతర(వార్డెన్,అకౌంటెండెంట్) పోస్టులకు సంబంధించి మెరిట్ జాబితాలను ప్రకాశం.ఏపీ.జీవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు ఇన్‌చార్జి అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సామా సుబ్బారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్జెక్టు వారీగా తాత్కాలిక మెరిట్ జాబితాలను వెబ్‌సైట్‌లో ఉంచారు. ఈ జాబితాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తగిన ఆధారాలతో ఈనెల 18,19తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు ఒంగోలులోని సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు.

చెరువులను తలపిస్తున్న కాలనీలు

మద్దిపాడు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): గత నాలుగు రోజుల నుంచి కురిసిన వర్షాలకు మద్దిపాడు దళితకాలనీ చెరువును తలపిస్తుంది. ప్రజలు నీళ్లలోనే రాకపోకలు సాగించాల్సి రావటంతో ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కాళ్లకు పుండ్లు పడుతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు చొరవ తీసుకుని తమ కాలనీలో నీరు బయటకు తరలించేలా తీసుకోవాలని కోరుతున్నారు.


దళితకాలనీలో నిలిచిన వర్షపునీరు

నేడు మండలంలో పల్లెపండుగ

మద్దిపాడు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పల్లెపండుగ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వి.జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లింగంగుంట, నందిపాడు, గుండ్లాపల్లి, నాగన్నపాలెం, రాచవారిపాలెం, పెద్దకొత్తపల్లి, నేలటూరు, కొలచనకోట గ్రామాల్లో సీసీరోడ్లకు శంకుస్థాపనలు జరుగుతాయని పేర్కొన్నారు.

మహిళకు గాయాలు

మద్దిపాడు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఏడుగుండ్లపాడు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలయ్యాయి. ఈ సంఘటన గురువారం జరిగింది. మేదరమెట్ల వైపు నుంచి ఒంగోలు వెళ్తున్న మోటార్‌సైకిల్‌ను ఆటో ఢీకొట్టింది. దీంతో అద్దంకికి చెందిన పి.శైలజకి గాయాలకు కాగా ఒంగోలులోని వైద్యశాలకు తరలించారు.

20 మంది అనుభవంలో ఉంటే ఒక్కరికే ఆన్‌లైన్..

కొండపి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మూగచింతల గ్రామ సర్వే నంబర్లు 258, 251, 256, 254లలో దాదాపు 30 ఎకరాల పట్టాబీడు భూమి గ్రామానికి చెందిన 20 మంది రైతుల అనుభవంలో ఉంది. ఎవరిపేరున ఆన్‌లైన్‌లో లేదని, గతంలో కొండపిలో పనిచేసిన తహసీల్దార్ ఒకరు ఎలాంటి సర్వే చేయకుండా, భాగపంపిణీ, రిజిస్ట్రేషన్ పత్రాలు చూడకుండా 70 సెంట్ల భూమిని అనుభవంలో ఉన్న ఒక రైతుకు అతను చేసుకుంటున్న దానికన్నా అదనంగా ఆన్‌లైన్‌లో ఎక్కించాడని మిగిలిన రైతులు చాగంటి క్రిష్ణయ్య, చెన్నారెడ్డి సుబ్బారావు గురువారం ఆంధ్రజ్యోతికి తెలిపారు. రెవెన్యూ అధికారులు ఆ ఆన్‌లైన్‌ను రద్దుచేసి సర్వే చేసి అనుభవంలో ఉన్న అందరూ రైతుల పేరున ఆన్‌లైన్‌లో ఎక్కించాలని వారు విజ్ఞప్తి చేశారు.

ముప్పూరి సుబ్బారావుకు ఘన నివాళి

చీమకుర్తి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ సీనియర్ నాయకుడు ముప్పూరి సుబ్బారావు దశదినకర్మ సందర్భంగా గురువారం పలువురు ఘనంగా నివాళులర్పించారు. చీమకుర్తి పట్టణంలోని చినరాస్తారోడ్‌లో సుబ్బారావు స్వగృహంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుబ్బారావు కుమారుడు ముప్పూరి చలమయ్య, కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మన్నం ప్రసాద్, మద్దినేని హరిబాబు, కాట్రగడ్డ రమణయ్య గొల్లపూడి సుబ్బారావు, రావిపాటి రాంబాబు, ఉన్నం సుబ్బారావు, రావిపాటి శ్రీను, నూరంపల్లి హనుమంతరావు, అవనిగడ్డ శేషయ్య, పుట్టా శ్రీనివాసరావు, సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీఎన్

పబ్లిక్ నోటీసు

మా క్లయింట్లు మార్కాపురం టౌన్ కాపురస్తుడు నాదెళ్ళ లక్ష్మీనారాయణ గారి కుమారుడు సుబ్రమణ్యం మరియు శ్రీహనుమాన్ రియల్ ఎస్టేట్ @ పవన్‌కుమార్ రియల్ ఎస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ నాదెళ్ళ సుబ్రమణ్యం గారి భార్య నాగవేణి గార్ల వలన సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది.

మా క్లయింట్లు మార్కాపురం to తర్లుపాడు రోడ్డుకు పడమరగా ABM కాంపౌండ్‌కు సంబంధించిన సర్వే నెంబర్లు 399/1, 339/B, 340/B, 341/B, 342/B, 395/B1, 398/D, 399/2Aలలో భూములను వివిధ రిజిష్టరు దస్తావేజులు ద్వారా క్రమమైన ప్రతిఫలమునకు విక్రయించుకొని స్వాధీనం పొంది సదరు భూములను ప్లాట్లుగా విభజించి వివిధ వ్యక్తులకు క్రమమైన రిజిష్టరు దస్తావేజుల ద్వారా విక్రయించిఉన్నారు. మా క్లయింట్లు నుండి విక్రయించుకున్నవారు హాస్పిటల్స్, స్కూల్స్ మరియు పెద్ద పెద్ద నివాస గృహములను నిర్మించుకొని అందులో నివసిస్తూ ఉన్నారు. కాని నా క్లయింటుతో సరిపడని కొంతమంది లిటిగేషన్ వ్యక్తులు నా క్లయింటు కొనుగోలు చేసుకొని విక్రయించగ మిగిలిన భూమిని అక్రమంగా కాజేయవలెనని సదరు భూములను వారికి ఎటువంటి హక్కులు లేక పోయిన ఉన్నట్లుగా కొన్ని దొంగ మరియు తప్పుడు దస్తావేజులను సృష్టించి వాటి ద్వారా పై సర్వే నెంబర్లు మిగులు భూములను కాజేయుటకు ప్రచారం జరుగుతున్నట్లు మా క్లయింట్లకు తెలియవచ్చినది. మరియు మా క్లయింట్ల యొక్క గౌరవ మర్యాదలు భంగం వాటిల్లే విధంగా తప్పుడు ప్రచారం చేస్తున్నట్లుగా తెలియవచ్చినది. పై సర్వే నెంబర్లలో మిగులు భూములను మా క్లయింట్ల వద్ద నుండి కాకుండ ఇతరుల నుండి ఏ విధమైన రిజిష్టరు దస్తావేజులు పొందిన యెడల అవి మా క్లయింట్ల హక్కులను బద్దపరచవని విక్రయించినవారిపై మరియు కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకొనబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

ఇట్లు: ఆర్.వి.నాగేశ్వర శాస్త్రి, అడ్వకేట్,
మార్కాపురం, సెల్: 9490442468, 9849323181

డ్రైనేజీ కాలువలపై ఆక్రమణలు

- ర్యాంపులు, ఇతర నిర్మాణాలు
- ఫుట్‌పాత్‌లనూ వదలని ఆక్రమణదారులు
- వర్షం కురిస్తే నీరు పోయే దారే లేదు..
- గగనంగా మారుతున్న పూడికతీత పనులు
- కార్పొరేషన్ దృష్టి సారిస్తేనే శాశ్వత పరిష్కారం

ఒంగోలు కార్పొరేషన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రమైన ఒంగోలు నగరంలో మురుగునీటి కాలువలు ఆక్రమణకు గురవుతున్నాయి. ఫలితంగా ఏపాటి చిన్న వర్షం కురిసినా రోడ్లపైకి వరద నీరు చేరి జన జీవనానికి విఘాతం కలిగిస్తుంది. పూడికలు తొలగించడం వీలుకాక కొన్ని చోట్ల, అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వలన పలు ప్రాంతాల్లో సైడు కాలువలు అధ్వానంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురిస్తే ప్రజలు మరింత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిబంధనల మేరకు కొన్ని అడుగుల ఖాళీ స్థలం విడిచిపెట్టి భవనాలు నిర్మించుకోవాలి. అయినా ఎక్కడా అమలు కావడం లేదు సరికదా ఉన్న పురపాలక కాలువలను ఆక్రమిస్తూ నిర్మాణాలు సాగిస్తున్నా యంత్రాంగం పట్టించుకోవడం లేదు.

అడ్డగోలుగా సైడు కాలువల ఆక్రమణలు

నగరంలోని పలు ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురవుతుండగా, మరికొన్నిచోట్ల స్థానిక షాపు యజమానులే ఫుట్‌పాత్‌లను, సైడుకాలువపై అమ్మకాలకు చిరువ్యాపారులకు అద్దెలకు కేటాయిస్తూ డబ్బులు దండుకుంటున్నారు. అక్రమార్జనే ధ్యేయంగా కార్పొరేషన్ స్థలం కనిపిస్తే కబ్జాలకు కొందరు పాల్పడుతున్నారు. ప్రధానంగా ఫుట్‌పాత్‌లనుసైతం వదలకుండా ఆక్రమించినా కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ అధికారులు కన్నెత్తి చూడటం లేదు. కాసుల మత్తులో జోగాడుతున్న యంత్రాంగానికి ఆక్రమణల పర్వం ఆదాయ వనరుగా మారింది. అధికారులు అలసత్వం కారణంగా అనేక ప్రాంతాల్లో స్థలాలు, ఫుట్‌పాత్‌లు అన్యాక్రాంతానికి గురౌతున్నాయి. ఇప్పటికే పలు కార్పొరేషన్‌కు చెందిన కొన్ని స్థలాలను కొందరు ఆక్రమించి ఏళ్ళ తరబడి అనుభవిస్తుండగా, నిర్మాణాలు తొలగించి స్వాధీనం చేసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారు. నగరంలో వందల సంఖ్యలో ప్రభుత్వ రహదారులు, ఖాళీ స్థలాల్లో శాశ్వతంగా ఆక్రమణలు జరిగాయి. ఇవికాలు వివిధ వ్యాపారాల నిమిత్తం మరెన్నో తాత్కాలిక ఆక్రమణలు ఉన్నాయి. కార్పొరేషన్ ఖజానాలో రూ.కోట్లు ఉన్నా కనీసం రక్షణ కంచెలు వేయడానికి వెనుకడుగు వేస్తున్నారు. తొలుత చిరువ్యాపారం కోసం కొంతమేర జాగా ఏర్పాటు చేసుకుని ఆ తర్వాత శాశ్వత కట్టడాలు నిర్మించేస్తున్నారు. ప్రధానంగా కార్పొరేషన్ కాంప్లెక్స్‌ల్లో ఈ వ్యవహారం జోరుగా సాగుతుంది. షాపులు దక్కించుకున్నవారు వ్యాపారాలు చేయకుండా, వందల్లో కార్పొరేషన్‌కు చెల్లిస్తూ, వేలల్లో ఇతరుల నుంచి అద్దె వసూలు చేయడం గమనార్హం.

చినుకుపడితే చెరువులే..

నగరంలో ప్రధాన సైడుకాలువలను ఆక్రమించి ర్యాంపులు, మెట్లు, సిమెంటుతో శాశ్వతంగా మూసివేశారు. దీంతో వర్షం పడినపుడు ఆ నీరు కాలువల్లోకి చేరే పరిస్థితి లేదు. ప్రత్యేకించి నగరంలోని కర్నూలురోడ్డు, ట్రంక్‌రోడ్, బాపూజీకాంప్లెక్స్ ఏరియా, మంగమూరురోడ్, ఇలా పలు ప్రధాన రహదారుల సైడు కాలువలు కంటికి కనిపించకుండా చేశారు. తద్వారా వర్షం వస్తే ఆయా మార్గాల్లో నిలిచి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. అయితే వర్షం కురిసినపుడు తాత్కాలిక చర్యలకే పరిమితం అవుతూ ప్రజాధనం వృధా చేస్తున్నారే తప్ప శాశ్వతంగా ప్రధాన డ్రైన్‌లపై ఆక్రమణలు, ర్యాంపులు తొలగించే పరిస్థితి కనిపించడం లేదు ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నగరం జలమయంగా కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


ర్యాంపును తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్(ఫైల్)

మహర్షి వాల్మీకి చిరస్మరణీయుడు

- రాష్ట్ర మంత్రి డాక్టర్ స్వామి

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : అటవిక జీవితాన్ని వదిలి మహర్షిగా ఎదిగిన వాల్మీకి చిరస్మరణీయులని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ.స్వామి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశపుహాలులో గురువారం వాల్మీకి జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి స్వామి మాట్లాడుతూ బీసీలకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవన ప్రమాణాలు పెరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఆ దిశగా ఆయా కార్పొరేషన్లకు నిధులు ఇచ్చి బలోపేతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాసేవలో రాణించేలా రాజకీయంగా రిజర్వేషన్లు, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తామని మంత్రి తెలిపారు. కలెక్టర్ అన్సారియా మాట్లాడుతూ మనిషి ప్రవర్తన ఏ విధంగా ఉండాలో, అధికారులు, పాలకులు ఏ విధంగా వ్యవహరించాలో వాల్మీకి తెలియజేశారని కొనియాడారు ఆ విలువలను భావి తరాలకు వివరించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ నైతిక విలువలకు, కుటుంబ బంధాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రామాయణం రాసిన వాల్మీకిని అందరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బీసీ వర్గాలకు అవసరమైన భవనాలను ఒంగోలులో నిర్మించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు అంజల, లక్ష్మానాయక్, జగన్నాథరావు, అర్చన, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణారావు, బీసీ నాయకులు సుధాకర్, వెంకటేశ్వర్లు, చిరంజీవి, శ్రీనివాసులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న మంత్రి స్వామి, ఎమ్మెల్యే దామచర్ల, చైర్మన్ నూకసాని, మేయర్ సుజాత, కలెక్టర్ అన్సారియా

ఉప్పుగుండూరులో

నాగులుప్పలపాడు : మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఉప్పుగుండూరులోని గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. గ్రంథపాలకుడు ఎ.ప్రసాద్ నివాళులర్పించారు. తెలగతోటి శామ్యూల్, విద్యార్థులు పాల్గొన్నారు.

కూటమి పాలనలోనే పల్లెలు అభివృద్ధిబాట

- ఎమ్మెల్యే బీఎన్

సంతనూతలపాడు, అక్టోబరు 17: టీడీపీ కూటమి ప్రభుత్వంతోనే పల్లెలు అభివృద్ధిబాటలో పయనిస్తాయని ఎమ్మెల్యే బీఎస్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా గురువారం గుమ్మళంపాడులో రూ.20లక్షలతో నిర్మించే సీసీరోడ్లుకు ఆయన శంకుస్థాపన చేశారు. తొలుత నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఎస్ మాట్లాడుతూ ఇన్నాళ్లుగా కొన్ని గ్రామాల్లో సీసీరోడ్లు, సైడుకాలువలు లేక ప్రజలు అవస్థలు పడ్డారని, గతవైసీపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, రాష్ట్ర సెక్రటరీ అడకా స్వాములు, నాయకులు నెప్పలి సుబ్బారావు, మొలకపల్లి శ్రీనివాసరావు, బొడ్డపాటి రమణరావు, బి.చంద్రశేఖర్. బి.రామయ్య, ఎన్.కనకయ్య, టి.శ్రీను, ఆర్.అంకారావు, ఎం.శ్రీను, ఎస్.మీరయ్య, ఎంపీడీవో సురేష్‌బాబు, తహసీల్దార్ వి.ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

-ఎనికపాడులో ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ ఆదేశాలమేరకు రూ.20లక్షలతో నిర్మించే సీసీరోడ్డుకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ టి.వెంకట్రావు, మాజీ సర్పంచ్ బీవై.ప్రసాద్, విక్రం కోటయ్య, విక్రం రాఘవ, గణేష్ పాల్గొన్నారు. అదేవిధంగా ఎం.వేములపాడులోను రూ.20లక్షలతో సీసీరోడ్లు, రూ.10లక్షలతో సైడుకాలువ నిర్మాణాలకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మారెళ్లశ్రీను, సర్పంచ్ ఇ.విజయలక్ష్మి, వైస్‌ఎంపీపీ ఎం.సులోచన, రంగనాయకులు, కమలాకర్, రామారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పి.తక్కెళ్లపాడులో రూ.10లక్షలతో నిర్మాణం కానున్న సీసీరోడ్డు, సైడుకాలువలకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.విజయ, తహసీల్దార్ వి.ఆదిలక్ష్మి, ఎంపీడీవో సురేష్‌బాబు, గ్రామ అధ్యక్షుడు ఎన్.శ్రీను, టి.నరసింహారావు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.


గుమ్మళంపాడులో సీసీరోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

గ్రామాల్లోని సమస్యలను గుర్తించాలి

- ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు(రూరల్), అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని సమస్యలను అధికారులు గుర్తించి వాటిని పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కోరారు. గురువారం ఒంగోలు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ పి.మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. అలాగే విద్యుత్ సమస్యలపై దృష్టిసారించాలని చెప్పారు. చింతాయిగారిపాలెం, బీవీపాలెంకు ఆర్టీసీ బస్సులు సక్రమంగా నడపాలని కోరారు. హౌసింగ్ అధికారులు తప్పనిసరిగా 2014నుంచి ఆగిపోయిన ఇంటి బిల్లులు లబ్ధిదారులకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్, తహసీల్దార్ ఎ.వాసు, ఈవోఆర్డీ బాలచెన్నయ్య, వైద్యాధికారులు సుందరప్రసాద్, భూపాల్‌రెడ్డి, ఏవో కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జనార్దన్

నీటిలోనే పోతుల వెస్ట్ కాలనీ

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

టంగుటూరు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి) : ఎడతెరపి లేని భారీ వర్షాల కారణంగా టంగుటూరు పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీ నడుమలలోతు నీటిలోనే ఉంది. డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతో కాలనీలో నీరు బయటకు వెళ్లడం లేదు. బయటి పొలాల్లోని నీరు కాలనీలోకి వచ్చి చేరడంతో వీధులన్నీ జలమయమయ్యాయి. కాలనీలో సుమారు 700 ఇళ్లు ఉన్నాయి. చుట్టూ నీరు ఉండడంతో ముఖ్యంగా పిల్లలు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ఇక పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీని ఆనుకునే జమ్ములపాలెం కొత్త కాలనీని నిర్మించారు. ఇక్కడా పరిస్థితి అంతే. ఈ కాలనీకి డ్రైనేజ్ వ్యవస్థ లేదు. వరపు నీరంతా కాలనీలోనే నిలిచిఉంది. బుధవారం అధికారులు ఎక్స్‌కవేటర్ సాయంతో కాలువలు తీసి నీటిని బయటకు పంపే ఏర్పాట్లు చేస్తున్నారు.


వర్షపునీటిలోనే రాకపోకలు

జలదిగ్బంధంలోనే ఆలకూరపాడు

టంగుటూరు: భారీ వర్షాలతో చప్టాలు పొంగిపొర్లడంతో మండలంలోని ఆలకూరపాడు జలదిగ్బంధంలో చిక్కుకుంది. మంగళ, బుధవారాలు జలదిగ్బంధంలోనే కొనసాగింది. ఆలకూరపాడు, టంగుటూరుకు 4కిమీ దూరంలో ఉంది. ఈ మార్గంలో మూడు నేల చప్టాలున్నాయి. వర్షం పడితే పొలాల్లోని నీరంతా ఈ నేల చప్టాల మీదుగా తూర్పుకు ప్రవహిస్తుంది. ప్రస్తుత వర్షాలకు ఈరోడ్డులో రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే ఆలకూరపాడు నుంచి బయట ఊళ్లకెళ్లాలంటే ఉన్న మరో మార్గం ఈతముక్కల రోడ్డు. ఈదారిలోని మూసిపై ఉధృతంగా నీరు ప్రవహిస్తోంది. ఇంకో మార్గం అనంతవరం రోడ్డు. ఈ రోడ్డు మధ్యలో చప్టాలు నిర్మించలేదు. దీంతో ఉన్న మార్గాలన్నీ మూసుకుపోవడంతో ఆ గ్రామం నుంచి బాహ్య ప్రపంచానికి సంబంధాలు తెగిపోయాయి.

వాన నీటిలోనే పార్కులు..!

ఒంగోలు కార్పొరేషన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : గత నాలుగు రోజులుగా కురిసిన వానకు నగరం జలమయంగా కాగా గురువారం తెరపిచ్చింది. అయితే పలు ప్రాంతాల్లో నీరు మాత్రం అలాగే ఉంది. స్థానిక చెన్నకేశవలే అవుట్ పార్కు, హౌసింగ్ బోర్డు కాలనీలోని పార్కులో వర్షపు నీరు చేరి వాకర్స్‌కు ఇబ్బందిగా. ఇక పలు లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీటితో ప్రజలకు ఇక్కట్లు తప్పలేదు.


చెన్నకేశవ లేఅవుట్‌లో నిలిచిన నీరు

పశువులకు వైద్యసేవలు

నాగులుప్పలపాడు అక్టోబరు 17 : పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జేడీఏ బేబీరాణి కోరారు. గురువారం మద్దిరాలపాడులోని రైతు సేవా కేంద్రం వద్ద పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరం, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీఏ వైద్యశిబిరాన్ని ప్రారంభించి పశువులకు సకాలంలో టీకాలు వేయించాలన్నారు. అనంతరం దాణా, మందులను అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు అనురాధ, పి.ప్రసన్న పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

జరుగుమల్లి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి) : పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తొమ్మిది గ్రామాల్లో 2కోట్ల 15 లక్షల రూపాయలతో మంజూరైన సీసీరోడ్ల నిర్మాణ పనులకు గురువారం అధికారులు, నాయకులు శంకుస్థాపన చేశారు. సాధువారిపాలెంలో పాలేటిపాడు, సాధువారిపాలేలకు కలిపి రూ.30 లక్షలతో సీసీరోడ్లు, సైడు కాల్వల నిర్మాణ పనులకు డీఈ రవిబాబు శంకుస్థాపన చేశా రు. అదేవిధంగా చిర్రికూరపాడు, చింతలపాలెం, దావగూడూరు, అ క్కచెరువుపాలెం, చతుకుపాడు, కామేపల్లి, వర్దినేనివారిపాలెం, ఎడ్లూరుపాడు, నందనవనం గ్రామాల్లో కూడా ఆయా గ్రామాల నాయకుల శంకుస్థాపన కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమాల్లో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు రవీంద్రబాబు, ఏఈ శేషగిరిరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒంగోలు మండలంలో..

ఒంగోలు(రూరల్): ఒంగోలు మండలంలోని యరజర్ల, సర్వేరెడ్డిపాలెం గ్రామాల్లో పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎంపీడీవో కె.రాజశేఖరరావు రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, గోకులాలకు శంకస్థాపన చేశారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ ఎ.బాలచెన్నయ్య, ఏవో కిషోర్‌బాబు, ఎంపీటీసీ శ్రీనివాసులు, మక్కెన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో దొంగలు హల్‌చల్

- నాలుగు ప్రాంతాలలో చోరీలు

ఒంగోలు క్రైం, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగర శివారు ప్రాంతంలో దొంగలు హల్‌చల్ చేశారు. బుధవారం రాత్రి ఏకంగా నాలుగు ప్రాంతాలలో చోరీలకు పాల్పడ్డారు. స్థానిక దక్షణ బైపాస్‌రోడ్డులో మూడు ప్రాంతాలతో పాటుగా పేర్నమిట్టలోని ఇందిరకాలనీలో ఓ ఇంట్లో దొంగలు తమ చేతివాటం చూపారు. భారీగా వర్షాల కారణంగా జనసంచారం తక్కువగా ఉండటంతో తాళాలు వేసిన ఇళ్లు లక్ష్యంగా చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తితే.. స్థానిక రావ్‌అండ్‌నాయుడు కళాశాలలో దొంగలు చోరీకి ప్రయత్నించగా అక్కడ వారికి ఏమీ దొరకలేదు. అనంతరం రామ్‌నగర్ 8 లైన్‌లో ఆలూరి నర్సింగ్ కాలేజీలో ప్రిన్సిపాల్ గది పగులకొట్టి బీరువ పెకలించి సుమారు రూ.లక్ష నగదు అపహరించారు. అదేవిధంగా హౌసింగ్ బోర్డు కాలనీలో పాలిటెక్నిక్ హాస్టల్‌కు ఎదురుగా ఉన్న పద్మనాభుని వెంకట్‌మోహన్ ఇంట్లో తాళం పగల కొట్టి సొత్తు చోరీ చేశారు. పేర్నమిట్టలో ఇందిరాకాలనీలో డ్రైవర్‌గా పనిచేసే కె.అశోక్‌కుమార్ ఇంటి తాళం పగలగొట్టి బీరువా పెకలించి 25 గ్రాముల బంగారం, వెండివస్తువులు తస్కరించారు. ఈ మేరకు తాలుకా పోలీసులు పరిశీలించి బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేశారు.


ఆధారాలను సేకరిస్తున్న సిబ్బంది

చేతులు కట్టేసి రైలులో నుంచి తోసేశారు..

ఒంగోలు క్రైం, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తిని చేతులు కట్టి రైలులో నుంచి బయటకు తోసేశారు. ఈ సంఘటన గురువారం ఉదయం స్థానిక అగ్రహారం గేటు వద్ద జరిగింది. ఒంగోలు నుంచి చెన్నై వెళ్లే రైలులో నుంచి ఓ ప్రయాణికుడిని చేతులు వెనకి కట్టి వేసి అనంతరం కిందకు తోసివేశారు. బిహార్‌కు చెందిన మానసిక రోగిగా రైల్వేపోలీసులు నిర్ధారించారు. ఈ మేరకు ఆ వ్యక్తిని రైల్వే పోలీసులు 108వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కొండపి చెరువులోకి చేరిన నీరు

కొండపి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కొండపిలోని పీడబ్ల్యూడీ చెరువుకు ఓ మోస్తరు నీరు చేరింది. ఆ చెరువు తూము సరిగా బిగించకపోవడంతో నీరు బయటకు వెళ్తుంది. ఈ చెరువుకు రెండు వైపులా రెండు అలుగులు, మూడు తూములు ఉన్నాయి. ప్రస్తుతం కొండపి వైపు ఉన్న తూముకు అడ్డంగా ఉండే రేకు పైకి ఉండటంతో నీరు దిగువకు వెళ్తుంది. ఇది గమనించిన రైతులు చెరువు నీటి సంఘం మాజీ అధ్యక్షుడు మానికొండ వెంకటేశ్వర్లుకు విషయం చెప్పారు. ఆయన ఆధ్వర్యంలో పలువురు చెరువు వద్దకు చేరుకుని తూమును బిగించారు. దిగువకు నీరు ప్రవహించకుండా అడ్డుకట్ట వేశారు. మరింత నీరు చేరితే ఆయకట్టులో ఆరుతడి పంటలకు ఉపయోగపడుతుందని రైతులు తెలిపారు.


తూము బిగిస్తున్న రైతులు

గొప్ప స్నేహశీలి మన రంగయ్య


రంగయ్యకు పోతుల బ్రదర్స్ నివాళులు

టంగుటూరు, అక్టోబరు 17 ఆంధ్రజ్యోతి : దివంగత పోతుల రంగయ్య గొప్ప స్నేహశీలి అని రిటైర్డ్ డీజీపీ ఎస్ సాంబశివరావు పేర్కొన్నారు. పోతుల రంగయ్య 97వ జయంతి టంగుటూరు ఎస్ఎల్‌టీసీలో గురువారం జరిగింది. మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన సాంబశివరావు మాట్లాడుతూ ఎందరో పేదల బిడ్డల చదువులకు ఆయన సాయం అందించారని, ఈ రోజు విదేశాల్లో స్థిరపడిన యువకుల్లో అనేక మంది ఆయన అందించిన ఆర్థిక సహకారమే కారణమని చెప్పారు. ముందుగా పోతుల సోదరులు రామారావు, కృష్ణారావు, నరసింహారావు, రాజేంద్రప్రసాద్‌లు ఘనంగా నివాళులర్పించారు.

అవీ..ఇవీ

రాయితీపై శనగ విత్తనాల పంపిణీ

బేస్తవారపేట, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): బేస్తవారపేట మండలంలోని నేకునాంబాద్ గ్రామంలో జరుగుతున్న రాయితీపై శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని గిద్దలూరు ఏడీఏ బాలాజీనాయక్ పరిశీలించారు. వ్యవసాయాధికారి జక్కం మేర్సీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏడీఏ మాట్లాడుతూ శనగ విత్తనాలు అవసరమైన రైతులు సంబంధిత రైతుసేవా కేంద్రంలో సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఒక క్వింటా శనగలు పూర్తి ధర రూ.9400 గాను 25శాతం రాయితీ పోను రూ.7050కు అందిస్తున్నామన్నారు. ఒక్కొక్క రైతు గరిష్ఠంగా 5 ఎకరాల వరకు తీసుకోవచ్చునని తెలిపారు. జక్కం మేర్సీ మాట్లాడుతూ మండలంలో నేటికి 164 మంది రైతులకు గాను 231 క్వింటాలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. కావాలసిన రైతులు సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు.

డీఎస్‌సీ పరీక్ష కోసం ఉచిత శిక్షణ

గిద్దలూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : డీఎస్సీ పరీక్షకు హాజరయ్యే ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత బోధన, భోజన వసతులు కల్పించనున్నట్లు సహాయ సాంఘీక సంక్షేమ అధికారిణి ఎస్.అమ్మాజీ ఒక ప్రకటనలో తెలిపారు. జ్ఞానభూమి పోర్టల్ వెబ్‌సైట్ ద్వారా అక్టోబరు 11 నుంచి 21వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వీరందరికీ పరీక్ష నిర్వహించి ఎంపికైన అభ్యర్థులకు డీఎస్సీకి ఉచిత శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. వార్షిక ఆదాయం 2.5 లక్షల లోపు ఉండి విద్యార్హతలు ఉన్నవారు దరఖాస్తులు చేసుకోవాలని, 3 నెలలపాటు ఉచిత బోధన, భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తారని అన్నారు. ఇతర వివరాలకు 9160130212 నంబరుకు సంప్రదించాలన్నారు.

బేస్తవారపేట, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమశాఖ ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో షెడ్యూలు కులాలు షెడ్యూలు తెగల అభ్యర్థులకు డీఎస్సీ పరీక్ష కోసం ఉచిత బోధన, ఉచిత భోజన, వసతి సౌకర్యంతో మూడు నెలల పాటు అభ్యర్థులు శిక్షణ పొందడానికి ఆన్‌లైన్‌లో అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సాంఘిక సంక్షేమాధికారి ఈ.ఈశ్వరమ్మ తెలిపారు.

ప్రతిష్టాత్మకంగా పల్లెపండుగ

- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

తర్లుపాడు, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో ప్రగతికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లెపండుగ నిర్వహిస్తున్నట్లు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీ మేకలవారిపల్లెలో సీసీ రోడ్లకు, గోకుళం షెడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పల్లెల్లో అంతర్గాత రహదారులు వేయనున్నట్లు తెలిపారు. పారిశుధ్యం మెరుగుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో 80 కి.మీ. సీసీ రోడ్లు వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, తహసీల్దార్ ఉదయ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లక్ష్మణ్‌నాయక్, పంచాయతీరాజ్ ఏఈ మహంకాలయ్య, ఏపీవో చిన్న కొండయ్య, ఈసీ పెద్దన్న, పలువురు అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ : మండలంలోని దరిమడుగు గ్రామంలో గురువారం పల్లెపండుగ కార్యక్రమంలో సీసీరోడ్డుకు ఎంపీడీవో శ్రీనివాసులు నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. గ్రామంలో రూ.20 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి పనులు ప్రారంభించేందుకు గ్రామ సర్పంచ్ బట్టగిరి గౌతమి, ఎంపీడీవో భాగ్యవతి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో జీవరత్నం, టీడీపీ నాయకుడు జవ్వాజి రామాంజులరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పేతురు, పీఆర్ఏఈ మోహన్‌రాజు, అశోక్‌రెడ్డిలు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు.


ముత్తరాసుపల్లిలో సీసీ రోడ్డుకు భూమిపూజచేస్తున్న బోనేని

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

పొదిలి : గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా టీడీపీ కూటమి ప్రభుత్వం పల్లెపండుగ కార్యక్రమం నిర్వహి స్తోందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొండాయపాలెం, కుంచేపల్లి, ఈగలపాడు గ్రామాల్లో పలు సీసీ రోడ్ల నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో గ్రామాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రంలోని పంచాయితీల అభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కొమరోలు, : మండలంలోని తాటిచర్ల గ్రామ పంచాయతీలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో మంజూరుచేసిన రూ.30లక్షల నిధులతో సిమెంటు రోడ్లుకు గురువారం భూమి పూజలు చేసినట్లు మండల టీడీపీ అధ్యక్షులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈసందర్భంగా బోనేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొమరోలు మండలంలో రూ.2.5కోట్లు నిదులతో పల్లెపండుగ కార్యాక్రమం ద్వారా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సిమెంటు రోడ్లు నిర్మించేందుకు నిధులను మంజూరు చేశారు. వీటిని ఆయా గ్రామ పంచాయతీల్లో నిర్మించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజలు నిర్వహించారు. కార్యాక్రమంలో ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి, ఏపీడీ బాస్కర్‌రావు, ఏపీవో మహాలక్ష్మి పార్టీ నాయ కులు భూపాల్, రామ్మోహన్ పాల్గొన్నారు.


శిలాఫలకం ప్రారంభిస్తున్న నారాయణరెడ్డి

ఎర్రగొండపాలెం(పుల్లలచెరువు) అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని వై.పాలెం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. గురువారం ఎర్రగొండపాలెం పట్టణంలోని స్టేట్‌బ్యాంకు రోడ్డులోని వేగినాటి కోటయ్య బజారులో సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎర్రగొండపాలెం మండలంలోని నర్సపాలెంలో రూ.40 లక్షలతో సీసీ రోడ్డుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతముగా తీర్చిదిద్దేందుకు నియోజకవర్గానికి రూ.15 కోట్లతో సీసీ రోడ్లు మంజూరు చేసి పనులకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా పండ్లతోటల పెంపకం చేపట్టి రైతులకు చేయూత నివ్వాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బండారు శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి టీడీపీ మండలాధ్యక్షులు చేకూరి సుబ్బయ్య, టీడీపీ ముఖ్య నాయకులు వేగినాటి శ్రీనివాస్, వెంకటకోటయ్య,వెంగల్‌రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు ప్రకాశం జిల్లా, కురిచేడు మండలం, పొట్లపాడు గ్రామ కాపురస్థుడైన **నుసుం కాశిరెడ్డి గారి కుమారుడు నుసుం ప్రతాప్‌రెడ్డి** ఇచ్చిన సంజాయిషీ మేరకు తెలియజేయునది ఏమనగా

మా క్లయింటు మార్కాపురం లోక్ అదాలత్ వారి కోర్టులో ఈ క్రింద తెలిపిన వారిపై 1) **శిద్దాబత్తిన హనుమాయమ్మ**, భర్త: రాఘవరావు **(D4), శిద్దాబత్తిన రామారావు**, తండ్రి: హనుమంతరావు **(D5), శిద్దాబత్తిన సుబ్బమ్మ**, భర్త: రామారావు **(D6), శిద్దాబత్తిన విజయ**, తండ్రి: లేటు రాఘవరావు**(D8), శిద్దాబత్తిన దుర్గ @ వాణి**, తండ్రి: లేటు రాఘవరావు**(D9)** పై అందరి అడ్రసు డోర్ నెం. 10/609, విజయటాకీస్ రోడ్, మార్కాపురం టౌన్, ప్రకాశం జిల్లా వారితో Specific Performance of Agreement Dt: 20.10.2010 న పై తెలిపిన లోక్ అదాలత్, మార్కాపురం వారి కోర్టు నందు రాజీపడి పైన తెలిపిన వారందరు నాక్లయింట్‌కు షెడ్యూల్ ఆస్తిని రిజిస్టర్ చేయుటకు లోక్‌అదాలత్ Case No: 241/2018 in O.S. No: 34/2014, dated: 25-08-2018 ద్వారా Compromize Award పొందియున్నారు.

పై తెలిపిన అందరిని ఎన్ని పర్యాయములు లోక్‌అదాలత్ వారి Award ప్రకారం షెడ్యూల్ ఆస్తిని నాక్లయింట్ పేరుమీద రిజిష్టర్ చేయమని అడిగిననూ తమ నుండి ఎటువంటి సమాధానం ఇవ్వలేదు.

కావున ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా పై వారందరు ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని నాక్లయింట్ పేరు మీద రిజిష్టర్ చేయవలసినది, అట్లు చేయనియెడల ఈ Award Execution నిమిత్తం తగు చర్యలు తీసుకొనుట జరుగునని తెలియజేయడమైనది.

షెడ్యూల్: ప్రకాశంజిల్లా, కురిచేడు మండలం, కల్లూరు గ్రామం సర్వేనెం.319 లో య.18.00 సెంట్లు భూమి.

ఆలపాటి వివేకానంద, Sk. మొబీనా, K. ప్రవళిక
G. మరియారాజు, అడ్వకేట్స్, ఒంగోలు, సెల్: 93904 10747.

మిరపలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

తోటలను పరిశీలించిన ఉద్యానశాకాధికారి శ్వేత

బేస్తవారపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : బేస్తవారపేట మండలంలోని పూసలపాడు, చెట్టిచెర్ల గ్రామంలోని మిరప పొలాలను ఉద్యానశాకాధికారి డి.శ్వేత పరిశీలించారు. మిరప పంటలో అధిక వర్షాలకు తీసుకోవాల్సిన జాగ్రతల గురించి వివరించారు. ఉరకెత్తిన పొలాలల్లో మొక్కలు వెంటనే తేరుకోవడానికి లీటర్ నీటికి 10 గ్రాముల యూరియా 10 గ్రాముల పంచదార కలిపిన ద్రావణాన్ని వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. వడబడిన మొక్కలకు లీటర్ నీటికి ఐదు గ్రాముల మేగ్నీషియం సల్ఫేట్ కల్పిన ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. అలాగే పైపాటుగా ఎకరానికి 30 కిలోల యూరియా, 15 కిలోల పోటాష్, 25 కిలలో వేపపిండి వేయాలని అన్నారు. వేరుకుళ్లు కనిపించినట్లు ఉంటే కాఫర్ ఆక్సీక్లోరైడ్ ఒక గ్రాము మందును కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలని సూచించారు. వర్షం తగ్గిన వెంటనే పంట పొలాల్లో నీరు తీసివేసి 25 కిలోల యూరియా 10 కిలోల పోటాష్ ఎరువులను మొక్కల మొదలు దగ్గర వేస్తే పంట నష్టపోకుండా ఉంటారన్నారు.

తర్లుపాడు : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మునిగిన పంటపొలాలను మార్కాపురం ఏడీఏ బాలాజీనాయక్, వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఎక్కువగా మిరప, పొగాకు పంటలు నష్టం వాటిల్లినట్లు గుర్తించారు. వర్షం తగ్గిన వెంటనే నీటిని బయటకి పెట్టి యూరియాను చల్లాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖాధికారి టి.రమేష్, వీపీఏలు శంకర్, బాబు, రైతులు పాల్గొన్నారు.


పొలాలను పరిశీలిస్తున్న ఉద్యానశాఖాధికారి శ్వేత

పొదిలి : ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గురువారం పరిశీలించారు. మండలంలోని కొండాయపాలెం, సుదునగుంట, మాదాలవారిపాలెం, పొదిలి గ్రామాల్లో ఆయన రైతులతో ఎమ్మెల్యే మాట్లాడారు. పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా పూర్తి జాబితాను సిద్ధంచేసి ఉన్నతాధికారులకు సకాలంలో పంపాలని వ్యవసాయాధికారిని ఎమ్మెల్యే ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మండలంలో రైతులు సాగుచేసిన పంటలకు సరైన సమయంలో వర్షాలు కురవడంతో పంటలు బాగా పండాయని వర్షాల వలన కోతకు వచ్చిన సజ్జ కంకులు బాగా తడవటం వలన మొలక రావటం, గింజ రంగు మారడం జరిగిందని వ్యవసాయాధికారి తెలిపారు. జాబితాను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు.

సగిలేరును పరిశీలించిన సబ్‌కలెక్టర్


సగిలేరువాగు కల్వర్టును పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ త్రివినాగ్

గిద్దలూరు టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన సగిలేరు వాగు ప్రవహిస్తున్నది. సగిలేరువాగు ముంపు ప్రాంతాలు, వాగు ఉధృతిని మార్కాపురం సబ్‌కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్ గురువారం పరిశీలించారు. సబ్‌కలెక్టర్ త్రివినాగ్, తహసీల్దార్ అంజనేయరెడ్డి, రెవెన్యూ సిబ్బందితో కలిసి సగిలేరువాగు ప్రవహించే ప్రాంతాలను పరిశీలించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తుఫాన్ వలన ఎదురయ్యే పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్దంగా ఉండాలని సబ్‌కలెక్టర్ రెవెన్యూ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వీఆర్‌వోల సంఘం అధ్యక్షులు వై.పి.రంగయ్య, ఉన్నారు.

తర్లుపాడు ఎంపీడీవోగా చక్రపాణి ప్రసాద్

తర్లుపాడు, అక్టోబరు 17 ఆంధ్రజ్యోతి: తర్లుపాడు ఎంపీడీవోగా ఎంకే చక్రపాణి ప్రసాద్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇప్పటి వరకు బాపట్ల జిల్లా నగిరి ఎంపీడీవోగా పనిచేస్తూ బదిలీపై తర్లుపాడు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

మార్కాపురం ఎంపీడీవోగా శ్రీనివాసులు

మార్కాపురం రూరల్ అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి). ఎంపీడీవోగా బి శ్రీనివాసులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహచర అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్యక్రమాలను నిర్వహిస్తూ గ్రామాలలో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నూతనంగా ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులుకు మండల పరిపాలనా అధికారి వై.భాగ్యవతి, ఎన్ఆర్ఈఎస్ ఏపీవో జీవరత్నం, పీఆర్ ఏఈ మోహన్‌రాజు, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ రామసుబ్బారెడ్డి, కార్యాలయ సిబ్బంది బొకె అందించి శుభాకాంక్షలు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం

పెద్దదోర్నాల,అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): స్థానిక పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ఎస్.మోహన్‌రావును సర్పంచి చిత్తూరి హారిక, సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. ఆయన బదిలీపై రాయవరం వెళ్తున్న క్రమంలో శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు.

కార్మికుల పట్ల మొండి వైఖరి విడనాడాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ

మార్కాపురం వన్‌టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ కార్మికుల పట్ల అధికారులు మొండి వైఖరి విడనాడాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ అన్నారు. అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురు చేస్తున్న రిలే దీక్షలు గురువారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి పనిచేస్తున్న కార్మికులను తొలగించటం దారుణమన్నారు. అధికారులు నియమనిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సుబ్బరాయుడు, హరి, ఇమాంసా, కనకయ్య, సుబ్బారెడ్డి, శేషిరెడ్డి, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ రోడ్డులో నడవగలరా ?

గిద్దలూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : తుఫాన్ వర్షాల వలన మురుగు నీరంతా రోడ్లపైకి చేరుకుంటోంది. అయితే డ్రైనేజీ వ్యవస్థ బాగా ఉన్న వీధుల్లో మళ్లీ మురికినీరు కాలువల్లో కలిసి పోతుండగా పట్టణంలోని కోటగడ్డవీధిలో మాత్రం సరియైన డ్రైనేజీ లేక మురికినీరు అలాగే రోడ్డుపై నిలువ ఉండి బురదగా మారి దుర్వాసన వెదజల్లుతున్నది. ఈ రోడ్డుపై నడిచేందుకు వీలుకాని పరిస్థితి నెలకొనడంతో ఆప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డుపై అలాగే ఉన్న బురదలో ఉన్న మురికిని తొలగించాలని, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.


కోటగడ్డ వీధి రోడ్డుపై ఉన్న మురుగు

రేపు డయల్‌యువర్ డీఎం

గిద్దలూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు వీలుగా ఈ నెల 19న ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. 9959225702 నంబరుకు ఫోన్ చేసి సమస్యలు, సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

తల్లి చెంతకు సురక్షితంగా బాలిక

చొరవచూపిన రూరల్ పోలీసులు

మార్కాపురం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): 'తల్లి, తండ్రీ వేర్వేరుగా ఉంటున్నారు. తండ్రి వద్ద ఉంటున్న ఓ చిన్నారి తల్లిని చూడాలనుకుంది. ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ట్రైన్‌లో మార్కాపురంలో ఉంటున్న తల్లి వద్దకు బయలుదేరింది. మార్కాపురం స్టేషన్‌లో బుధవారం అర్ధరాత్రి దిగిన ఆ బాలిక తల్లి అడ్రస్ తెలియక తికమకపడింది. విషయం గమనించిన రైల్వే పోలీసులు మార్కాపురం రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన రూరల్ ఎస్సై అంకమ్మరావు బాలికను పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చి బాలిక తల్లి ఆచూకి తెలుసుకొని బంధువులకు విషయాన్ని ఆమెకు చేరవడంతో కథ సుఖాంతమైంది.' పట్టణానికి చెందిన షేక్ రజియాను విజయవాడలోని నైజాం గేటు ప్రాంతానికి చెందిన అబ్దుల్ రెహమాన్‌తో గతంలో వివాహమైంది. మూడు సంవత్సరాల క్రితం భార్యాభర్తలు విడిపోయారు. వీరి కుమార్తె రఖాయ్య విజయవాడలోని తండ్రి వద్ద ఉంటోంది. తల్లి చూడాలని బుధవారం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా రైలులో మార్కాపురం వచ్చింది. రైలు దిగిన తర్వాత ఎలా వెళ్లాలో తెలియక తికమకపడడాన్ని రైల్వే పోలీసులు గమనించారు. బాలికతో మాట్లాడి విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు రూరల్ ఎస్సై అంకమ్మరావుకు తెలియజేశారు. వెంటనే అక్కడకు చేరుకున్న ఎస్సై బాలికను పోలీసు స్టేషన్‌కు తరలించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశారు. అంతేకాక బాలిక చెప్పిన కొన్ని చిరునామాలను పరిశీలించారు. చివరికి సమాచారం తెలుసుకున్న బాలిక తల్లి రజియా పోలీసు స్టేషన్‌కు వచ్చింది. కుమార్తెను ఇంటికి తీసుకెళ్లింది. అర్ధరాత్రి సమయంలో అయినా ఎస్సై అంకమ్మరావు, సిబ్బందితో కలిసి బాలికను సురక్షితంగా తల్లి చెంతకు చేర్చడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.



తల్లి చెంతకు చేరిన బాలిక

రెండు బైకులు ఢీ

- టీడీపీ కార్యకర్త రాజశేఖర్ మృతి
- మరో వ్యక్తికి తీవ్ర గాయాలు

మార్కాపురం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎదురురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో టీడీపీ కార్యకర్త మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన స్థానిక ఎస్‌వీకేపీ డిగ్రీ కళాశాల సమీపంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ప్రమాదంలో పట్టణానికి చెందిన 35వ వార్డుకు చెందిన టీడీపీ కార్యకర్త కూరపాటి రాజశేఖర్ (సామేలు)(37) మృతిచెందగా 10వ వార్డుకు చెందిన ఎం.అశోక్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుడు రాజశేఖర్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. పట్టణ ఎస్సై సైదుబాబు కథనం మేరకు కళాశాల రోడ్డులోని సౌజన్య ఫంక్షన్ హాలులో ఓ వివాహానికి హాజరై అక్కడ నుంచి మోటార్ బైక్‌పై పట్టణంలోకి రాజశేఖర్ వస్తున్నాడు. ఈ క్రమంలో ఎస్‌వీకేపీ కళాశాల సమీపంలోకి వచ్చేసరికి ఎదురుగా అతివేగంగా దరిమడుగు వైపు బైక్‌పై వెళ్తున్న అశోక్ ఢీకొట్టాడు. దీంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వాళ్లు గమనించి 108 వాహనంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ రాజశేఖర్ మృతి చెందాడు. తీవ్రగాయాలైన అశోక్‌ను ప్రాథమిక చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. టీడీపీ కార్యకర్త రాజశేఖర్ మృతి విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హుటాహుటిన వైద్యశాలకు చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతదేహానికి గురువారం ఉదయం పోస్టుమార్టం నిర్వహించారు. ఈ మేరకు పట్టణ ఎస్సై సైదుబాబు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

గిద్దలూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని వృత్తిలో నైపుణ్యం పెంచుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని బీజేపీ నాయకులు అన్నారు. విశ్వకర్మ కౌసల్య యోజన పథకంలో ఎంపికైన లబ్దిదారులు వారం రోజులుగా శిక్షణ పొందుతుండగా వారితో సమావేశమయ్యారు. దిగువమెట్ట గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన కులవృత్తిదారులందరూ ఈ పథకం ప్రయోజనాలు పొందేందుకు అర్హులన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బీ.వీ.రామాంజనేయులు, నాయకులు ఎ.ఉదయ్‌శంకర్, షేక్ ఖాదర్‌వలి, బాదుల్లా, నరసింహులు, జయప్రసాద్ పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

మా క్లయింట్లు మార్కాపురం టౌన్ కాపురస్తుడు నాదెళ్ల లక్ష్మీనారాయణ గారి కుమారుడు సుబ్రమణ్యం మరియు శ్రీహనుమాన్ రియల్ ఎస్టేట్ @ పవన్‌కుమార్ రియల్ ఎస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ నాదెళ్ల సుబ్రమణ్యం గారి భార్య నాగవేణి గార్ల వలన సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది.

మా క్లయింట్లు మార్కాపురం to తర్లుపాడు రోడ్డుకు పడమరగా ABM కాంపౌండ్‌కు సంబంధించిన సర్వే నెంబర్లు 399/1, 339/B, 340/B, 341/B, 342/B, 395/B1, 398/D, 399/2Aలలో భూములను వివిధ రిజిస్ట్రరు దస్తావేజులు ద్వారా క్రమమైన ప్రతిఫలమునకు విక్రయించుకొని స్వాధీనం పొంది సదరు భూములను ప్లాట్లుగా విభజించి వివిధ వ్యక్తులకు క్రమమైనరిజిష్టరు దస్తావేజుల ద్వారా విక్రయించిఉన్నారు. మా క్లయింట్లు నుండి విక్రయించుకున్నవారు హాస్పిటల్స్, స్కూల్స్ మరియు పెద్ద పెద్ద నివాస గృహములను నిర్మించుకొని అందులో నివసిస్తూ ఉన్నారు. కాని నా క్లయింటుతో సరిపడని కొంతమంది లిటిగేషన్ వ్యక్తులు నా క్లయింటు కొనుగోలు చేసుకొని విక్రయించగ మిగిలిన భూమిని అక్రమంగా కాజేయవలెనని సదరు భూములను వారికి ఎటువంటి హక్కులు లేక పోయిన ఉన్నట్లుగా కొన్ని దొంగ మరియు తప్పుడు దస్తావేజులను సృష్టించి వాటి ద్వారా పై సర్వే నెంబర్లు మిగులు భూములను కాజేయుటకు ప్రచారం జరుగుతున్నట్లు మా క్లయింట్లకు తెలియవచ్చినది. మరియు మా క్లయింట్ల యొక్క గౌరవ మర్యాదలు భంగం వాటిల్లే విధంగా తప్పుడు ప్రచారం చేస్తున్నట్లుగా తెలియవచ్చినది. పై సర్వే నెంబర్లలో మిగులు భూములను మా క్లయింట్ల వద్ద నుండి కాకుండ ఇతరుల నుండి ఏ విధమైన రిజిష్టరు దస్తావేజులు పొందిన యెడల అవి మా క్లయింట్ల హక్కులను బద్దపరచవని విక్రయించినవారిపై మరియు కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకొనబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

ఇట్లు: **ఆర్.వి.నాగేశ్వర శాస్త్రి,** అడ్వకేట్, మార్కాపురం, సెల్: 9490442468, 9849323181

న్యూస్ బాక్స్

ప్రజాసేవే లక్ష్యం

కనిగిరి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కనిగిరి ప్రాంత ప్రజలకు నిరంతర సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో జననీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఉచిత మోకాళ్ళ కీళ్ళ మార్పిడి వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. మోకాళ్ళ కీళ్ళ మార్పిడి ఎంతో ఖర్చుతో కూడుకున్నదని అన్నారు. తమపై అభిమానంతో ఉచితంగా ఈప్రాంత ప్రజలకు మోకాళ్ళకీళ్ళ మార్పిడి చేసేందుకు ముందుకు వచ్చిన వైద్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ శిబిరంలో 224 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 60 మంది శస్త్ర చికిత్సకు అర్హులుగా గుర్తించారు. డాక్టర్ ఇంద్రప్రసాద్, డాక్టర్ శ్రీనివాసులురెడ్డి రోగులను పరీక్షించారు.

రేపు రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

పామూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పల్లె పండుగ కార్యక్రమాల్లో భాగంగా పామూరు పట్టణంలో ఈనెల 19న సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర శంకుస్థాపన చేస్తారని మాజీ సర్పంచ్ డీవీ మనోహర్ తెలిపారు. ఇందుకుసంబంధించి విరాట్‌నగర్ కాలనీలో జరిగే కార్యక్రమ ఏర్పాట్లను గురువారం ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు.

ప్రమాదకర ప్రయాణం

- గుండ్లకమ్మ నదిపై బ్రిడ్జి నిర్మాణం
- పూర్తికాని అప్రోచ్ రోడ్డు - హడావుడిగా ప్రారంభం
- ఎదురుగా వాహనం వస్తే అంతేసంగతులు


బురదమయంగా ఉన్న రోడ్డు




నిర్మాణం పూర్తికాని బ్రిడ్జి చివరి భాగం

కురిచేడు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అసంపూర్తి నిర్మాణాలు ప్రయాణికుల ప్రాణాల మీదకు తీసుకొస్తున్నాయి. హడావిడిగా ప్రారంభించి ఇక తమ పని అయిపోయినట్టుగా వ్యవహరించడంతో గుండ్లకమ్మ బ్రిడ్జిపై ప్రయాణం అంటే ఏప్రమాదం ముంచుకొస్తుందోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

కురిచేడు, త్రిపురాంతకం మండలాల మధ్య రాకపోకలు గుండ్లకమ్మ నది మీదుగా సాగుతుంటాయి. ఈనదికి నీరు వస్తే రెండు మండలాల మధ్య రాకపోకలు నిలిచిపోతుంటాయి. అత్యవసర పనులు మీద రావాలంటే ఇబ్బందులు పడేవారు. ఈక్రమంలో 17 సంవత్సరాల క్రితం అప్పటి ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరుచేసి శంకుస్థాపన చేశారు. కొంతమేర నిర్మాణం జరిగాక నిధుల లేమితో వంతెన నిర్మాణం ఆగింది. సంవత్సరాల తరబడి అలాగే, ఉండిపోయింది. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అప్పటి మంత్రి శిద్దా రాఘవరావు వంతెన నిర్మాణానికి రూ.7 కోట్లు నిధులు మంజూరు చేయించి 2016లో శంకుస్థాపనచేశారు. వంతెన నిర్మాణం దాదాపు పూర్తయింది. ఈలోగా 2019లో ఎన్నికలు రావడంతో హడావిడిగా ప్రారంభించారు. అయితే, బ్రిడ్జి మీద నుంచి రాకపోకలు సాగించేందుకు అప్రోచ్ బ్రిడ్జి నిర్మాణం, అప్రోచ్ రోడ్డు మాత్రం పూర్తి చేయలేదు. ప్రారంభం సందర్భంగా వీటిని వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అయితే కాంట్రాక్టర్ మాత్రం నిర్మాణం పూర్తి చేయలేదు. బ్రిడ్జి ప్రారంభమయ్యాక పనులు చేయడం ఆపేశాడు. అసంపూర్తి నిర్మాణాల మధ్యనే వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. ప్రమాదమని తెలిసినా ప్రయాణం తప్పనసరయి ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు.

బ్రిడ్జి మీద రాకపోకలు సాగించేందుకు అప్రోచ్‌లో చిన్నదారి ఏర్పాటుచేశారు. ప్రస్తుతం వాహనచోదకులు దానిమీదనే ప్రయాణం చేస్తున్నారు. ఎదురుగా వాహనం వస్తే తప్పుకునే వీలులేదు. రాత్రి సమయాలలో ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురై గాయాలపాలైన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. పెద్ద వాహనాలు ప్రమాదానికి గురైతే ఇక అంతే సంగతులు. అప్రోచ్ రోడ్డు, అసంపూర్తి నిర్మాణాలు పూర్తి చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని మండల వాసులు కోరుతున్నారు.

ఇదిలాఉండగా, అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలతో బ్రిడ్జి నుంచి వెల్లంపల్లి గ్రామానికి వెళ్లేందుకు ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. గుంతలమయంగా మారిన ఈ రోడ్డు వర్షాలతో బురదమయంగా మారింది. ద్విచక్రవాహనాలు బురద రోడ్డులో జారుతూ పడుతుండటంతో వాహనదారులు కిందపడి గాయాలపాలవుతున్నారు. కురిచేడు, దొనకొండ మండలాల వారు త్రిపురాంతకం, పుణ్యక్షేత్రమైన శ్రీశైలం వెళ్ళడానికి ఈదారి తప్ప మరొకటి లేదు. దీంతో విధిలేని పరిస్థితుల్లో ఇదే రహదారిన వెళ్తూ ప్రమాదాల పాలవుతున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి రాకపోకలకు ఇబ్బందిలేకుండా రహదా రి నిర్మాణం చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి


జంగాలపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

పీసీపల్లి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. పల్లెపండుగ వారోత్సవాలలో భాగంగా గురువారం మండలంలో జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. నేరేడుపల్లి, పీసీపల్లిలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. జంగాలపల్లి నుంచి పీసీపల్లికి వచ్చే రోడ్డులో కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం తట్ట మట్టి పోసిన దాఖలాలులేవన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించారన్నారు. అందులోభాగంగా ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల ఏర్పాటుకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు కేటాయించారన్నారు.

కనిగిరి నియోజకవర్గానికి త్వరలో పార్మాకంపెనీలు రానున్నాయని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల లోకేష్ బాబును కలిసినపుడు ప్రకాశం జిల్లా మెడికల్ హబ్‌గా ఏర్పడకానున్నదని చెప్పారన్నారు. కనిగిరి నియోజకవర్గంలో కూడా పార్మా కంపెనీలు ఏర్పాటుచేయనున్నట్టు చెప్పారు. వాటికోసం సుమారు రెండు వేల ఎకరాల భూమి అవసరమవుతుందన్నారు. రెండు మూడు రోజుల్లో ఓ ప్రముఖ ఫార్మా కెంపెనీకి చెందిన ప్రతినిధి బృందం భూములను పరిశీలించేందుకు రానున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రామయ్య, మాదిరెడ్డి కొండారెడ్డి, హనుమారెడ్డి, కేశవులు, నాగేశ్వరరావు, సత్యంరెడ్డి, వీరయ్య, జోసెఫ్, కొండపనాయుడు, క్రిష్ణారెడ్డి, మాచర్ల, జనసేన మండల అధ్యక్షుడు బండారు రాజు, తదితరులు పాల్గొన్నారు.

పైకప్పు కూలి ప్రమాదం జరిగేలోపే తహసీల్దార్ కార్యాలయాన్ని సచివాలయ భవనంలోకి తరలించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి తహసీల్దార్ సీహెచ్ ఉషను ఆదేశించారు. గురువారం పీసీపల్లి వచ్చిన ఆయన తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. వెంటనే సచివాలయాన్ని రైతుసేవా కేంద్రంలోకి సర్దుబాటు చేసి తహసీల్దార్ కార్యాలయాన్ని తాత్కాలికంగా సచివాలయంలోకి మార్చాలని తహసీల్దార్ ఉష, ఎంపీడీవో ప్రభాకర్ శర్మలను ఆదేశించారు. త్వరలోనే ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి తహసీల్దార్ కార్యాలయానికి నూతన భవనాన్ని మంజూరు చేయిస్తానని చెప్పారు.

కాగా, ముంబై ఆంధ్రమహాసభ అధ్యక్షుడిగా ఎన్నికైన మండలంలోని మలినేనివారిపల్లి గ్రామానికి చెందిన మాదిరెడ్డి కొండారెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సన్మానించారు. ఈసందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ తనతో పాటు కలిసి చదివిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

భారీ వర్షాలకు దెబ్బతిన్న మిర్చి, వైట్ బర్లీ

ముండ్లమూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలకు మండలంలో పలుగ్రామాల్లో సాగుచేస్తున్న వైట్ బర్లి పొగాకు, మిరప తోటలు దెబ్బతిన్నాయి. మండలంలోని బసవాపురం, మారెళ్ళ, తదితర గ్రామాల్లో పంటలు దెబ్బతినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాగా, జిల్లా వ్యవసాయ శాఖ డీడీ సుబ్రహ్మణ్యం, దర్శి ఏడీఏ బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి ఎండీ ఫరూక్, సిబ్బంది కెల్లంపల్లిలో దెబ్బతిన్న సజ్జ పైరును గురువారం పరిశీలించారు. కెల్లంపల్లితో పాటు పెద ఉల్లగల్లు, పసుపుగల్లు, ముండ్లమూరు, వేముల, కమ్మవారిపాలెం గ్రామాల్లో సజ్జ ఎక్కువగా సాగు చేశారని వారు పేర్కొన్నారు.

పొలాల్లో వర్షపు నీరు నిల్వలేకుండా చూసుకోవాలి

కురిచేడు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని పడమర నాయుడుపాలెం, కల్లూరు, ఆవులమంద, గంగదొనకొండ, పెద్దవరం గ్రామాలలో సాగు చేసిన మిరప, బొప్పాయి పంటలను గురువారం ఉద్యాన అధికారిణి ధనలక్ష్మి పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ పంట చేలల్లో నీరు నిలవకుండా చేస్తే మొక్కలు కుళ్ళిపోకుండా ఉంటాయన్నారు.

మిరపలో యాజమాన్య పద్ధతులు చేపట్టాలి

పామూరు, అక్టోబరు 17: (ఆంధ్రజ్యోతి): మిరపలో యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యాన అధికారిణి కె.కుసుమ పేర్కొన్నారు. మండలంలోని వగ్గంపల్లిలో సాగులో ఉన్న మిరప పైరును పరిశీలించారు. బత్తాయి తోటల యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రైతులను ఆదుకుంటాం

వెలిగండ్ల, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): వర్షాలకు దెబ్బతిన్న సజ్జ పంట రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలుగురైతు నియోజకవర్గ అధ్యక్షుడు కేలం ఇంద్ర బూపాల్ రెడ్డి చెప్పారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలకు సంబంధించి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ఆదుకొనేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

'ఉపాధి' నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు

ముండ్లమూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్టు ఎంపీడీవో ఆర్.జనార్దన్ అన్నారు. గురువారం మండలంలోని పులిపాడు, కెల్లంపల్లి, వేముల, వేములబండ పంచాయతీల్లో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించేందుకు భూమి పూజ చేశారు.

గ్రామాల అభివృద్ధికి రోడ్లే కీలకం

సీఎస్‌పురం(పామూరు), అక్టోబరు 17: (ఆంధ్రజ్యోతి) రహదారుల నిర్మాణంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గురువారం సీఎస్‌పురంలో రూ.3 కోట్ల ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించే 13 అంతర్గత రోడ్ల నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.15 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరాం పద్మావతి, తహసీల్దార్ మంజునాధరెడ్డి, ఎంపీడీవో షేక్ ఖాదర్‌బి, టీడీపీ నాయకలు బి.వెంగయ్య, ఎన్‌సీ మాలకొండయ్య, బి.రమేష్, బీజేపీ నాయకులు కేవీ రమణయ్య, ఈర్ల బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

మోపాడు రిజర్వాయర్‌లో 7 అడుగులకు చేరిన నీటి మట్టం

పామూరు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలకు మండలంలోని మోపాడు రిజర్వాయర్‌లో ఏడు అడుగుల మేర నీటిమట్టం చేరింది. వర్షాలకు ముందు రిజర్వాయర్‌లో 3 అడుగుల నీటి మట్టం ఉండగా, ప్రస్తుతం కురిసిన వర్షాలకు 4 అడుగుల మేర నీరు చేరింది. కంభాలదిన్నె, బొట్లగూడూరు, తూర్పుకట్టకిందపల్లి లక్ష్మీనరసాపురం పంచాయతి పరిధిలో మెట్ట పైర్లు సాగుచేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు.

22 మద్యం బాటిళ్లు స్వాధీనం

పామూరు, అక్టోబరు 13 : (ఆంధ్రజ్యోతి): పామూరులో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఓ మహిళను గురువారం అదుపులోకి తీసుకొన్నట్టు ఎస్ఐ టి.కిశోర్‌బాబు తెలిపారు. సదరు మహిళ అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో దాడిచేసినట్టు చెప్పారు. ఆమెవద్ద ఉన్న 22 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రామాయణ కావ్యం ఆదర్శం


వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నమస్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): తరాలు, యుగాలు మారినా వాల్మీకి రచించిన రామాయణ కావ్యం ఆదర్శంగా నిలిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా పట్టణంలోని గార్లపేట రోడ్డులో ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నమస్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాల్మీకి జయంతిని జాతీయ రోజుగా చేర్చటం శుభ పరిణామమని అన్నారు. నేటి ఆధునిక యుగంలో మనిషి నడవడిక ఎలా ఉండాలో తెలియచేసేది రామాయణ మహాకావ్యమన్నారు. ప్రతిఒక్కరూ రామాయణంలోని ఇతిహాసాలకు అనుగుణంగా నడుచుకుంటూ భావి జీవితాన్ని ఆధ్యాత్మిక చింతనతో గడపాలన్నారు. కార్యక్రమంలో సిద్ధాంతి బారాయిమాం, మహిళలు పాల్గొన్నారు.

పామూరు: రామాయణ మహాకావ్య రచయిత ఆదిగురు భగవాన్ వాల్మీకి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని టీడీపీ నాయకులు యారవ శ్రీను, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో రామాయణం సృష్టికర్త వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన హామీమేరకు కూటమి ప్రభుత్వం వాల్మీకి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు సేక్ ఖాజారహంతుల్లా ఉప్పలపాటి హరిబాబు, షేక్ గౌస్‌బాషా, ఇర్రి కోటిరెడ్డి, పందిటి హరీష్, మండ్ల రమణయ్య, జి.మహేష్, కావేరి రసూల్, బి.సత్యం, ఎం.రామయ్య, ఎం.మల్లికార్జున, ఎన్.వెంకటేశ్వర్లు, బీజేపీ నాయకుడు కేవీ రమణయ్య పాల్గొనారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం ఎం.రామస్వామి, ఉపాధ్యాయుడు ప్రసాద్, ఎస్ఎంసీ చైర్మన్ గుత్తి కొండలరావు, ఎస్.చెన్నయ్య, శ్రీను పాల్గొన్నారు.

వెలిగండ్ల: స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి, కేకు కట్‌చేసి పంపిణీ చేశారు కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి, కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, బీరం వెంటేశ్వరరెడ్డి, మీనిగ కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

ముండ్లమూరు: మండలంలోని పూరిమెట్ల గ్రామంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోడెగ మస్తాన్‌రావు, చింతలపల్లి వెంకటస్వామి, ఒగులూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మద్యం స్టాక్‌ను తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు

దొనకొండ, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మద్యం షాపుల్లో ఈనెల 15వతేది రాత్రి తర్వాత షాపుల్లో ఉన్న నిల్వ మద్యాన్ని దర్శి ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు నేతృత్వంలో గురువారం తనిఖీ చేశారు. దొనకొండలోని రెండు షాపులు, చందవరంలోని షాపులో ఉన్న అన్నిరకాల మద్యం బ్రాండ్‌ల నిల్వల వివరాలను తనిఖీ చేసి నమోదు చేసుకున్నారు. ఈమొత్తం సరుకును మార్కాపురం డిపోకు అందజేయనున్నట్టు సీఐ తెలిపారు. నూతనంగా మద్యం షాపులకు లైసెన్స్ పొందిన ప్రైవేట్ వ్యక్తులు సరుకు తెచ్చుకొని దుకాణాలు నిర్వహించేలా చర్యలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

కార్యాలయానికి

తాళాలు వేయటం చట్టవిరుద్ధం

దర్శి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖ కార్యాలయానికి ఇంటి యజమానులు తాళాలు వేయటం చట్టవిరుద్ధమని ఎస్ఈ కె.వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. గత మూడు రోజులుగా కార్యాలయ భవనం వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో గురువారం ఇక్కడ పరిస్థితులను స్వయంగా తెలుసుకునేందుకు దర్శికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ భవనాన్ని గత ఏప్రిల్‌లో యజమానులతో మాట్లాడి వారి ఇష్టప్రకారమే అద్దెకు తీసుకున్నట్టు చెప్పారు. వారు అడిగినవిధంగా నెలకు రూ.16వేలు చెప్పున అద్దె చెల్లించేందుకు అనుమతి కోసం ఉన్నతాధికారులకు పంపామన్నారు. మధ్యలో ఎన్నికలు రావటంతో అద్దె ఖరారుకు కొంత జాప్యం జరిగిందన్నారు. కుదుర్చుకున్న అగ్రిమెంట్ ప్రకారం అద్దె ఖరారు చేయటం జరుగుతుందని, త్వరలో బిల్లులు కూడా చెల్లిస్తామన్నారు. అయితే, ఇక్కడ జే ఏవోగా పనిచేస్తున్న వేణుగోపాల్ నకిలీ పత్రాలు సృష్టించి స్థలం స్వాహాకు ప్రయత్నిస్తున్నారన్న వివాదానికి, కార్యాలయం అద్దె భవనానికి సంబంధం లేదన్నారు. ఆ వ్యక్తి ఏదైనా మోసం చేసినట్లు భావిస్తే ఇంటి యజమానులు చట్టపరంగా చూసుకోవాలన్నారు. తమకు ఫిర్యాదు చేసిన వెంటనే కార్పొరేషన్ అధికారులు వచ్చి జరిగిన విషయాలను విచారించినట్టు చెప్పారు. జేఏవో వేణుగోపాల్ తప్పుచేసి ఉంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటి యజమానులు చట్టప్రకారం అతనిపై కేసు పెట్టుకోవచ్చని తెలిపారు. ఆవిషయాన్ని ముడి పెట్టి విద్యుత్‌శాఖ కార్యాలయానికి తాళాలు వేయటం చట్టవిరుద్ధమని వివరించారు. ఇంటి యజమానులపై సానుభూతితో రెండురోజులు వేచి చూశామన్నారు. వారు సానుకూలంగా వ్యవహరించకపోవటంతో చట్టప్రకారం తాళాలు పగులకొట్టి తమ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. జేఏవో అందుబాటులోలేడనే విషయాన్ని విలేకరులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా, ఆయనకు తాము ఎలాంటి సెలవు మంజూరు చేయలేదన్నారు. విధులకు గైర్హాజరు కావడంతో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. చట్టవిరుద్ధంగా కార్యాలయానికి తాళాలు వేసినందుకు ఇంటి యజమానులకు నోటీసులు ఇచ్చామన్నారు. విలేకరుల సమావేశంలో ఈఈ శ్రీనివాసులు, విజిలెన్స్ సీఐ బీటీ నాయక్, దర్శి డీఈ కె.పిచ్చయ్య పాల్గొన్నారు.







అద్దంకిలో గత ఏడాది నకిలీ పాల తయారీకి ఉపయోగించిన వస్తువులు (ఫైల్)

నకిలీ పాలతో ఉన్న క్యాన్‌లు

వైసీపీకి.. పచ్చధనం



ఆహ్లాదం పంచాల్సిన చెట్లు.. మొక్కలు వైసీపీ నేతలకు కాసులు కురిపించాయి. సాధారణంగా ముఖ్యమంత్రిగా జగన్ ఎక్కడికైనా వస్తున్నాడంటే ఆ ప్రాంతంలో పెద్దపెద్ద వృక్షాలు కొట్టాల్సిందే. అలా కొట్టిన చెట్లు వైసీపీ నేతలు అమ్మేసుకుని సొమ్ము చేసుకు నే వారు. అదేవిధంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో గత ఐదేళ్లలో జరిగిన ముఖ్యమంత్రి సభా ప్రాంగణాల అలంకరణకు పెద్దఎత్తు న మొక్కలు కొనుగోలు చేసేవారు. ఆ తర్వాత ఆ మొక్కలను కూడా అమ్మేసుకుని సొమ్ములు జేబుల్లో వేసుకునే వారు. ఇలా వైసీపీ హయాంలో కొట్టేసిన చెట్లు.. సభాలంకరణలకు కొనుగోలు చేసిన మొక్కలు కాసులు కురిపించాయి. అధికారులు, నేతలు ఎక్కడికక్కడ కుమ్మక్కై పచ్చధనంతో జేబులు నింపుకునేవారు. ఇసుక నుంచి తైలం తీయడం కష్టమేమో కానీ, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దేని నుంచైనా కాసులు కురిపించొచ్చనేది నిరూపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గత ప్రభుత్వ కాలంలో జరిగిన ఘరానా దోపిడీ సంఘటనలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. వీటిలో కొన్ని సంఘటనలు చూస్తే ఈ రూపంలోనూ దోచుకోవచ్చా! అన్న ఆశ్చర్యం కలగక మానదు. అటువంటి వాటిలోదే మొక్కల కొనుగోళ్లు, అమ్మకాల కోణం.



- జగన్ సభలకు మొక్కల పేరిట దోపిడీ
- చెట్లు కొట్టినా.. మొక్కలు కొన్నా కాసులే కాసులు
- వైసీపీ నేతలు, మున్సిపల్ సిబ్బంది కుమ్మక్కు
- పట్టణాల సుందరీకరణ మొక్కలూ అమ్మకాలు
- కూటమి ప్రభుత్వంలోనూ మున్సిపాల్టీల్లో అక్రమాలు
- పట్టణ పార్కుల్లో నాటాల్సిన మొక్కలు కూడా మాయం

తెనాలి, అక్టోబరు 17 (ఆంధ్ర జ్యోతి): గత వైసీపీ హయాంలో మహా వృక్షాలపై గొడ్డలి వేటు పడిందంటే, చెట్లు నేలకొరిగాయంటే ఒక్కటే గుర్తు.. అక్కడికి జగనన్న వస్తున్నాడని. ఇది జనానికి తెలిసిన ఒకవైపు కోణమే. మరో కోణంలో.. జగన్ వస్తున్నాడంటే రూ.లక్షల విలువైన మొక్కలనూ కొనుగోలు చేసేవారు. రోడ్ల వెంట మహా వృక్షాలు నేలవాలి, పచ్చదనం మాయమై మోడువారినా పర్వాలేదు కానీ, జగన్ పాల్గొనే ప్రాంతం పచ్చగా కనిపించాలట. దీనిని అడ్డుపెట్టుకుని కొందరు నేతలు, మున్సిపల్ సిబ్బంది లెక్కలేనంత ప్రజాధనాన్ని దోచేశారు. చెట్లు.. మొక్కలు.. ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పంచుతాయని అందరికీ తెలుసు. కానీ కాసులు కూడా కురిపిస్తాయని, మొక్కల మాటున రూ.కోట్లు వెనకేయవచ్చని వైసీపీ నేతలు నిరూపించారు. తాడేపల్లి ప్యాలస్ నుంచి జగన్ బయటకు అడుగుపెడితే పచ్చని చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికివేయించేవారు. అదే సమయంలో

(మిగతా 8వ పేజీలో..)





మార్కెట్ యార్డు ప్రధాన గేటు పక్కనే నరికిన భారీ వృక్షం



భారీ క్రేన్‌లు, కొత్త యంత్రాలతో మనుషులనుపెట్టి నరికేస్తున్న మహా వృక్షాలు



ఇంతటి భారీ మొద్దులతో తరలిపోయిన లారీలు.. ఇటువంటి కలపనే టన్ను రూ.1100కి కట్టబెట్టేశారు

గుట్టుగా నకిలీ పాల తయారీ

- చిన్నారులు, వృద్ధుల ప్రాణాలతో చెలగాటం
- పలు చోట్ల కుటీర పరిశ్రమ.. పట్టించుకోని అధికారులు

అద్దంకి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పాలలో నీళ్ల కలపడం సర్వసాధారణం. దీనివల్ల పాల ఉత్పత్తిదారులకు లాభం వచ్చినా, వినియోగదారులకు నష్టం కలిగినా, ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవు. కానీ ఇటీవల కొందరు ఏకంగా పాలనే తయారు చేస్తున్నారు. ఈ పాలు ప్రాణాంతకంగా మారుతున్నా అడ్డగోలు ఆదాయం కోసం కొందరు దీనిని ఓ కుటీర పరిశ్రమగా మార్చేసుకున్నారు. అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో పలు మండలాల్లో పాలసేకరణ కేంద్రాల నిర్వహకులు నకిలీ పాల ఉత్పత్తి చేసి సేకరించిన పాలలో కలిపి డెయిరీలకు సరఫరా చేసే వారు. ఇది గమనించిన పలువురు రైతులు అదే దారిలో నడిచి ఏకంగా ఇళ్లలోనే నకిలీ పాల ఉత్పత్తి ప్రారంభించారు. దీంతో పలు గ్రామాల్లో గేదెల పాల కంటే నకిలీ పాలే ఎక్కువయ్యాయి. డెయిరీల నిర్వాహకులు గుర్తించి ఆయా గ్రామాల నుంచి వచ్చే పాలను నిలిపివేస్తున్నారు. చిన్న చిన్న పాల డెయిరీల నిర్వాహకులు తమకు సరిపడా పాలసేకరణ జరగకపోవడంతో నకిలీ పాలను ప్రోత్సహిస్తున్నారు. దీంతో పలువురు రైతులతో పాటు కొందరు యువకులు అదే వృత్తిగా మార్చుకుని నకిలీ పాలను ఉత్పత్తి చేస్తున్నారు. అద్దంకిలో గత ఏడాది పెద్దఎత్తున నకిలీ పాల ఉత్పత్తి సామగ్రి పెద్దఎత్తున పట్టుబడింది. దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు ప్రాంతాలలో కూడా పెద్దఎత్తున నకిలీ పాల ఉత్పత్తి రాకెట్ గుట్టురట్టయింది. కొద్దిరోజులు ఈ నకిలీ పాల తయారీ ఆగినా వారే స్థావరాలు మార్చి ఉత్పత్తి చేస్తున్నట్లు తెలుస్తుంది. అద్దంకి, దర్శి పట్టణ శివారు ప్రాంతాల్లో కొందరు యువకులు నకిలీ పాల తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సమాచారం. పామాయిల్, యూరియా, చక్కెర, పాలపొడిని పాల తయారీకి వినియోగిస్తున్నారు. ఈ పాలు ప్రజల ఆరోగ్యం పై ప్రభావం చూపించే అవకాశం ఉందని వైద్యులు చెప్తున్నారు. ఆయా శాఖల అధికారులు నిఘా పెంచి కఠినంగా వ్యవహరించాలని పలువురు కోరుతున్నారు.



మంత్రి రవికుమార్‌తో వైసీపీ హయాంలో పింఛన్ నిలిపివేశారని చెప్తున్న అంధుడు

పంచాయతీల బలోపేతమే ధ్యేయం

- వైసీపీ పాలనలో అభివృద్ధికి నోచుకోని పల్లెలు
- ఎందుకు గెలిచామా అని బాధపడిన సర్పంచ్‌లు
- జిల్లాలో రూ.150 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం
- మోదేపల్లిలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పంచాయతీలకు నిధులు కేటాయించి బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అద్దంకి మండలం మోదేపల్లిలో రూ.30 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్లకు మంత్రి గొట్టిపాటి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలకు కేంద్రం నుంచి విడుదలైన నిధులతో పాటు స్థానిక నిధులను కూడా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పక్కదారి పట్టిందన్నారు. నాటి ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి పనులను చేపట్టకుండా పల్లెల్ని నిర్వీర్యం చేసిందన్నారు. ఎన్నికైన వైసీపీ సర్పంచ్‌లు సైతం ఎందుకు గెలిచామా అని బాధపడ్డారన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని గ్రామ పంచాయతీలలో 15వ ఆర్థిక సంఘం నిధులతో సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్లు, ఇతర పనులు ప్రారంభించామన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.150 కోట్లతో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్ల నిర్మాణానికి కేటాయించినట్లు మంత్రి తెలిపారు.

లొకేషన్ల లొల్లి

- రద్దీ ప్రదేశాల్లో షాపుల కోసం పోటీ
- పలు చోట్ల నేతలతో మద్యం వ్యాపారుల ఒత్తిళ్లు
- 30 వరకు గడువు ఉండడంతో ప్రైమ్ లొకేషన్ కోసం పట్టు

బాపట్ల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మద్యం షాపుల దరఖాస్తులు చేసేటప్పుడు సిండికేట్ బెదిరింపులు.. లైసెన్సు ఘట్టం ముగిశాక భాగస్వామ్యం కోసం పట్టు.. ఇప్పుడు మద్యం షాపులు ప్రారంభించే లొకేషన్ల కోసం తకరారు. ఇదీ బాపట్ల జిల్లాలో మద్యం దుకాణాల పరిస్థితి. మద్యం షాపులకు నోటిఫికేషన్ సమయంలోనే ఎక్సైజ్ శాఖ లొకేషన్‌ను నోటిఫై చేయలేదు. దీంతో షాపులు దక్కించుకున్న లైసెన్సుదారులు ఎవరికి వారు ప్రైమ్ లొకేషన్లలో షాపు పెట్టుకోవడానికి పోటీ పడుతున్నారు. రూరల్ ప్రాంతాలతో పోలిస్తే అర్బన్‌లో ఈ రకమైన పోటీ ఎక్కువగా ఉంది. నిర్దేశిత ప్రాంతంలో లైసెన్సు దక్కించుకున్న వారు నిబంధనల ప్రకారం పక్కపక్కన షాపులు పెట్టుకున్నా తమకేం అభ్యంతరం లేదని ఎక్సైజ్ శాఖ తెలిపింది. దీంతో ఎవరికి వారు రద్దీ ఏరియాల్లోనే షాపు పెట్టుకోవడానికి ప్రయత్నాలు ఆరంభించారు. ఈ క్రమంలో కొన్ని చోట్ల రాజకీయ పరపతిని ఉపయోగించి పోటీకి వచ్చేవారిని కట్టడి చేసే కార్యక్రమం కూడా యథేచ్ఛగా జరుగుతోంది. ఇప్పటికే టెంపరరీగా షాపులు ప్రారంభించిన యజమానులు ఇంకా పది రోజులు గడువు ఉన్నందున ఈలోగా అమ్మకాలు ఎక్కువగా సాగే ప్రదేశం కోసం అన్వేషణ ప్రారంభించారు. ఇందుకు సంబంధించి పోటీకి వచ్చేవారిపై రాజకీయ అస్త్రాన్ని ప్రయోగించడానికి తెరవెనక మంతనాలు సాగిస్తున్నారు. ఈ నెల 30 తర్వాత మాత్రం వారు ఎక్సైజ్ శాఖకు అందించిన శాశ్వత ప్రదేశంలోనే అమ్మకాలు చేపట్టాలి. ఆ తర్వాత ఏవైనా కారణాల వల్ల షాపును మార్చుకోదలిస్తే ప్రభుత్వానికి అదనపు రుసుం చెల్లించాల్సి ఉంటుంది. ఇది కూడా లక్షల్లోనే ఉండే అవకాశం ఉంది. దీంతో నిబంధనల ప్రకారం సరైన ప్రదేశం కోసం లైసెన్సుదారులు వెతుకుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ మద్యం షాపులో గతంలో ఎంత అమ్మకాలు జరిగేవి అని కూడా ఆరా తీస్తున్నారు.

ఇక్కడ పెట్టడానికి వీల్లేదు..

బాపట్లకు చెందిన ఓ వ్యక్తి రూరల్ పరిధిలో మద్యం షాపు లైసెన్సు దక్కించుకున్నారు. అతడు అప్పికట్ల పరిధిలో షాపు పెట్టడానికి ప్రయత్నించగా సిండికేట్ అడ్డం తగిలినట్లు సమాచారం. అదేవిధంగా బాపట్ల పట్టణంలో మార్కెట్ సెంటర్‌లో కూడా ఇద్దరు వ్యాపారులు షాపు కోసం పట్టుబడుతున్నారు. అత్యంత రద్దీగా ఉండే చీలురోడ్డులో మద్యం దుకాణం పెట్టే విషయంలో రెండు గ్రూపుల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. కర్లపాలెం పరిధిలో ఓ ప్రదేశంలో షాపు పెట్టే విషయంలో కూడా ఇదే రకమైన పోటీ నెలకొంది. రేపల్లె, చీరాలలో కూడా ప్రైమ్ లొకేషన్ల కోసం విపరీతమైన పోటీ నెలకొనడంతో పాటు ఎవరికి వారు మెట్టుదిగకపోవడంతో లొకేషన్ల లొల్లి మొదలైంది.

రూరల్‌లో దాదాపు అంతా సిండికేటే..

రూరల్ పరిధిలో షాపులు దక్కించుకున్న వారంతా సిండికేట్‌గా నడిపి లాభాలు పంచుకోవడానికి ఇప్పటికే ఓ అవగాహనకు వచ్చారు. దీంతో రద్దీ ఏరియాల్లోనే మద్యం షాపు ప్రారంభించాలన్న పోటీకి ఆస్కారం లేకుండా పోయింది. పట్టణ ప్రాంతాల్లో కూడా ఈ రకమైన అవగాహనకు కొంతమంది ప్రయత్నించినా ఏకాభిప్రాయం రాలేదు. దీంతో ఎవరికి వారు లొకేషన్ విషయంలో పై చేయి సాధించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

98 షాపులు ప్రారంభం

జిల్లాలో ఉన్న 117 షాపులకు గురువారం నాటికి 98 షాపులు ప్రారంభమైనట్లు ఎక్సైజ్ శాఖ తెలిపింది. మరో పది షాపులకు డిపోల్లో స్టాక్ కోసం ఇండెంట్ పెట్టడం జరిగిందని అవి కూడా శుక్రవారానికి అందుబాటులోకి వస్తాయని తెలిపారు. మరో 9 షాపుల విషయంలో ఇండెంట్ పెట్టడంలో సాంకేతిక సమస్యలు తలెత్తడంలో జాప్యం జరిగిందన్నారు.



మార్టూరులోని షాపులో కొనసాగుతున్న మద్యం అమ్మకాలు

చెత్తసంపద కేంద్రాలకు
భూమిని సేకరించాలి

- నాలుగు పట్టణాల్లో 9 ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు
- అధికారులను ఆదేశించిన కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలలో చెత్తసంపద కేంద్రాలకు అవసరమైన భూమిని సేకరించాలని కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. చెత్తసంపద కేంద్రాల ఏర్పాటుపై గురువారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జిల్లాలో నాలుగు పట్టణాల్లో 9 ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాపట్ల, చీరాల మున్సిపాలిటీల్లో ఒక్కొక్క ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వ భూమి ఉందని చెప్పారు. మిగిలిన ఏడు కేంద్రాలకు 14.82 ఎకరాల భూమి అవసరమన్నారు. బాపట్లలో 2 ప్లాంట్లకు 3.50 ఎకరాలు, చీరాలలో ఒక ప్లాంట్‌కు 2 ఎకరాలు, రేపల్లెలో 2 ప్లాంట్లకు 4.89 ఎకరాలు, అద్దంకిలో 2 ప్లాంట్లకు 4.50 ఎకరాలు భూమి సేకరించాలన్నారు. చెత్తసంపద కేంద్రాల ఏర్పాటుతో కాలుష్యాన్ని నియంత్రించగలమని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్, డీఆర్వో సి.హెచ్.సత్తిబాబు, ఆర్డీవో పి.గ్లోరియా, బాపట్ల కమిషనర్ జి.రఘునాథరెడ్డి, తహసీల్దార్ షేక్.సలీమా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకటమురళి

భూ ప్రక్షాళన

- రీసర్వే అవకతవకలపై ప్రభుత్వం దృష్టి
- ఫిర్యాదు అందిన 15 రోజుల్లోగా పరిష్కారం
- రీసర్వే పూర్తైన గ్రామాల్లో 22 నుంచి సదస్సులు

బాపట్ల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): జగనన్న భూరక్ష పేరిట గత ప్రభుత్వం గ్రామాల్లో చేపట్టిన భూముల రీసర్వే వివాదస్పదమైన సంగతి తెలిసిందే. ఏళ్ల తరబడి రెవెన్యు తకరారులో ఉన్న భూములన్నింటికి రీసర్వేతో పరిష్కారం దొరుకుతుందని వైపీపీ గతంలో గొప్పగా ప్రకటించుకోగా క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధంగా జరిగింది. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం జగనన్న భూరక్షను రద్దు చేసింది. రీసర్వేతో నెలకొన్న సమస్యల పరిష్కారంపై దృష్టి సారించింది. వైసీపీ హయాంలో రీసర్వే ముగిసేసరికి రైతుల నుంచి ఇబ్బడిముబ్బడిగా ఫిర్యాదులు అందాయి. బాధితుల గోడును తొక్కిపట్టి రీ సర్వే అద్భుతమైన ఫలితాలను ఇస్తోందని నాటి పాలకులు ప్రకటించుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రీసర్వే జరిగిన గ్రామాల్లో జరిగిన భూ అవకతవకలపై పెద్ద సంఖలో ఫిర్యాదులు అందాయి. వైసీపీ ప్రభుత్వం చేసిన భూ పాపాలను ప్రక్షాళన చేసి బాధితులకు న్యాయం చేయాలని ప్రస్తుత పాలకులు నిర్ణయించారు. రీ సర్వే పూర్తయిన జిల్లాలోని 71 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి భూ అవకతవకలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార మార్గం చూపేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నెల 22 నుంచి గ్రామ సభలను నిర్వహించాలని ప్రణాళికలు రూపొందించింది. ఈ సభల్లో భూ హక్కుదారుల నుంచి అభ్యంతరాలు స్వీకరించనుంది. నెల రోజుల పాటు రెవెన్యూ యంత్రాంగం వీటిని నిర్వహించేలా ప్రణాళిక చేపట్టారు. గ్రామ సభల్లో వచ్చిన ఫిర్యాదులను 15 రోజుల్లోగా పరిష్కరించాలనే ఆదేశాలను కూడా కూటమి ప్రభుత్వం జారీ చేయడంతో బాధితుల్లో ఆనందం వ్యక్తమవుతోంది

దాదాపు 500 వరకు ఫిర్యాదులు...

రీసర్వే పూర్తయ్యాక వైసీపీ ప్రభుత్వంలోనే ఆన్‌లైన్, స్పందన వేదికగా గ్రామాల నుంచి 500 వరకు ఫిర్యాదులు అందాయి. వాటికి అప్పట్లో పరిష్కారం దొరక్కపోగా వేర్వేరు కారణాలతో బాధితులనే మరింతగా క్షోభకు గురిచేసిన సందర్భాలు ఉన్నాయి. అవే ఫిర్యాదులు కూటమి ప్రభుత్వం కొలువుదీరాక వివిధ వేదికల మీద అటు నేతలకు, ఇటు అధికారులకు అందుతూ వస్తున్నాయి. ఇలా వచ్చిన వాటిలో ఎక్కువగా రాజకీయ కారణాలతో భూమి విస్తీర్ణాన్ని తగ్గించి చూపెట్టారని కొందరు, చనిపోయిన వారిని హక్కుదారులుగా నమోదు చేశారని మరికొందరు ఫిర్యాదు చేశారు. గతంలో ఇలా వచ్చిన అభ్యంతరాల్లో ఎక్కువగా చీరాల, బాపట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలోని గ్రామాల్లోనే ఉన్నాయి. రీసర్వే పూర్తయిన బాపట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఓ గ్రామంలోని రైతు దాదాపు అరెకరం భూమిని రీసర్వేలో భాగంగా తనకు కాకుండా వేరే వారి హద్దుల్లో చూపించారని నెలల తరబడి అధికారులు చుట్టూ తిరిగినా పరిష్కారం లభించలేదు. చీరాల రెవెన్యూ డివిజన్ పరిధిలోని రీసర్వే పూర్తయిన ఓ గ్రామంలో ఏకంగా చనిపోయిన తమ పూర్వీకులను హక్కుదారులుగా పేర్కొన్నారని వాపోతున్నారు. వైసీపీ నేతల ఒత్తిళ్లతో చాలా చోట్ల అసలు రికార్డులే తారుమారు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ భూ బాగోతాలన్నీ 22 నుంచి జరిగే గ్రామ సభల్లో వెలుగులోకి రానున్నాయి.



రీసర్వేలో వెలుగులోకి వచ్చిన అక్రమాలపై...

వెలుగులోకి వచ్చిన బడాబాబుల అక్రమాలపై పెదవి విప్పకపోగా వారికి అండగా నిలబడింది. చీరాల రెవెన్యూ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో చేపట్టిన రీసర్వేలో భాగంగా దాదాపు 450 ఎకరాల అసైన్డ్ భూమి అన్యాక్రాంత మైనట్లు అప్పట్లో తేల్చారు. వీరందరికి అప్పటి జేసీ శ్రీనివాసులు నోటీసులు కూడా ఇచ్చారు. ఆ తర్వాత దానికి సంబంధించి ఒక్క అడుగు ముందుకు పడిన పాపాన పోలేదు. రాజకీయ పరమైన ఒత్తిళ్లతో వాటిని తెరమరుగు చేశారు. ప్రస్తుతం బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించడంతో పాటు రీసర్వేలో భాగంగా బహిర్గతమైన భూ అక్రమార్కులపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించి చర్యలకు దిగాలనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

పల్లెల్లో పండుగ

● జోరుగా శంకుస్థాపనలు

● గ్రామాల్లో సందడిగా కార్యక్రమాలు

● పాల్గొంటున్న టీడీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులు

ఒంగోలు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం చేపట్టిన పల్లెపండుగ కార్యక్రమం జిల్లాలో ఉత్సాహంగా సాగుతున్నది. గ్రామాల్లో ఉపాధి పథకం నిధుల కింద మంజూరైన సిమెంట్‌రోడ్లు, కాలువలు, ఇతర పనులకు జోరుగా శంకుస్థాపనలు జరుగుతున్నాయి. పలు గ్రామాల్లో సందడి, స ందడిగా ఈ కార్యక్రమం సాగుతుండగా తమ పరిధిలోని కొన్ని గ్రామాల్లో టీడీపీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు పాల్గొంటున్నారు. అలాంటి చోట్ల మరింత సందడిగా పల్లెపండుగ కార్యక్రమం సాగుతున్నది. జిల్లాలో గురువారం పరిశీలిస్తే.. ఒంగోలు రూరల్ మండలంలోని యరజర్ల, సర్వేరెడ్డిపాలెం గ్రామాల్లో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పాల్గొనగా సంతనూతలపాడు మండలం గుమ్మళంపాడులో ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ పాల్గొన్నారు. వీసీపల్లిమండలంలోని గ్రామాల్లో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొనగా, పొదిలి, తర్లుపాడు మండలాల్లోని గ్రామాల్లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. అలాగే టీడీపీ వైపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గుడూరి ఎరిక్షన్‌బాబు యర్రగొండపాలెం మండలంలో పాల్గొనగా, దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి ముండ్లమూరు మండలంలోని పలు గ్రామాల్లో పాల్గొన్నారు. ఇతర చోట్ల స్థానిక టీడీపీ నేతలు, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని శంకుస్థాపనలు నిర్వహిస్తున్నారు. కాగా శుక్రవారం టీడీపీ ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న సమావేశానికి ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. దీంతో జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమంలో ఎవరూ శుక్రవారం పాల్గొనే అవకాశం లేదు.

జిల్లాలో చెడ్డీ గ్యాంగ్‌లు!

● అనుమానంతో అప్రమత్తమైన పోలీసులు

● ఒంగోలులో నాలుగు ప్రాంతాల్లో దొంగతనాలు

● చీమకుర్తిలో ఏటీఎంలో చోరీకి యత్నం

ఒంగోలు క్రైం, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోకి చెడ్డీగ్యాంగ్‌లు ప్రవేశించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులను ఎస్పీ ఏఆర్.దామోదర్ అప్రమత్తం చేశారు. బుధవారం రాత్రి ఒంగోలులో నాలుగు ప్రాంతాల్లో దొంగతనాలు జరగడం, చీమకుర్తిలో ఏటీఎం చోరీకి విఫలయత్నం చేయడం ఇందుకు కారణంగా తెలుస్తోంది. అదేవిధంగా రావ్ అండ్ నాయుడు కాలేజీలో సీసీ ఫుటేజి ఆధారంగా చెడ్డిగ్యాంగ్ అయి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు ఎస్పీ అప్రమత్తమై జిల్లాలో గస్తీ పెంచారు. అంతేకాకుండా ఆయుధాలతో గస్తీ తిరిగే విధంగా ఏర్పాట్లు చేశారు. ఒంగోలు నగరంలో 50 బృందాలను సిద్ధం చేయాలని ఆదేశాలు జారీచేశారు. దీంతో ఒంగోలు నగరంలో ప్రత్యేక బృందాలు సిద్ధమయ్యాయి. అదేక్రమంలో అనుమానితులను అదుపులోకి తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడంతో లాడ్జీలలో తనిఖీలు చేస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్‌లను తీస్తున్నారు. ఒంగోలులో డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు జరుగుతున్నాయి.


మృతిచెందిన తిరుపతమ్మ పక్కన మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై మహేంద్ర

ఊళ్లపాలెంలో దారుణం

● భార్యను హతమార్చిన భర్త

● మద్యం మైకంలో దాడి ● అడ్డుకున్న గృహిణి

● అందుకు ఆగ్రహించి కత్తితో ఆమె గొంతులో పొడిచిన వైనం

● ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి

సింగరాయకొండ, అక్టోబరు 17 : మద్యం మైకంలో భార్యతో ఘర్షణ పడి ఆమెపై దాడి చేశాడు. ఆ దెబ్బలకు తట్టుకోలేక రక్షణ చర్యల్లో భాగంగా భార్య కర్ర తీసుకుని భర్త తలపై కొట్టింది. మత్తులో ఉన్న భర్త కోపోద్రిక్తుడై పక్కనే ఉన్న కత్తితో భార్య గొంతులో విచాక్షణారహితంగా పొడిచాడు. దీంతో ఆమె ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ దారుణ సంఘటన గురువారం రాత్రి మండలంలోని ఊళ్లపాలెంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. ఊళ్లపాలేనికి చెందిన పుట్టా వెంకట్రావు సింగరాయకొండలో ఒక కూరగాయల దుకాణంలో పనిచేస్తుంటాడు. తరచూ మద్యం సేవించి వచ్చి భార్యతో ఘర్షణకు దిగుతుంటాడు. ఎప్పుడు మాదిరిగానే గురువారం రాత్రి పూటుగా మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. రాగానే భార్య తిరుపతమ్మ(24)తో ఘర్షణకు దిగాడు. మద్యం మత్తులో ఆమెపై దాడిచేశాడు. రక్షణ కోసం భార్య కర్రతో వెంకట్రావు తలపై కొట్టింది. దీనికి ఆగ్రహం చెందిన భర్త పక్కనే ఉన్న కత్తి తీసుకుని తిరుపతమ్మ గొంతులో పొడిచాడు. రక్తస్రావం ఎక్కువ కావడంతో ఆమె అక్కడే కుప్పకూలింది. కుటుంబ సభ్యులు గమనించి ఆటోలో తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. మృతురాలికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. సమాచారం అందుకున్న ఎస్సై బి. మహేంద్ర సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తహసీల్దార్‌పై కేసు నమోదు

● పొదిలి జూనియర్ సివిల్‌కోర్టు తీర్పు

● మరో ఐదుగురిని నిందితులుగా చేర్చాలని ఆదేశం

పొదిలి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఒకరి భూమి మరొకరికి దక్కేలా తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించిన అధికారులపై కేసు నమోదు చేయాలని పొదిలి జూనిర్ సివిల్‌కోర్టు తీర్పు నిచ్చింది. ఆ మేరకు తీర్పు ఉత్తర్వులను స్థానిక పోలీసు స్టేషన్‌కు పంపించింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని జూనియర్ కళాశాల సమీపంలో విశ్వనాథశాస్త్రి సొసైటీకి చెందిన సర్వే నంబరు 212, 213లో 15 సెంట్ల భూమి ఉంది. దీనిలో ఇంచుమించు 3 సెంట్ల భూమి వివాదంలో ఉంది. సదరు భూమి వెలిశెట్టి వెంకటేశ్వర్లు, అనే వ్యక్తి టి.ఏడుకొండలు, వెంకట్రావుల వద్ద కొనుగోలు చేసి రిజిస్ట్రర్ చేయించుకొన్నాడు. సదరు భూమికి గతంలో రెవెన్యూ కార్యాలయంలో పనిచేసిన తహసీల్దార్ దేవప్రసాద్, సర్వేయర్ డి.బ్రహ్మం, వీఆర్‌వో యాకోబులు తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి ఆ పత్రాల ఆధారంగా బెల్లం పద్మజ అనే మహిళ 2022లో వి.రాజ్యలక్ష్మి, టి.వరలక్ష్మిలకు విక్రయించారు దీనిపై వెలాశెట్టి వెంకటేశ్వర్లు తన వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ పత్రాలతో న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. బుధవారం కోర్టు ఆదేశాలతో అప్పటి తహసీల్దార్ దేవప్రసాద్, సర్వేయర్ డి.బ్రహ్మం, వీఆర్‌వో యాకోబు తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసిన బెల్లం పద్మజ, కొనుగోలు చేసిన వి.వరలక్ష్మి, డి.రాజ్యలక్ష్మిలపై కేసు నమోదు చేశారు. అధికారులు జారీ చేసిన తప్పుడు ధ్రువపత్రాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

టెట్ పరీక్షకు 670 మంది హాజరు

ఒంగోలు విద్య, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హతా పరీక్ష(టెట్)కు గురువారం 670 మంది అభ్యర్థులు హాజరయ్యారు. జిల్లాలోని నాలుగు పరీక్షా కేంద్రాలకు గాను ఒంగోలులోని ఎన్‌సీసీఎస్‌ఐ కేంద్రం, ట్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటర్, మార్కాపురంలోని కృష్ణచైతన్య ఇంజనీరింగ్‌కళాశాలలో పరీక్ష నిర్వహించారు. పరీక్షకు మొత్తం 791 మంది అభ్యర్థులను కేటాయించగా 670 మంది హాజరు కాగా 121 మంది గైర్హాజరయ్యారు.

అర్హులందరికీ కొత్త పింఛన్‌లు

● దీపావళి నుంచి ఉచిత గ్యాస్

● మంత్రి రవికుమార్

● ఎలాంటి ఆర్భాటాలు వద్దు

● వేదిక నుంచి కిందికి దిగి వచ్చి అర్జీలు స్వీకరించిన వైనం


సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మంత్రి రవికుమార్

అద్దంకి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): త్వరలో అర్హులైన వారందరికీ పింఛన్‌లు మంజూరు చేస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అద్దంకి మండలంలోని మోదేపల్లిలో పల్లె పండుగ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. మంత్రికి స్వాగతం పలికే సందర్భంలో ఎలాంటి ఆర్భాటాలు వద్దు... ప్రజలు నేరుగా వచ్చి సమస్యలు చెప్పుకునేలా ఉం డాలి, అలా కాకుండా డీజే సౌండ్‌లు, బాణసంచాలతో ఊరేగింపుగా వస్తే ఏమిటి ప్రయోజనమని నాయకులను, అధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఇక నుంచి ఎక్కడ కార్యక్రమాలకు హాజరైనా హంగామా చేయవద్దని కోరారు. రోడ్డు మీదుగా నడిచి వస్తుంటే ప్రజలు నేరుగా వచ్చి సమస్యలు చెప్పుకునే విధంగా ఉండాలన్నారు. స్టేజిని ఏర్పాటు చేసి పైన కూర్చుంటే ప్రజలు వచ్చి అర్జీలు ఎలా ఇస్తారన్నారు. వెంటనే స్టేజిపై నుంచి దిగి ప్రజల తో కూర్చొని గొట్టిపాటి అర్జీలను స్వీకరించారు. దివ్యాంగుడు నర్రా కర్లయ్య పూర్తి అంధుడైనప్పటికీ వైసీపీ పాలనలో సాంకేతిక కారణాలతో పింఛన్ తొలగించిన విషయాన్ని మంత్రికి తెలిపారు.

త్వరలో అర్హులందరికీ కొత్త పింఛన్‌లు మంజూరు చేస్తామన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇళ్లు నిర్మించుకొని బిల్లులు పొందని లబ్ధిదారులకు త్వరలో డబ్బులు వస్తాయన్నారు. తిమ్మాయపాలెం-ఇలపావులూరు రోడ్డు మరమ్మతులకు రూ.70లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలులోకి వస్తుంద న్నారు. వైసీపీ పాలనలో ఆరోగ్యశ్రీ అటకెక్కిందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని వారు గాలికొదిలేశారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెల్లింపులు జరగలేదన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటికే ఇద్దరు చిన్నారుల ఆరోగ్యం కోసం రూ.15లక్షలు మంజూరు చేశామన్నారు. మరికొందరికి సీఎం సహాయం అందిందన్నారు. తాళ్లూరు వైపు నుంచి వెళ్లే శ్రీశైలం, విజయవాడ బస్సులను మోదేపల్లి మీదుగా నడపాలని మం త్రిని కోరారు. కార్యక్రమంలో డ్వామా పీడీ విజయలక్ష్మి, తహసీల్దార్ శ్రీచరణ్, ఎంపీడీవో శింగయ్య, విద్యుత్ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, ఏఈలు శివప్రసాద్, వెంకటేశ్వర్లు, సర్పంచ్ అంజనాయి, టీడీపీ నేతలు నాగినేని రామకృష్ణ, కరి పరమేష్, జొన్నలగడ్డ గోపి, భీమని శ్రీనివాసరావు, నర్రా వీరయ్య,

ఏపీవో గాయత్రి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని జార్లపాలెం, తిమ్మాయపాలెం, గోపాలపురంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నేతలు సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్‌లు, ఇత ర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

బల్లికురవ : గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం పల్లె పండగ వారోత్సవాలను నిర్వహిస్తుందని ఎంపీడీవో కుసుమకుమారి తెలిపారు. మండలంలోని ముక్తేశ్వరం, వైదన, కొమ్మినేనివారిపాలెం గ్రామాలలో గురువారం పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు జరిగాయి. ఈసందర్భంగా నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు గోకులం షెడ్లకు భూమి పూజ కార్యక్రమాలు చేశారు. ఈసందర్భంగా ఏంపీడీవో గో మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతు గ్రామాలలో అధ్వాన్నంగా ఉన్న అంతర్గత రోడ్లలో సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ శ్రీలక్ష్మీ, పీఆర్ ఏఈ మాధవ్ గ్రామాలకు చెందిన టీడీపీ నేతలు, మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పంగులూరు : ఉపాధి హామీ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని ఎంపీడీవో కె.స్వరూపారాణి అన్నారు. బయటమంజులూరు, భగవాన్‌రాజుపాలెం, రామకూరు గ్రామాల్లో పల్లెపండుగలో భాగంగా సీసీ రోడ్డు పనులకు అధికారులు, ప్రజాప్రతినిధులు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ హనుమంతరావు, ఈవో కే సుమంత్, హౌసింగ్ ఏఈ కిషోర్, ఏపీవో సంతోషం, ఈసీ మురళి, సర్పంచ్ సుజాత, ఉప సర్పంచ్ అశోక్, సుబ్బారావు, శ్రీకాంత్, శివరాజు, కృష్ణంరాజు, కార్యదర్శులు శిరీష, ఖాన్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పర్చూరు : పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాలకు నూతన వైభవం రానుందని ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్ అన్నారు. నూతలపాడు, నాగులపాలెం, రమణాయపాలెం, చింతగుంటపాలెం గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మార్టూరు : సీసీ రోడ్లు నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీడీవో వై.శ్రీనివాసరావు కోరారు. బొల్లాపల్లిలో రూ.30 లక్షలతో 3, తాటివారిపాలెంలో రూ.20లక్షలతో 1 సీసీ రోడ్డు, కోలలపూడిలో రూ.15లక్షలతో సీసీ రోడ్డుకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

చినగంజాం : గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని మోటుపల్లి గ్రామ సర్పంచ్ వడ్లమూడి సాంబశివరావు అన్నారు. పల్లె పండుగలో భాగంగా మోటుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో ఉపాధి నిధులు రూ.85.50లక్షలతో నిర్మించే సీసీ, గ్రావెల్ రోడ్లకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎ.శ్రీనివాసమూర్తి, ఈవోపీఆర్డీ సుబ్బారావు, పంచాయతీరాజ్ ఏఈ రామచంద్రుడు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

ఎమ్మెల్యే ఏలూరి


ఎమ్మెల్యే ఏలూరికి సమస్యలు విన్నవిస్తున్న మహిళ

పర్చూరు : ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. గురువారం పర్చూరు నియోజవకవర్గంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఉదయం ఇసుకదర్శిలోని క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మమేకమయ్యారు. వారి సమస్యలను వింటూ పరిష్కారానికి అధికారులతో ఆదేశించారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన పలువురు అధికారులు ఏలూరిని మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం వరపర్ల, రామ్‌కూర్, ఇంజనంపాడు, పమిపాడు, జన్నతాళి గ్రామాల్లో పల్లెపండుగ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా ప్రభుత్వం పాలన సాగిస్తుందని, దీనికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయన్నారు. ప్రజా కూటమి వచ్చాక గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు చెప్పారు. త్వరలో అర్హులందరికీ పింఛన్‌లు, దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం అందజేస్తామన్నారు. రైతులకు సాగునీరు, ఎరువులు అందేలా చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.

అభివృద్ధిలో ముందుందాం

ఎమ్మెల్యే కొండయ్య


ఈపూరుపాలెం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల : అభివృద్ధిలో ముందుండి, ఆదర్శంగా నిలుద్దామని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య చెప్పారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం మండల పరిధిలోని ఈపురుపాలెంలో రూ.30లక్షలు, గవినివారిపాలెంలో రూ.23లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అందిస్తున్న చేయూతను వివరించారు. వైసీపీ పాలనలో కుంటుపడిన అన్ని వ్యవస్థలకూ తిరిగి జీవం పోస్తున్నారన్నారు. అనంతరం స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చా రు. అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ నా యకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నీట మునిగిన వరి

● అన్నదాతకు నష్టం

● పొంగిన వాగులతో జనజీవనం అస్తవ్యస్తం


నీలాయపాలెం ప్రాంతంలో నీట మునిగిన వరి పొలాలు

చినగంజాం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాలు రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. పలు ప్రాంతాలలో వేసిన వరి పంట గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీటమునిగింది. నీలాయపాలెం ప్రాంతంలో 400 ఎకరాలలో వేసిన వరి నాగన్న వాగు, పై ప్రాంతాల నుంచి వచ్చిన వరద నీటిలోనే ఉన్నాయి. 20రోజుల కిందట ఎకరానికి రూ.20వేలు ఖర్చుతో వేసిన వరి నాట్లు వర్షార్పణం అయ్యాయని రైతులు తూమాటి ఆంజనేయులు, సాధినేని అమరయ్య, వేణుగోపాలరావు, సుబ్బారావు, ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. కొమ్మమూరు కాలువ పరిదిలోని గొనసపూడి, కడవకుదురు ప్రాంతాల్లో నారుమళ్లు భారీ వర్షాలకు నీట మునిగి దెబ్బతిన్నాయని రైతులు తెలిపారు. నీలాయపాలెం సమీపంలోని నాగన్న వాగు ఉధృతి తగ్గలేదని సర్పంచ్ తూమాటి శ్రీనివాసరావు తెలిపారు. మూడు రోజులుగా రాకపోకలు నిలిచిపోయినట్లు చెప్పారు. పెదగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలు జలదిగ్బంధంలోనే ఉన్నారు. గ్రామానికి చుట్టుపక్కల ఉన్న బకింగ్ హామ్ కెనాల్, వాద సప్తా, చిన్నఏరుల వరదకు రాకపోకలు స్తంభించాయి. శుక్రవారం నాటికి కొంత మేర వరద ఉధృతి తగ్గవచ్చునని గ్రామస్థులు అంటున్నారు. ఉప్పుగుండూరు, నీలాయపాలెం గ్రామాల మధ్య నాగన్నవాగు వద్ద, పెదగంజాం సమీపంలోని చిన్నఏరు వద్ద ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ఎస్ఐ శీలం రమేష్ పోలీసు పికెట్‌ని ఏర్పాటు చేశారు. మున్నంవారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని రాజమాతకాలనీలోని లోతట్టు ప్రాంతాల ఇళ్లల్లోకి వాన నీరు చేరింది. దీంతో కాలనీవాసులు ఇబ్బందులు పడ్డారు.


భగవాన్‌రాజుపాలెంలో భవనంపై ఉన్న నీటి ట్యాంక్‌పై పిడుగు పడి ముక్కలైన ఇనుప మూత (ఇన్‌సెట్లో) ధ్వంసమైన మెట్లు

భవనంపై పడిన పిడుగు

● భయకంపితులైన ప్రజలు

● రూ.లక్షల్లో నష్టం

● భగవాన్‌రాజుపాలెంలో ఘటన

పంగులూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని భగవాన్‌రాజుపాలెం గ్రామంలో భవనంపై పిడుగు పడింది. ఈ ఘటన బుధవారం ఉదయం 7.30గంటల సమయంలో జరిగింది. పిడుగు భవనంపై ఉన్న నీటి ట్యాంక్‌లో పడడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగనప్పటికీ, దాని ధాటికి నివాస గృహంలో ఉన్న దంపతులతో పాటు సమీప ప్రజలు భయకంపితులయ్యారు. నీళ్ల ట్యాంక్‌పై పటిష్టంగా నిర్మించి ఇనుప మూత ముక్కలై చెల్లాచెదురుగా పడిపోగా, ట్యాంక్‌పైకి ఎక్కేందుకు నిర్మితమైన కొన్ని మెట్లు ఛిద్రమయ్యాయి. ఇంట్లో ఉన్న రూ.30 వేల విలువ చేసే ఇన్‌వర్టర్‌తో పాటు నాలుగు ఫ్యానులు, నాలుగు సీసీ కెమేరాలతో పాటు ప్యానల్ బోర్డ్ కాలిపోయి లక్షన్నర వరకు నష్టం వాటిల్లిందని ఇంటి యజమాని జాగర్లమూడి వెంకటరావు తెలిపారు. పిడుగుపాటుకు సమీప ఇళ్లల్లో మూడు ఇన్‌వర్టర్లు, అధిక సంఖ్యలో ఫ్యాన్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు మాడిపోయాయని ప్రజలు తెలిపారు.

ఎమ్మెల్యే ఏలూరి నివాళి

మేదరమెట్ల, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్ ఈఈ జాగర్లమూడి హరేరామకృష్ణ మృతి పట్ల పర్చూరు ఎమ్మె ల్యే ఏలూరి సాంబశివరావు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గురువారం ఆయన పమిడిపాడు చేరుకుని రామకృష్ణ మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. ఈ ఘటన తీవ్ర విచారకరమన్నారు. నిబద్ధత కలిగిన అధికారిని కోల్పోవడం బాధాకరమని తెలిపారు. బుధవారం చిన్నగంజాంలో జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో సైతం ఈఈ పాల్గొన్నారని పేర్కొన్నారు.

రేపు వాలీబాల్ బాల, బాలికల జట్లు ఎంపిక

ఒంగోలు కార్పొరేషన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన అండర్‌-17 బాల, బాలికల వాలీబాల్ ఉమ్మడి జిల్లా జట్లు ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ ఇన్‌చార్జి సెక్రటరీ ఎండీ.హజీరాబేగం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9గంటలకు త్రోవగుంట హైస్కూలులో నిర్వహించే ఎంపిక పోటీలకు క్రీడాకారులు హాజరుకావాలని, ఆయా ప్రభుత్వ పాఠశాలల వ్యాయామోపాధ్యాయులు ఫారం-బితో వారిని పంపించాలని ఆమె కోరారు.

25 వరకు గడువు పెంపు

ఒంగోలు విద్య, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఏపీ ఓపెన్‌స్కూలు సొసైటీలో 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్ కోర్సుల్లో ఎటువంటి అపరాధ రుసుం లేకుండా అడ్మిషన్ల గడువును ప్రభుత్వం ఈనెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ శివకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.200 అపరాధ రుసుంతో ఈనెల 28నుంచి 29 వరకు, రూ.1000 రుసుంతో ఈనెల 30,31 తేదీల వరకు అడ్మిషన్లకు అవకాశం ఇచ్చారన్నారు.

వైసీపీకి.. పచ్చ'ధనం'

జగన్ సభలకు మొక్కల పేరిట దోపిడీ

చెట్లు కొట్టినా.. మొక్కలు కొన్నా కాసులే కాసులు

వైసీపీ నేతలు, మున్సిపల్ సిబ్బంది కుమ్మక్కు

పట్టణాల సుందరీకరణ మొక్కలూ అమ్మకాలు

కూటమి ప్రభుత్వంలోనూ మున్సిపాల్టీల్లో అక్రమాలు

పట్టణ పార్కుల్లో నాటాల్సిన మొక్కలు కూడా మాయం

(5వ పేజీ తరువాయి)

పచ్చని మొక్కలను భారీగా కొనుగోలు చేయించి కార్యక్రమాల ప్రాంగణాలను అలంకరింపచేసేవారు. ఈ వ్యవహారాల్లో వైసీపీ నేతలు, అధికారులు కలిసి రూ.కోట్ల నిధులు దోచేశారన్న విమర్శలు ఉన్నాయి.

కొన్నారు.. కొట్టేశారు

ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి హోదాలో జగన్ తెనాలి వచ్చినప్పుడు రెండు గంటల కార్యక్రమానికి రూ.3.8 లక్షల విలువైన మొక్కలను మున్సిపాలిటీ కొనుగోలు చేసింది. కార్యక్రమం తర్వాత వాటిని పట్టణంలోని పార్కుల్లో నాటలేదు. 80 శాతం మొక్కలు దగ్గర్లోని నర్సరీలకు అమ్మేశారు. రూ.3.8 లక్షలకు బిల్ చేయించి నేతలు జేబులో వేసుకున్నారు. అంటే కొన్నా, అమ్మినా డబ్బే. కొనడానికి రూ.3.8 లక్షలు ఖర్చయితే, అమ్మిన మొక్కల తాలూకు రూ.2.4 లక్షల వరకు అదనపు ఆదాయం వచ్చినట్లు సమాచారం.

ఇది ఒక్క తెనాలిలోనే కాదు. పొన్నూరు, రేపల్లె, బాపట్ల, గుంటూరు కార్పొరేషన్, ఒకటి కాదన్నట్లు అన్ని చోట్లా దోపిడీ తంతే. అయితే మంగళగిరి, తాడేపల్లి మున్సిపాలిటీల్లో ఈ దోపిడీకి లెక్కేలేదనేది అధికారుల మాటే. కొన్నట్లు బిల్లులు చూపినా తర్వాత మొక్కలు చూపాలని, అమ్మేస్తే ఎలాగని మున్సిపల్ సిబ్బంది నిలదీసినా పట్టించుకోకుండా వైసీపీ నేతలే కొందరు అమ్మేసుకున్నారని చెబుతున్నారు. తెనాలి, పొన్నూరు వంటి మరికొన్ని మున్సిపాలిటీల్లో పార్కుల నిర్వహణ చూసే ఉద్యాన విభాగంలో పనిచేసే సూపర్వైజర్‌లు, ఇతర సిబ్బంది అమ్ముకున్న పరిస్థితీ ఉంది.

సుందరీకరణలో చేతివాటం..

పట్టణ, నగర ప్రజలకు కాస్తంత ఆహ్లాదాన్ని పంచేది, యాంత్రిక జీవనంలో జనం సేద తీరేది పార్కుల్లోనే. అలాంటి పార్కుల అభివృద్ధి, పచ్చదనం కోసం ప్రభుత్వం భారీగా వివిధ విభాగాల నుంచి మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేస్తోంది. పట్టణ సుందరీకరణ పేరుతో డివైడర్లపై, పార్కుల్లో మొక్కలు నాటేందుకు ఖరీదైన మొక్కలను కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల తెనాలి-విజయవాడ నాలుగు లైన్ల రహదారి మధ్య డివైడర్‌పై మొక్కలు నాటేందుకు రూ.25 లక్షలను మంజూరు చేసే అంశాన్ని కౌన్సిల్ ఆమోదించింది. దీనికి సంబంధించి మొక్కలను కొనుగోలు చేసి రెండు లారీల్లో తెచ్చారు. వాటిలో కొన్నిటిని మాత్రమే పెట్టారు. మిగిలినవాటిలో కొన్నిటిని వాటర్‌వర్క్స్ ప్రదేశంలో పెట్టారు. వీటిలో చేతివాటం ఎంతనేది లెక్కలు చూడాల్సిందే.

ఇదే తరహాలో మరికొన్ని మున్సిపాలిటీల్లో పార్కుల అభివృద్ధి, పట్టణ సుందరీకరణ నిధులు అక్రమార్కుల జేబుల్లోకి వెళుతున్నాయి. తాడేపల్లి, మంగళగిరి మున్సిపాలిటీల్లో సుందరీకరణ పేరుతో గత వైసీపీ సర్కారు ఉన్నప్పుడు రూ.68 లక్షలు కేటాయించి, వాటిలో ఎన్ని మొక్కలు తెచ్చారో! ఎన్ని నాటారో కూడా లెక్కలేదు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా తెనాలి వంటి కొన్ని మున్సిపాలిటీల్లో ఇంకా వైసీపీకి చెందిన కిందిస్థాయి నాయకులే మున్సిపల్ పనుల్లో, మొక్కల కాంట్రాక్ట్‌ల్లో చక్రం తిప్పుతూ నిధులు దోచేస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

పనితీరు మార్చుకోకపోతే చర్యలు

● మంత్రి స్వామి హెచ్చరిక

● జీజీహెచ్‌లో సూపరింటెండెంట్, ఆర్‌ఎంవోపై సీరియస్

ఒంగోలు, కార్పొరేషన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : జీజీహెచ్‌లో వైద్యాధికారుల పనితీరుపై మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి సీరియస్ అయ్యారు. గురువారం కలెక్టర్ తమీమ్ అన్సారీయా, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌లతో కలిసి జీజీహెచ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గాదేవి హాజరుకాకపోవడంతో మంత్రి మండిపడ్డారు. ఆ సమయంలో వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో ఉన్నందున తాను రాలేకపోయానని తెలిపారు. అయితే ఆ విషయం తనకు చెప్పి అధికారుల అనుమతి తీసుకోవాలి కదా అని ప్రశ్నించారు. అయితే వీసీల పేరుతో మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యేలు వచ్చినా రాకపోవడంతో నిర్లక్ష్యం తెలుస్తుందని సీరియస్ అయ్యారు. జిల్లా అధికారులు, మంత్రి వస్తేనే పట్టించుకోకుంటే ఇక సామాన్య రోగులకు ఏ విధమైన సేవలు ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదన్నారు. అదేవిధంగా గైనిక్‌వార్డులో దుర్వాసన కొడుతూ అస్తవ్యస్తంగా ఉండటం, ఫ్యానులు పనిచేయకపోవడంపై ఆర్ఎంవో డాక్టర్ చెంచయ్యపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణులు, బాలింతలు ఉండే వార్డులో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. ఇదే సమయంలో నర్సింగ్ సూపరింటెండెంట్ సంపూర్ణమ్మ పనితీరుపైనా మంత్రి స్వామి అసహనం వ్యక్తం చేశారు. బాలింతల వార్డులో కనీస సౌకర్యాలు, పరిశుభ్రత పాటించకపోవడం మీ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని, పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని సూపరింటెండెంట్, ఆర్‌ఎంవో, నర్సింగ్ సూపరింటెండెంట్‌లను ఆయన హెచ్చరించారు.

సీసీ కెమెరాలు.. నేర నియంత్రణ అస్త్రాలు

- లేని చోట అపరాధ పరిశోధనలో లోపాలు
- అవసరమైన చోట ఏర్పాటు తప్పనిసరి

చీరాల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారుతోంది. అపరాధ పరిశోధనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతోంది. ఆక్రమంలో ఇచ్ఛాపురం నుంచి తడ వరకు రాష్ట్రంలో ఎక్కడైనాసరే నేరం జరిగినా వెంటనే తెలిసే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సీసీ కెమెరాలు డీజీపీ కార్యాలయానికి అనుసంధానం చేస్తారు. ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరం జరిగినా నేరస్థులు ఎక్కడో ఒక చోట సీసీలకే చిక్కుతారు. దీంతో అపరాధ పరిశోధన వేగవంతం అవుతుంది. ఈ క్రమంలో చీరాల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 195 ప్రాంతాల్లో 540 సీసీ కెమెరాలు ప్రస్తుతం ఉన్నాయి. మరో 50 ప్రాంతాలను గుర్తించి అదనంగా సీసీ కెమెరాలు ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నారు. అదే విధంగా చీరాల టూటౌన్, రూరల్ సర్కిల్ పరిధిలో కూడా సీసీ కెమెరాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసే విధంగా ఉన్నతాధికారులు తగిన మార్గదర్శకాలు ఇచ్చారు. ఇప్పటికి ఉన్న సీసీ కెమెరాలతో పాటు అదనంగా ఏఏ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలో గుర్తిస్తున్నారు. తరువాత పూర్తి స్థాయిలో అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారు. దీంతో నేరనియంత్రణకు, నేరంకు పాల్పడిన వారిని వెంటనే పట్టుకునేందుకు మార్గం సుగమం అవుతుందని పోలీస్‌శాఖ భావిస్తోంది.


మార్కెట్ సెంటర్లోని సీసీ కెమెరాలు

ఉన్న చోట సత్ఫలితాలు

నేరాలు జరిగిన ప్రదేశంలో అపరాధ పరిశోధనకు పోలీసులకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి. పట్టణంలో గతంలో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గడియార స్తంభానికి కూతవేటు దూరంలో జరిగిన దొంగతనం కేసులో సీసీ కెమారాలలో రికార్డయిన నిందితుని చిత్రాలు ఆధారంగా త్వరితగతిన పట్టుకున్నారు. చోరీ సొత్తును రికవరీ చేశారు. టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాడరేవు జంక్షన్ వద్ద జరిగిన ఓ రోడ్డు యాక్సిడెంట్‌కు సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా నిందితుడు దొరికాడు. రూరల్ పరిధిలో చీరాల మండలం ఈపురుపాలెంలో జరిగిన ఓ వృద్ధురాలి హ్యతకు సంబంధించి సీసీ కెమెరాలు ఆ ప్రాంతంలో లేకపోవటంతో విచారణ మందకొడిగా సాగింది. ఇటీవల చీరాల కారంచేడుగేటు సెంటర్ ప్రాంతంలో జరిగిన ఏ వృద్ధురాలి హత్యకు సంబంధించి నిందితులను పట్టుకునేందుకు వారు ఉపయోగించిన కారు సీసీ టీవీలకు చిక్కడంతో నిందితులను పట్టుకుని కేసును వేగవంతంగా ఛేదించారు. తాజాగా వేటపాలెం మండలం పాపాయిపాలెంకు చెందిన పులి శ్రీనివాసరావు అలియాస్ బాతుల శ్రీను చీరాల మండలం వాడరేవు రోడ్డులో నగరవనం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న వాడరేవు, పిడుగురాళ్ల జాతీయ రహదారికి సంబంధించి నిర్మిస్తున్న కల్వర్టులో పడి చనిపోయి ఉండగా గమనించినవారు పోలీసులకు సమాచారం అందించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ప్రాథమికంగా పోలీసులు ఆ ఘటన యాక్సిడెంట్‌గా నిర్ధారించారు. అయితే అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. కుటుంబ సభ్యులు, గ్రావస్థులు, ఇతరులు ఆ ఘటనకు సంబంధించి భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు లేకపోవడం, ఉన్న కెమెరా సరైన రీతిలో ఉండకపోవడంతో పోలీస్ దార్యప్తునకు సరైన ఆధారం దొరకడం లేదని పోలీసు వర్గాలు చెప్తున్నట్లు సమాచారం. ఆ ప్రాంతానికి సమీపంలో ఓ రెస్టారెంట్ ఉంది. సమీపంలో నగరవనం ఉంది. వీటిలో ఏ ఒక్క చోట సీసీఏ కెమెరా ఉన్నా పోలీస్ విచారణకు ఆధారం దొరికేది. మొత్తమ్మీద సీసీ కెమరాలు, నేర నియంత్రణ అస్త్రాలు అనడంలో ఎలాంటి సందేహం లేదు.



సభ్యత్వ నమోదులో సమష్టిగా పనిచేద్దాం

ఎమ్మెల్యే కొండయ్య పిలుపు

కొత్తపేట(చీరాల), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సంబంధీకులు క్రియాశీలకంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య చెప్పారు. టీడీపీ కార్యాలయంలో గురువారం నియోజవర్గ పరిధిలో క్లస్టర్లు, బూత్ ఇన్‌చార్జులు, రాష్ట్ర, జిల్లా, పట్టణ, మండల స్థాయి బాధ్యులతో సభ్యత్వ నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. కొండయ్య మాట్లాడుతూ సభ్యత్వ నమోదుకు సంబంధించి అధిష్ఠానం సూచించిన విధంగా క్షేత్ర స్థాయిలో బాధ్యులు పనిచేయాలన్నారు. మిగిలిన శ్రేణులందరూ వారికి సహకరించాలన్నారు. సందేహాలను నివృత్తి చేశారు. సత్ఫలితాలు తీసుకొచ్చి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చేందుకు సమిష్టిగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, బాధ్యులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య



8 మందికి సీఎం సహాయం చెక్కుల అందజేత

అద్దంకి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : నియోకవర్గంలో అనారో గ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్సలు చేయించుకున్న 8 మందికి రూ.9,15,344 చెక్కులను మంత్రి రవికుమార్ గురువారం అందజేశారు. పట్టణానికి చెందిన సురేష్‌కు రూ.6,05,000, కొమ్మినేనివారిపాలెంకు చెందిన మక్కెన నికితకు రూ.90వేలు, నాగులపాడుకు చెందిన కరి వెంకటేశ్వర్లుకు రూ.27,493, కోటపాడుకు చెందిన తలకండపాటి అంనంతలక్ష్మికి రూ.20,800, బొడ్డువానిపాలెంకు చెందిన సిద్దంశెట్టి నాగరాజకుమారికి రూ.35,655, కొరిశపాడుకు చెందిన కాటూరి సాయికి రూ.20వేలు, పంగులూరుకు చెందిన పి.శాంతమ్మకు రూ.80,597 చెక్కులను అందజేశారు.

మద్యం దుకాణం వద్దని ఆందోళన

వేటపాలెం (చీరాల), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మద్యం దుకాణం వద్దని స్థానికులు గురువారం ఆందోళనకు దిగారు. వేటపాలెం నుంచి జాతీయ రహదారి వైపు వెళ్లే దారిలో పెదబజారు సెంటర్‌లోని ముస్లిం లోకాలటీ వద్ద కొందరు మద్యం దుకాణం ఏర్పాటును వద్దంటూ నిరసన తెలిపారు. సమాచారం అందుకున్న రూరల్ సీఐ శేషగిరావు, పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. అప్పటి వరకు అక్కడ మద్యం దుకాణాన్ని నిర్వహించరని సీఐ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఇదే విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే కొండయ్య దృష్టికి తీసుకువెళ్లారు.


ఆందోళనతో స్తంభించిన ట్రాఫిక్

చీరాలటౌన్ : ఇళ్ల మధ్యలో స్కూల్ వెంబడి మద్యం షాపు వద్దంటూ చీరాల మునిసిపల్ పరిధిలోని గంజిపాలెంలో ప్రజలు ఆందోళనకు దిగారు. ఎక్సైజ్ శాఖ నిర్వహించిన లాటరీలో షాపును దక్కించుకున్న నిర్వాహకులు ఆ రోడ్డులో దుకాణాన్ని ప్రారంభించారు. దీంతో స్థానికులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. అయితే సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వారికి సర్ది చెప్పారు. సమస్యలు ఉంటే రాత పూర్వకంగా వివరించాలని సూచించారు. దీంతో సమస్య తాత్కాలికంగా వాయిదా పడింది. ఈక్రమంలో చాలాసేపు ట్రాఫిక్ స్తంభించింది.

నేడు అంబడిపూడికి మంత్రి రవికుమార్

బల్లికురవ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అంబడిపూడిలో శుక్రవారం ఉదయం 8 గంటలకు జరిగే పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొననున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు

ఇంకొల్లు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు సబ్‌స్టేషన్‌లో 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌లు 10 ఇంటిని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించామని విద్యుత్ శాఖ డీఈ థామస్ తెలిపారు. శీతల గిడ్డంగులు, ఆటోనగర్‌లో వ్యవసాయ పరికరాలు తయారు చేసే వర్క్‌షాపులు ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉండడంతో విద్యుత్ వాడకం పెరిగిందన్నారు. ఈ క్రమంలో లోవోల్టేజీ సమస్య తలెత్తుతుందని డీఈ తెలిపారు. సమస్యను పరిష్కరించేందకు కొత్తగా 10 ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని అనుమతులు రగానే పనులు చేపడతామన్నారు. మండలంలోని కొణికిలో మరో సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఆగిన చేపల దొంగల వేట

ఇంకొల్లు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దుద్దుకూరులో పగలు సైతం దేవదాయ శాఖకు చెందిన ఊరచెరువులో చేపలు పట్టుకొని అమ్ముకుంటున్నట్లు గురువారం ఆంధ్రజ్యోతిలో చేపల దొంగల పంట పండింది అనే కథనం ప్రచురితమైంది. దీంతో అక్రమంగా చేపల వేటకు పాల్పడుతున్న వారు అప్రమత్తమయ్యారు. రెండు రోజులుగా గ్రామంలో చేపల వేటతో హల్‌చల్ చేసిన వారు గురువారం కనిపించలేదు. బుధవారం వరకు 4 కేజీల నుంచి 10 కేజీల బరువున్న చేపలను అమ్మి వేలకువేలు సొమ్ము చేసుకున్నారు.

శింగరకొండలో లక్ష తమలపాకుల పూజ

అద్దంకి, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా గురువారం లక్ష తమలపాకుల పూజ నిర్వహించారు. నిత్య పూజల అనంతరం వేదపండితులు, అర్చకులు 11 ఆవృత్తములుగా లక్ష తమలపాకుల పూజను నిర్వహించారు. ఉభయదాతలుగా గుంటూరుకు చెందిన న్యూమార్నింగ్ స్టార్ ట్రావెల్స్ అధినేత పొనకాల శ్రీనివాసరావు, యశోద దంపతులు పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో ప్రసన్నాంజనేయ స్వామి

22 నుంచి రెవెన్యూ సదస్సులు

బల్లికురవ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : గతంలో పలు గ్రామాలలో జరిగిన రీ-సర్వే లోపాలను సరి చేసేందుకు 22 నుంచి రెవెన్యూ గ్రామ సదస్సులను నిర్వహిస్తుందని తహసీల్దార్ కే రవికుమార్ తెలిపారు. రీసర్వేలో ఏవైనా ఇబ్బందులు ఉన్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.






బూదవాడలో దెబ్బతిన్న మినుమును పరిశీలిస్తున్న ఏవో

వర్షాలకు దెబ్బతిన్న మినుము

పంగులూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఐదు రోజులుగా విస్తారంగా కురిసిన వర్షాలకు కోతదశలో ఉన్న మినుము పంటకు నష్టం ఉంటుందని వ్యవసాయాధికారి డి.సుబ్బారెడ్డి అన్నారు. బూదవాడలో వర్షానికి దెబ్బతిని మొలక వచ్చిన మినుము పైరును ఏవో సుబ్బారెడ్డి గురువారం రైతలతో కలసి పరిశీలించారు. మండలంలో 3458 ఎకరాల విస్తీర్ణంలో మినుము సాగు చేసినట్లు ఏవో తెలిపారు. వర్షాలతో మొలకను గుర్తించినట్లు చెప్పారు. సాగులో ఉన్న మినుము పైరు సుమారు 2వేల ఎకరాలు కోతదశకు చేరినట్లు తెలిపారు.

రెండు వాహనాలు ఢీ తప్పిన ప్రమాదం

మార్టూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటన గురువారం వేకువజామున ఒంగోలు వైపు వెళ్లే రోడ్‌లో రాజుపాలెం కూడలి సమీపంలో జరిగింది. ఈ ప్రమాదంలో రెండు వాహనాలకు చెందిన డ్రైవర్లు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. రాంచీ నుంచి బెంగళూరు వెళుతున్న మినీ వ్యాను మార్టూరు వైపు వస్తుండగా, మార్టూరు వైపు నుంచి రాంగ్ రూట్‌లో రెస్ట్ ఏరియాకు వెళుతున్న టాటా మ్యాజిక్ వాహనం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు లారీల డ్రైవర్లు క్షేమంగా బయటపడగా, వారిద్దరి వాహనాలు ముందు భాగాలు దెబ్బతిన్నాయి. ఈ విషయం తెలియగానే హైవే మొబైల్ వాహనం ఘటనా స్థలానికి వచ్చి, వాహనాలను రోడ్డు నుంచి పక్కకు తీసి, ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా చేశారు.

రోటరీ భవనానికి స్థలం మంజూరు చేయాలని వినతి

మార్టూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : రోటరీ భవన నిర్మాణానికి మార్టూరులో స్థలం కేటాయించాలని గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో రోటరీ సభ్యులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును కోరారు. ఈ సందర్భంగా మార్టూరు రోటరీ క్లబ్ వారు చేసిన సేవా కార్యక్రమాలను సభ్యులు ఎమ్మెల్యేకు వివరించారు. ఇటీవల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జాష్టి వెంకటమోహనరావు, చెరుకూరి అంజిబాబు, మాదాల సాంబశివరావు, శానంపూడి లక్ష్మయ్య, కొత్రపాటి కాజారావు, చెరుకూరి నాగేశ్వరరావు, కళ్లేపల్లి శ్రీనివాసరాజు, సాయి శ్రీనివాసరావు, షేక్ కాజాహుస్సేన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఏలూరిని నూతనంగా బాధ్యతలు చేట్టిన ఎంపీడీవో జి.శ్రీనివాసరావు ఇసుకదర్శి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఆయన వెంట మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

విద్యుత్ ప్రమాదాలకు దూరంగా ఉండండి

చీరాలటౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : జోరుగా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో ప్రజలు, వినియోగదారులు విద్యుత్ ప్రమాదాలకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు. తడిసిన విద్యుత్ స్తంభాలు, మోటార్లు, తెగిన విద్యుత్ తీగలను తాకవద్దని తెలిపారు. అలాగే విద్యుత్ పోల్స్ వద్ద తేమగా ఉన్న ప్రాంతాల్లో సెల్‌ఫోన్‌లు సైతం వినియోగించరాదన్నారు. ప్రమాదాలు గుర్తించినట్లయితే స్థానికంగా ఉన్న అధికారులకు సమాచారాన్ని అందించాలని కోరారు.









ప్రకృతి సోయగం!

- కోనలో కనువిందు చేస్తున్న జలపాతం

చుట్టూ ఎత్తయిన కొండలు... పచ్చని చెట్లు... పక్షుల కిలకిలరావాలు.. వన్యప్రాణుల సందడి... బండరాళ్లను చీల్చుకుంటూ పాలవెల్లువలా దుముకుతున్న జలపాతం ప్రకృతి ప్రియులను ఆహ్లాదపరుస్తోంది. వాయుగుండం ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వెలుగొండ తడిసి ముద్దయ్యింది. కొండకోనల్లోనుంచి వస్తున్న నీరు పెంచలకోన అభయారణ్యంలోని ఎత్తయిన బండరాళ్ల నుంచి కిందకు జాలువారుతోంది. ఈ సుందర దృశ్యాన్ని పెంచలస్వామి దర్శనం కోసం వచ్చిన భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన సందర్శకులు కూడా తమ కెమెరా, మొబైల్ ఫోన్లలో ఈ సుందర దృశ్యాలను బంధించి సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసుకుంటున్నారు.

- రాపూరు (ఆంధ్రజ్యోతి)






భూమిలో ఏమిటా శబ్దం!

వర్షాలు తగ్గడంతో తాను వేసిన మినుము పంట ఏమైందని వెళ్లిన రైతుకు భూమిలో వస్తున్న శబ్దం భయాందోళనకు గురి చేసింది. ఓ రంధ్రంలోనుంచి గ్యాస్ లీకయినట్టు శబ్దం రావడంతో అగ్గిపుల్ల వెలిగించి చూశాడు. మంటలు రాలేదు. మరి ఆ శబ్దం ఎందుకు వస్తోందని సదరు రైతుతోపాటు చుట్టుపక్కల రైతులను కలవరపాటుకు గురిచేసింది.

- ఆ వివరాలు - 6లో..



రైల్వే రికార్డుల వెలుగొండ!

పచ్చని సొయగాల కొండ.. వెలుగొండ భారత రైల్వేలో రికార్డులకెక్కింది. వెంకటాచలం-ఓబులవారిపల్లె మధ్య ఉన్న రైల్వేలైన్ వెలుగొండ అడవిలో నుంచి సాగుతుంది. 6.6 కి.మీ మధ్య అడవిలో వేసిన సొరంగం ఒక రికార్డు అయితే, అసలు గేటులేని రైల్వే మార్గంగా కూడా రికార్డుకెక్కింది. అదెలాగో ఈ కథనం చదవండి..

- ఆ వివరాలు - 6లో..



మద్యం దుకాణం వద్దే వద్దు!

జీవితాలను గుల్ల చేస్తున్న మద్యం తమ ప్రాంతంలో వద్దేవద్దంటూ పొదలకూరులో నారీలోకి ఆందోళనబాటపట్టింది. పట్టణంలోని రాంనగర్ గేట్ సెంటర్‌లో బైఠాయించి ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్థానికులు అల్లూరు రమణయ్య, సత్యం, భాగ్యలక్ష్మి తదితరులు మాట్లాడుతూ మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేసే ప్రాంతానికి అతి సమీపంలోనే బడి, గుడి ఉందని గుర్తు చేశారు. నివాస గృహాల మధ్య దుకాణాన్ని ఏర్పాటు చేస్తే ఊరుకోబోమని, తొలగించే వరకు ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. నరసయ్య, చాట్ల పుల్లయ్య, వేమయ్య, మహేష్, కిషోర్ పాల్గొన్నారు.

- పొదలకూరు (ఆంధ్రజ్యోతి)

రిజిస్ట్రేషన్లకు బ్రేక్!

జారీ కాని ఈసీలు..

- అర్ధంతరంగా 1.0 సాఫ్ట్‌వేర్ రద్దు
- ఈనెల 4వ తేదీ నుంచి ఇబ్బందులు
- కాళ్లరిగేలా తిరుగుతున్న ప్రజలు





నెల్లూరు (హరనాథపురం), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : అమలులో ఉన్న 0.1 సాఫ్ట్‌వేర్‌ను అర్ధంతరంగా రద్దు చేయటంతో ఈసీ (ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్)ల జారీకి తీవ్ర విఘాతం కలుగుతోంది. ఈ సాఫ్ట్‌వేర్ రద్దు వల్ల వచ్చే ఇబ్బందులను ముందుగా గుర్తించి పరిష్కార మార్గం చూపకుండానే అర్ధంతరంగా 1.0ను ఎత్తేయడంతో ఈసీల జారీతోపాటు రిజిస్ట్రేషన్ల ప్రక్రియకూ విఘాతం కలిగింది. రిజిస్ట్రేషన్ శాఖలో దస్తావేజుల రిజిస్ట్రేషన్లు, ఈసీల జారీ, స్టాంపుల జారీకి సంబంధించి 1.0, 2.0 సాఫ్ట్‌వేర్‌లు అమలులో ఉన్నాయి. వైసీపీ హయాంలో ప్రవేశపెట్టిన కార్డుప్రైమ్ 2.0 సాఫ్ట్‌వేర్ పాత విధానం కంటే మెరుగ్గా ఉంటుందని ప్రజలు భావించారు. కానీ 1.0 లో సాఫీగా సాగిపోయిన రిజిస్ట్రేషన్ విధానానికి తీవ్ర అడ్డంకులు ఏర్పడ్డాయి. రిజిస్ట్రేషన్లు అంటేనే జనం బెంబేలెత్తి పోయారు. ఉదయం 10 గంటలకు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళితే తిరిగి ఇంటికి ఎప్పుడు చేరతారో తెలియని పరిస్థితి నెలకొని ఉంది. అమ్మకందారు, కానుగోలుదారులు, సాక్షులు గంటల తరబడి వేచి ఉండలేక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక సర్వర్లు కూడా ప్రతిరోజూ మొరాయించాయి. 2.0 సాఫ్ట్‌వేరుకు తోడుగా 1.0 సాఫ్ట్‌వేర్ ఉండటంతో కొంత సమస్య తీరింది. తాజాగా 1.0ను రద్దు చేయటంతో సమస్య మళ్లీ మొదటకొచ్చింది.

- ఈసీలు లేకపోతే...

దస్తావేజుల రిజిస్ట్రేషన్లకు, ఈసీలు ఎంతో ముఖ్యం. వీటి ఆధారంగానే రిజిస్ట్రేషన్లు చేయించుకుంటారు. గత 13 రోజుల నుంచి దస్తావేజుల రిజిస్ట్రేషన్లతోపాటు ఈసీల జారీ ఆగిపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆస్తి వివరాలు సంపూర్ణంగా తెలుసుకోవడానికి ఈసీలు ఎంతో ముఖ్యం. అలాంటి ఈసీల జారీకి కూడా 1.0 నుంచి 2.0 సాఫ్ట్‌వేర్‌ను వినియోగించటంతో సమస్యలు తలెత్తాయి. 1.0 పద్ధతిలోని ఫార్మాట్‌లో డాక్యుమెంటు నెంబరు పేర్కొనగానే ఈసీలు వెంటనే వచ్చేవి. 2.0 సాఫ్ట్‌వేర్‌కు మార్పు చేయటంతో సమస్య తలెత్తింది.

- స్టాంపుల జారీకి ఇబ్బందులు

నాన్‌జ్యుడీషియల్ స్టాంపులు, కోర్టు ఫీజు స్టాంపుల జారీకి 1.0 సాఫ్ట్‌వేర్ రద్దు వల్ల తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయి. ఈ స్టాంపులు విక్రయించేటప్పుడు కొనుగోలుదారు వివరాలు కంప్యూటర్లలో నమోదు చేయాలి. వీటి వివరాలు నమోదుకు 1.0 సాఫ్ట్‌వేర్ లేకపోవటంతో వాటి అమ్మకాలు కూడా ఆగిపోయాయి.

- రిజిస్ట్రేషన్ ఆదాయానికి గండి

జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇప్పుడిప్పుడే పుంచుకుంటోంది. అయితే, ఈ నెల 4వ తేదీ నుంచి సక్రమంగా రిజిస్ట్రేషన్లు జరగక పోవటంతో స్టాంపులు-రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయానికి గండి పడుతోంది. ఈసీల కోసం జనాలు మాత్రం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఎప్పటికి ఈసీలు సక్రమంగా జారీ అవుతాయో, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సక్రమంగా జరుగుతాయో చెప్పలేని పరిస్థితి నెలకొని వుంది.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



ఈసీల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాము. సమస్యను పరిష్కరించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఈసీలు, స్టాంపులు వచ్చేలా చూస్తున్నాం.

- హరివర్మ, జిల్లా రిజిస్ట్రార్

ఏపీ టెట్ ఆన్సర్ కీ విడుదల

నెల్లూరు (విద్య), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఏపీ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు సంబంధించిన ప్రాథమిక కీ విడుదలైంది. ఈ నెల 3 నుంచి 14వ తేదీ వరకు జరిగిన అన్ని పరీక్షల ప్రశ్నపత్రాలు, ప్రిలిమినరీ కీ లను పాఠశాల విద్యా శాఖ వెబ్‌సైట్ aptet.apcfss.inలో పొందుపరిచారు. తేదీలు, సబ్జెక్టుల వారీగా ఆన్సర్ కీ చెక్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. పేపర్ 1 ఏ, పేపర్ 1 బీ పరీక్ష ప్రిలిమినరీ కీలపై అభ్యంతరాలను ఈ నెల 18వ తేదీలోపు ఆన్‌లైన్‌లో తెలియచేయాలి. మిగిలిన ప్రశ్నపత్రాల కీలను పరీక్షలు పూర్తయిన వెంటనే విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ పద్ధతిలో నిర్వహించే ఈ పరీక్షలు ఈ నెల 21వ తేదీ వరకు జరగనున్నాయి. అనంతరం 27న ఫైనల్ కీ విడుదల చేసి నవంబరు 2న ఫలితాలను ప్రకటించనున్నారు. కాగా, గురువారం జరిగిన పరీక్షకు జిల్లావ్యాప్తంగా 218 మంది అభ్యర్థులు హాజరవగా, 42 మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలను జిల్లా అబ్జర్వర్, రాష్ట్ర ఓపెన్‌స్కూల్ డైరెక్టర్ కె.నాగేశ్వరరావు, డీఈఓ రామారావు, విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించారు.

ఇసుక టెండర్లలో గందరగోళం

- ఇష్టానుసారంగా బిడ్‌లు వేసిన కాంట్రాక్టర్లు
- నివ్వెరపోయిన కలెక్టర్, అధికారులు
- చివరకు లక్కీడిప్ ద్వారా కాంట్రాక్టర్ల ఎంపిక

నెల్లూరు (వెంకటేశ్వరపురం), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని నాలుగురు రీచ్‌ల నుంచి స్టాక్ పాయింట్లకు ఇసుకను చేరవేసేందుకు పిలిచిన టెండర్ల వ్యవహారం గందరగోళానికి దారితీశాయి. ఇరువురు, పల్లిపాడు, మినగల్లు, పీకేపాడు రీచ్‌ల నుంచి స్టాక్ పాయింట్‌కు ఇసుకను చేర్చేందుకు మైనింగ్ శాఖ కాంట్రాక్టర్ల నుంచి టెండర్లు ఆహ్వానించింది. టన్నుకు రూ.90, కూలీలు తదితర ఖర్చులతో కలిపి రూ.115 వరకు రవాణా ఖర్చు అవుతుందని ఒక అంచనా వేశారు. ఈ మేరకు టెండర్లు ఆహ్వానించగా, నాలుగు రీచ్‌లకు కలిపి 43 మంది టెండర్లు దాఖలు చేశారు. వీటిని గురువారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాలులో కలెక్టర్ ఆనంద్, జేసీ కార్తీక్ ఇతర శాఖల అధికారుల సమక్షంలో బిడ్‌లను తెరిచి చూడగా చిత్ర విచిత్రాలు కనిపించాయి. కొందరు రూ.36లకే కోడ్ చేస్తే, మరికొందరు రూ.124.90లకు వేశారు. వీటిని చూసిన కలెక్టర్ ఇంత తక్కువకు బిడ్ వేస్తే ఇసుక పక్కదారి పడుతుందని గ్రహించారు. గందరగోళంగా ఉన్న ఈ టెండర్ల ప్రక్రియను రద్దు చేశారు. టెండర్‌దారులతో మాట్లాడి లక్కీడిప్ ద్వారా రీచ్‌లను అప్పగించేందుకు సిద్ధమయ్యారు. ఆ మేరకు నాలుగు రీచ్‌ల పరిధిలో నలుగురు కాంట్రాక్టర్లకు లక్కీడిప్ ద్వారా అప్పగించారు. వీరు ప్రభుత్వం అంచనా వేసిన రూ.115 ధరకు రీచ్ నుంచి స్టాక్ పాయింట్‌కు ఇసుకను రవాణా చేయాల్సి ఉంటుంది. శుక్రవారం నుంచే ఇసుక తరలింపు ప్రారంభించాలని కాంట్రాక్టర్లను కలెక్టర్ ఆదేశించారు.



టెండర్‌దారులతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ, కలెక్టర్

- 21నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి

టెండర్ల ప్రక్రియను పరిశీలించిన రాష్ట్ర మంత్రి నారాయణ మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ నాటికి జిల్లాలో పూర్తిస్థాయిలో ఇసుకను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. ఈ టెండర్ల ప్రక్రియలో ఎస్పీ కృష్ణకాంత్, కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గండం.. గడిచింది!

- తీరం దాటిన వాయుగుండం
- తగ్గిన వర్షాలు.. ఊపిరి పీల్చుకున్న ప్రజలు
- నష్టాల అంచనాలో అధికార యంత్రాంగం
- 675 హెక్టార్లలో నీట మునిగిన పంటలు
- 88 కి.మీ పొడవున దెబ్బతిన్న రోడ్లు

నెల్లూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మూడు రోజులపాటు జిల్లాను వణికించిన భారీ వర్షాలు గురువారం తగ్గుముఖం పట్టాయి. అల్పపీడనం కాస్తా తీవ్ర అల్పపీడనంగా మారడం, అది క్రమేణా బలపడి వాయుగుండంగా రూపాంతరం చెందడంతో రోజురోజుకూ వర్షాలు ఎక్కువవుతూ వచ్చాయి. దీంతో వాయుగుండం తీవ్రంగా మారి తుఫాన్‌గా మారుతుందని అంతా భయపడ్డారు. అయితే ఎటు వంటి ప్రమాదం లేకుండా వాయుగుండం క్రమేణా బలహీనపడి గురువారం వేకువజామున తడ వద్ద తీరం దాటింది. ఆ తర్వాత చిన్నపాటి చినుకులు తప్ప భారీ వర్షాలు కురవలేదు. మధ్యాహ్నం తర్వాత ఎండ వచ్చింది. దీంతో అధికార యంత్రాంగంతోపాటు ప్రజలు కూడా ఊపిరిపీల్చుకున్నారు. గురువారం జిల్లాలో సరాసరి 6.3 మి.మీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా పొదలకూరులో 25.6 మి.మీ, కలువాయిలో 17, వింజమూరులో 16.2, అనంతసాగరంలో 14.8, కందుకూరులో 13.6, దుత్తలూరులో 13.6, సైదాపురంలో 13.2, మనుబోలులో 11.6, రాపూరు, కలిగిరి మండలాల్లో 10.6 మి.మీ చొప్పున వర్షం కురిసింది. మొత్తంగా ఈ నెల 14వ తేదీ నుంచి జిల్లాలో సరాసరి 235.5 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు ప్రకటించారు. అందులో అత్యధికంగా జలదంకి మండలంలో 419.2 మి.మీ వర్షం కురవడం గమనార్హం. మూడు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని చెరువులన్నీ దాదాపుగా నిండిపోయాయి. సోమశిల జలాశయానికి కూడా వరద ఉధృతి పెరిగింది. దీంతో డ్యాం నీటిమట్టం 54.44 టీఎంసీలకు పెరిగింది. అదే సమయంలో కండలేరుకు ఆరు వేల క్యూసెక్కులను విడుదల చేస్తుండగా గురువారం ఆ మొత్తాన్ని 8 వేలకు పెంచారు. కాగా నెల్లూరు నగరంలో కూడా పరిస్థితులు చక్కబడు తున్నాయి. రోడ్లు, అండర్ బ్రిడ్జీల వద్ద నిలి చిన నీటిని అధికార యంత్రాం గం బయటకు పంపింది. తల్పగిరి కాలనీ వంటి లోత ట్టు ప్రాంతాల్లో ఇంకా నీరు నిలిచి ఉంది.

- స్వల్ప నష్టాలే!

నెల్లూరు (హరనాథపురం/వ్యవ సాయం) : మూడురోజుల పాటు కురిసిన వర్షాలకు జిల్లాలో స్వల్ప నష్టం వాటిల్లిందని అధి కారులు తాత్కా లిక ప్రాథమిక అంచనా నివేదికను తయారు చేశారు. ఈ వర్షం 13 మండలాలు, ఒక పట్టణం పై ప్రభావం చూపించినట్లు పేర్కొన్నారు. 658.354 హెక్టార్లలో పంట నష్టం జరగ్గా, 17.6 హెక్టార్లలోని ఉద్యాన పంటల్లో నీరు నిలిచినట్లు నివేదికలో పేర్కొన్నారు. దాదాపుగా రూ.4.68 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. అలాగే, 119 ఇళ్లకు నష్టం వాటిల్లగా, జంతునష్టం రూ.1.70 లక్షలకు జరిగినట్లు పేర్కొన్నారు. 19 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయ గా, 1376 మందికి వాటిల్లో పునరావాసం కల్పించారు. 88 కి.మీ పొడవున రోడ్లు దెబ్బతిన్నట్లు నష్టాల నివేదికలో పేర్కొన్నా రు. మున్సిపాలిటీకి సంబంధించి 543 వీధిలైట్లు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. వర్షం పూర్తిస్థాయిలో ఆగాక మరోమారు అధికా రులు నివేదిక తయారు చేయనున్నట్లు సమాచారం.

మర్రిపాడు : రొచ్చురొచ్చుగా చిన్నమాచునూరు ప్రధాన రహదారి





మంచాలపల్లి వద్ద రోడ్డుపై గుంతలు



అనంతసాగరం : కొత్తపల్లిలో నేలకొరిగిన వరిపైరు



సీతారామపురంలో వరిపైరు దుస్థితి



వలేటివారిపాళెం : అంకభూపాలపురం రోడ్డుపై గుంతలు



కావలి : బోగోలు రైల్వే ఎల్‌సీ గేట్‌కు పడమర వైపు దెబ్బతిన్న రోడ్డు



గరుడ వాహనంపై ప్రసన్న వేంకటేశ్వరుడు

గరుడ గమనా గోవిందా..!


బోగోలు మండలంలోని బిలకూట క్షేత్రంలో ప్రసన్న వేంకటేశ్వరస్వామి గురువారం రాత్రి గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆశ్వయుజ పౌర్ణమి సందర్భంగా శ్రీవారికి వైనతేయ వాహనంపై ఆయన ప్రదక్షిణ ఉత్సవం వైభవంగా జరిగింది. బెంగళూరుకు చెందిన పూసపాటి రామానుజ రెడ్డి, సమత దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. గరుడసేవను తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గోవిందనామ స్మరణతో కొండబిట్రగుంట మారుమోగింది.

- బిట్రగుంట(ఆంధ్రజ్యోతి)

రైతు సేవా కేంద్రాల్లో విత్తనాలు.. ఎరువులు సిద్ధం

- 6200 క్వింటాళ్ల వరి విత్తనాలు
- 25590 మెట్రిక్ టన్నుల ఎరువులు

నెల్లూరు(వ్యవసాయం), అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో సిద్ధం చేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి పీ సత్యవాణి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోమశిల జలాశయంలో దాదాపు 53 టీఎంసీల సాగునీరు అందుబాటులో ఉండటంతోపాటు ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు రాయితీ ధరలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. బీపీటీ-5204 రకం వరి విత్తనాలు 900 క్వింటాళ్ళు, కేఎన్‌ఎం-1638 రకం 4500, ఎన్‌ఎల్‌ఆర్-34449 రకం 800 క్వింటాళ్లు అందుబాటులో ఉంచామని తెలిపారు. వీటితోపాటు ఆర్ఎన్ఆర్-15048, ఎన్ఎల్ఆర్-3354 రకాలు కూడా త్వరలో అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన రసాయనిక ఎరువులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాలు, అధీకృత డీలర్ల ద్వారా అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 8012 మెట్రిక్ టన్నుల యూరియా, 2206 మెట్రిక్ టన్నుల డీఏపీ, 1194 మెట్రిక్ టన్నుల ఎంవోపీ, 13814 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 364 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్‌పీ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ నెల 20వతేదీ నాటికి మరో 5500 మెట్రిక్ టన్నుల యూరియా, 1800 మెట్రిక్ టన్నుల డీఏపీ ఎరువులు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని మంచి దిగుబడులు సాధించాలని కోరారు.



సొరంగ మార్గంలో నుంచి బయటకు వస్తున్న గూడ్సు రైలు

రైల్వే సొరంగమార్గం ఉండేది ఈ వెలుగొండలోనే..





రోడ్డు ఉన్న ప్రతిచోటా ఇలా వంతెన నిర్మించారు!

రైల్వే రికార్డుల

వెలుగొండ!

భారత రైల్వే చరిత్రలో గేటులేని తొలి మార్గం.. తొలి ఎలక్ట్రిఫైడ్ రైల్వేలైన్ • దక్షిణ భారత్‌లోనే అతిపెద్ద సొరంగ మార్గం

- వెంకటాచలం-ఓబులవారిపల్లె రైల్వేలైన్
- నిరంతరాయంగా గూడ్స్ రైళ్ల పరుగు
- ప్యాసింజర్ రైళ్లకు పడని గ్రీన్‌సిగ్నల్!
- నెరవేరని మెట్టవాసుల కల

నిలువెత్తు కొండలు.. పచ్చని చెట్లు.. అటవీపూల పరిమళాలు, పక్షుల కిలకిలరావాలు, వన్యప్రాణుల కేరింతలు.. జాలువారే జలపాతాలు వెలుగొండల సొంతం. వీటి మధ్య రోడ్డుమార్గాన రాపూరు-చిట్వేలు ఘాట్‌లో సాగే ప్రయాణం అబ్బో మహాద్భుతంగా ఉంటుంది. అలాంటే అడవి మధ్య రైలులో ప్రయాణం అంటే ఇంకా మజాగా ఉంటుంది కదూ. కూ.. చుక్‌చుక్ అంటూ రైలు కూత చెవికి వినసొంపుగా వినబడుతోంది తప్ప అందులో ఎక్కి ప్రయాణించే భాగ్యం మాత్రం పడమర మెట్టవాసులకు దక్కడంలేదు. కృష్ణపట్నం పోర్టు నుంచి కడప జిల్లా ఓబులవారిపల్లి వరకు రైల్వేలైన్ ఐదేళ్ల క్రితమే పూర్తయి గూడ్స్ రైళ్లు తిరుగుతున్నాయి. ప్యాసింజర్ రైళ్ల పరుగుకూ పచ్చజెండా ఊపుతారన్న ప్రచారం సాగినా ఆ ఊసే లేకుండా పోయింది.

భారత రైల్వేలోనే ప్రత్యేకం..

భారత రైల్వేలోనే ఈ రైలు మార్గం ప్రత్యేకంగా నిలుస్తోంది. 113 కి.మీ పొడవైన ఈ మార్గంలో ఒక్క గేటు కూడా లేదు. పైగా కొండను చీల్చుతూ 6.6 కిలోమీటర్ల పొడవైన విద్యుదీకరణతో ఏర్పాటైన సొరంగ మార్గం కావడం మరో విశేషం. ఈ మార్గంలో మొత్తం ఆరు రైల్వేస్టేషన్లు ఉండగా, ప్రతి స్టేషన్ వద్ద మూడు ట్రాక్‌లు ఏర్పాటు చేశారు. కడప జిల్లాలోని మంగంపేట, చెర్లోపల్లె, నెల్లూరు జిల్లాలోని నవాబుపేట, సంకురాత్రిపల్లి, కట్టుబడిపల్లి, కసుమూరులలో అధునాతన సౌకర్యాలతో స్టేషన్లు నిర్మించారు. కొత్తగా రాపూరుకు సమీపంలో రాపూరు ఎట్ వెలికల్లు ,పొదలకూరు మండలంలోని వీరంపల్లి సమీపంలోని కట్టుబడిపల్లి వద్ద స్టేషన్‌లు ఉన్నాయి. వెంకటాచలం వద్ద చెన్నై లైను, కడప జిల్లా ఓబులవారిపల్లి వద్ద ముంబయి రైల్వే లైన్‌లో కలుస్తుంది. వెంకటాచలం వద్ద ఈ లైన్‌కు కనెక్టివిటీ లేకున్నా ఓబులవారిపల్లి వద్ద మాత్రం మెయిన్‌కు కనెక్టివిటీ ఉంది. వెంకటాచలం వద్ద ఈ లైన్ కనెక్టివిటీ చేస్తే నెల్లూరు నుంచి కడపకు, నెల్లూరు నుంచి తిరుపతికి రైళ్లు తిరిగే వెసులుబాటు వస్తుంది.

- రాపూరు (ఆంధ్రజ్యోతి)

వెంకయ్య స్వప్నం..

వెలుగొండల్లో రైలు కూత పెట్టడం తన స్వప్నమని తరచూ పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చెప్పడమే కాదు.. ఆ స్వప్నాన్ని నిజం చేసి ఆ రైలు మార్గంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణించారు. త్వరలో ప్యాసింజర్ రైలు నడుపుతామని రైల్వే ఉన్నతాధికారులు ప్రకటించినా అది కాగితాల్లోనే ఉండిపోయింది.

4 మండలాలకు తొలిసారిగా..

జిల్లాలోని 4 మండలాల్లో తొలిసారిగా రైలు మార్గం ఏర్పాటైంది. రాపూరు, సైదాపురం, పొదలకూరు, డక్కిలి మండలాల్లో సుమారు లక్ష మంది రైలులో ప్రయాణించేందుకు ఈ రైల్వే లైన్ దోహదపడుతుంది. అయితే, తమ కళ్ల ముందే రైళ్లు పరుగెడుతున్నా తమకు రైలెక్కే భాగ్యం ఎప్పుడు కలుగుతుందా!? అని ఆశగా ఎదురుచూస్తున్నారు.



సొరంగ మార్గంలో లోపలిభాగం

ప్రాజెక్టు పేరు : కృష్ణపట్నం-ఓబులవారిపల్లి రైల్వే లైన్ దూరం : 113 కి.మీ వ్యయం : రూ.2000 కోట్లపైనే సొరంగ మార్గం : 6.6 కి.మీ రైల్వే స్టేషన్లు : 8 రైల్వే నిర్మాణానికి అనుమతి : 2006 ప్రారంభం : 2019, ఫిబ్రవరి గూడ్స్‌రైళ్ల పరుగు : 2019, జూన్



రామాయణం మహాకావ్యం

వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఆనంద్

భారతజాతి మొత్తాన్ని ఐక్యంగా ఉంచే గొప్ప భావజాలం గల మహాకావ్యం రామాయణమని కలెక్టర్ ఆనంద్ కొనియాడారు. గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలోని తిక్కన భవన్‌లో వాల్మీకి జయంతి జరిగింది. ఆ మహర్షి చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి అంజలి ఘటించారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవటం సంతోషకరమన్నారు. వాల్మీకి రాసిన రామాయణాన్ని ప్రతి ఒక్కరూ చిన్నప్పటి నుంచి వింటూ ఉంటారని, జీవితంలో ఎదిగే కొద్దీ రామాయణం స్ఫూర్తి అందరికీ అర్థమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జడ్పీ మాజీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్, జిల్లా వెనుకబడినవర్గాల సంక్షేమాధికారి కొల్లి ప్రసూన, సాంఘిక సంక్షేమశాఖ డీడీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

- నెల్లూరు హరనాథపురం, (ఆంధ్రజ్యోతి)

ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్ బదిలీ

నెల్లూరు, అక్టోబరు 17 (ఆంధ్ర జ్యోతి) : ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ పీ కృష్ణమోహన్ బదిలీ అయ్యారు. కావలి ఈఈగా ఉంటూ ఎఫ్ఏసీ ఎస్ఈగా ఆయన కొనసాగు తున్నారు. ఇటీవల జరిగిన బదిలీల్లో కావలి ఈఈ నుంచి పల్నాడు జిల్లా లింగంగుంట్ల ఎన్ఎస్‌జేసీ సర్కిల్‌కు ఈఈ గా బదిలీ అయ్యారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్ఏసీ ఎస్ఈలను కూడా బదిలీ చేస్తూ జలవనరులశాఖ కార్యదర్శి జీ సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ఇరిగేషన్ సర్కిల్ నూతన ఎస్ఈ (ఎఫ్ఏసీ)గా సుగాలి దేశేనాయక్‌ను నియమించారు. ప్రస్తుతం ఆయన నెల్లూరు డ్రైనేజీ డివిజన్ ఈఈగా ఉన్నారు. ఇటీవల బదిలీల్లో దేశే నాయక్ అనంతపురం నుంచి నెల్లూరుకు వచ్చారు. కాగా కావలి డీఈగా పని చేస్తున్న ముజాహిద్‌ఖాన్ పఠాన్‌కు కావలి డివిజన్ ఈఈగా ఎఫ్ఏసీ బాధ్యతలు ఇచ్చారు.



భూమిలో ఏమిటా శబ్దం!

చవటపల్లి రోడ్డు సమీపంలోని పొలంలో నుంచి వస్తున్న శబ్దం రైతులను భయాందోళనకు గురిచేసింది. చేజర్ల మండలం చిత్తలూరు గ్రామానికి చెందిన కూరపాటి బాబు అనే రైతు కలువాయి మండలం చవటపల్లి సమీపంలో 20 ఎకరాల్లో మినుము సాగు చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో గురువారం సదరు రైతు పొలం వద్దకు వెళ్ళారు. పొలంలోని భూమిలోని చిన్న రంధ్రం నుంచి గ్యాస్ లీక్ అవుతున్న శబ్ధం వినిపించింది. ఎంత సేపటికీ శబ్ధం తగ్గకపోవడంతో చుట్టూ ఉన్న రైతులకు ఈ విషయం చెప్పాడు. దీంతో వారు కూడా వచ్చి ఆ రంధ్రం దగ్గర అగ్గిపుల్ల వెలిగించి చూశారు. అయితే, మంటలు రాలేదు. కేవలం భూమిలో నుంచి గ్యాస్ లీక్ అయినట్టు శబ్దం వస్తున్నట్లు గ్రహించారు. ఎంతసేపటికీ శబ్దం అలాగే వస్తుండంతో రైతులు భయాందోళన చెందారు. ఈ విషయం మండలంలో దావానలంగా వ్యాపించింది.

- కలువాయి, (ఆంధ్రజ్యోతి)



మేత కోసం ఆవుల వలస..

వర్షాకాలం ప్రారంభమవడంతో స్థానిక పశుకాపరులు మేత కోసం పశువులతో ఉదయగిరి నియోజకవర్గం నుంచి పలు ప్రాంతాలకు వలస వెళ్లి అక్కడ కొంతకాలం ఉండి తిరిగి రావడం ఆనవాయితీ. ఈ క్రమంలో జలదంకి మండలం బ్రాహ్మణ క్రాక నుండి కలిగిరి, దుత్తలూరు మీదుగా కడప జిల్లా బద్వేలు ప్రాంతానికి గోవులను మేత కోసం తరలించకుపోవడం ఆంధ్రజ్యోతికి కనిపించింది.

- కలిగిరి

రోగాలొస్తాయి

జాగ్రత్త!

- జిల్లాలో విస్తారంగా వర్షాలు
- అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం
- అవగాహన, అప్రమత్తత అవసరం

నెల్లూరు వైద్యం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : అల్పపీడన ప్రభావంతో గడిచిన నాలుగు రోజులు జిల్లా అంతటా విస్తారంగా వర్షాలు కురిశాయి. ఎడతెరపి లేని వర్షాల వల్ల కొత్త నీరు రావడం, నీటి వనరులు కలుషితం కావడం, పారిశుధ్యలేమి తదితర కారణాలతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా కలరా, డయేరియా వంటి వాటితోపాటు డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకే అవకాశం ఉంటుందంటున్నారు. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచిస్తున్నారు.


ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి

- తాగునీటిని బాగా కాచి తాగాలి
- పండ్లు, కూరగాయలను వేడి నీళ్లలో పరిశుభ్రంగా కడిగి ఉపయోగించాలి.
- పిల్లలు బయటి నుంచి వచ్చిన తర్వాత కాళ్లు, చేతులు శుభ్రంగా కడగాలి
- ఇంట్లో ఆహార పదార్థాలన్నిటిపై మూతలు పెట్టాలి.
- తాజాగా ఉడికించిన కూరగాయలనే ఆహారంగా తీసుకోవాలి
- నిల్వ ఉంచిన పదార్థాలకు దూరంగా ఉండాలి
- కొవ్వులు, నూనెలు తీసుకోవటం పరిమితం చేయాలి
- పాల ఉత్పత్తులను తగ్గించాలి. హెర్బల్ టీ తాగటం మంచిది.
- ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచేందుకు క్రమం తప్పకుండా శ్వాసకు సంబంధించిన వ్యాయామాలు, ప్రాణాయామం వంటివి చేయాలి.

కాచి చల్లార్చిన నీటినే తాగాలి

ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా నీరు కలుషితమయ్యే అవకాశం ఉంది. ప్రతి ఒక్కరు కాచిన నీటినే తాగాలి. ప్రత్యేక నీటి శుద్ధి కేంద్రాల ద్వారా తీసుకువచ్చే నీరు కూడా కొంత వరకు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున ఆ నీటిని కూడా కాచి తాగాలి. అలాగే ఆహారాన్ని కూడా వేడిగా ఉన్నప్పుడే తీసుకుంటే మంచిది.

- డాక్టర్ అమరేంద్రనాథ్‌రెడ్డి, పీహెచ్‌సీ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు



కావలిలోని పాతూరు అక్కమ్మ బావి నీటిలో క్లోరినేషన్ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది (ఫైల్)

96 వైద్య శిబిరాలు

తుపాను హెచ్చరికల నేపథ్యం లో జిల్లాలోని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శాఖ ముందస్తు చర్యల్లో భాగంగా 96 వైద్య శిబిరాలను ఏర్పాటు చేసిం ది. అత్యవసర బాధితులకు అవసరమైన వైద్య చికిత్సలు అందించేందుకు ర్యాపిడ్ రెస్పాన్స్ టీంలను సిద్ధం చేసిం ది. కందుకూరు. కావాలి ఏరియా ఆసుపత్రులతోపాటు డీఎంహెచ్‌వో కార్యాలయంలో కలిపి 5 టీంలను ఏర్పాటు చేశారు. వీటిలో ఓ వైద్యుడు, స్టాఫ్‌నర్సులు ఉంటారు. 29 తుపాను రిలీఫ్ కేంద్రాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ పెంచలయ్య పేర్కొన్నారు. అయితే తుఫాన్ తీరం దాటి వర్షాలు తగ్గుముఖం పట్టడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

పంటను కాపాడుకోండిలా!

మూడు రోజులపాటు ఎడతెరపిలేని వర్షాల కారణంగా చేతికొచ్చిన పంటలతోపాటు ఇప్పుడిప్పుడే ప్రారంభ దశలో ఉన్న పంటలు దెబ్బతింటున్నాయి. ప్రారంభ దశలో ఉన్న పంటకు తెగుళ్లు, చీడపీడలు ఆశించే ప్రమాదం ఉంది. ప్రస్తుతం సాగులో ఉన్న వరితోపాటు మినుము, నిమ్మ, అరటి, మిరప వంటి పంటలను ఎలా కాపాడుకోవాలనే దానిపై కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) సమన్వయకర్త డాక్టర్ జి.లలితాశివజ్యోతి రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు.

- నెల్లూరు వ్యవసాయం, (ఆంధ్రజ్యోతి)



చేజర్ల : రామతీర్థంలో దెబ్బతిన్న వరిపైరును పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

• తెగుళ్లు, చీడపీడలు ఆశించే అవకాశం

● వరి : ప్రస్తుతం కోత దశలో ఉన్న వరి పొలాల్లో నీరు అధికంగా నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కాలువలు ఏర్పాటు చేసుకుని బయటకు పోయేలా చర్యలు తీసుకోవాలి. వంగిపోయిన వరి దుబ్బులను లేపి కట్టలుగా కట్టి నిలబెట్టాలి. అదేవిధంగా గింజ మొలకెత్తకుండా 5శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేయాలి. ఇక నారు మడుల్లో నిలిచిన నీరు బయటకు పంపాలి. ఎదుగుదలకు 5 సెంట్ల నారుమడికి కేజీ యూరియా, కేజీ పొటాష్ పైపాలుగా వేసుకోవాలి. తెగుళ్ల ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి లీటరు నీటికి 2 గ్రాముల కర్బెండజిం 12శాతంతోపాటు మ్యంకోజెబ్ 63 శాతం లేదంటే ఒక గ్రాము కార్బెండజిం 50 శాతండబ్లుపి(బావిస్టిన్) మందు ద్రావణాన్ని పిచికారీ చేయాలి. అదే విధంగా నాట్లు వేసిన పొలంలో నీరు నిల్వ లేకుండా బయటకు పంపాలి. డ్రమ్‌సీ డర్, నేరుగా విత్తే వరి పైరు ప్రస్తుతం విత్తుకోకుండా కొద్ది రోజులు ఆగిన తరువాత చేపట్టడం మంచిది. తేమ అధికంగా ఉన్న వాతావరణ పరిస్థితుల్లో నాటినట్లయితే మొలక కుళ్ల వంటి తెగుళ్ల ఆశించే అవకాశం ఉంది.

● మినుము : జిల్లాలో చాలా ప్రాంతాల్లో మినుము పంట వేసుకోవడం జరిగింది. మొలకదశలో ఉన్న పొలంలో నీటిని బయటకు పంపే మార్గాలు చేయాలి. కుళ్లు, మచ్చ తెగుళ్ల ఆశించకుండా లీటరు నీటికి 2మి.లీ హెక్సకొనజోల్ లేదంటే 1మి.లీ ప్రొపికోనజోల్ ద్రావణాన్ని పిచికారీ చేయాలి. ఈ దశలో చిత్తపురుగులు ఆశించే అవకాశం కూడా ఎక్కువగా ఉంది. కాబట్టి 2.5 మి.లీ క్లోరిపైరిఫాస్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

● మిరప : ప్రస్తుత పరిస్థితుల్లో మిరపకు వేరుకుళ్లు, ఎండు తెగులు సోకే అవకాశం ఎక్కువగా ఉంది. పొలంలో నుంచి నీటిని బయటకు పంపి లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ మందు ద్రావణాన్ని మొదళ్లు తడిచేలా 5రోజుల వ్యవధిలో 2 నుంచి 3సార్లు పిచికారీ చేయాలి. అదేవిధంగా లీటరు నీటికి 10గ్రాముల పొటాషియం నైట్రేట్ (13-0-45) కలుపుకుని పిచికారీ చేయాలి.

● ఆకుకూరలు : ఆకుకూరలు వంటి పంటలు వేసుకునే రైతులు కొద్ది రోజులు ఆగడం మంచిది. ప్రస్తుతం కూరగాయల్లో ఆకుతినే పురుగు ఆశించే అవకాశం ఉంది. నివారణకు క్వినాల్ఫాస్ 2మి.లీ లేదంటే క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి

● అరటి : పక్వ దశకు వచ్చిన పండ్ల తోగల్లో వెంటనే కోత చేపట్టాల్సిన అవసరం ఉంది. అధిక గాలులను తట్టుకునేలా కర్రలను ఏర్పాటు చేసుకోవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో అరటికి ఆకుమచ్చ తెగులు సోకే అవకాశం ఎక్కువగా ఉంది. కాబట్టి వర్షం ఆగిన 2 నుంచి 3 రోజులకు లీటరు నీటికి 1మి.లీ ప్రొపికోనజోల్ లేదంటే 1.4మి.లీ టెబుకోన జోల్‌తోపాటు ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ కలిపి పిచికారీ చేయాలి.



వరిపైరును పరిశీలిస్తున్న కేవీకే కోఆర్డినేటర్ లలితాశివజ్యోతి పక్కనే శాస్త్రవేత్త లోకేష్‌బాబు తదితరులు (ఫైల్)

● నిమ్మ : తోటల్లో గజ్జి తెగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ తోపాటు 0.1గ్రా స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ ద్రావణాన్ని లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. వేరుకుళ్లు తెగులు వ్యాపించకుండా లీటరు నీటికి 2గ్రాముల కార్బండజిం కలిపిన మందు ద్రావణాన్ని ఒక చెట్టుకు 20 లీటర్లు లెక్కన పాది అంత తడిచేలా పోయాలి.

చలిగాలులకు

రొయ్యలు భద్రం

ముత్తుకూరు (ఆంధ్రజ్యోతి) : తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షంతో పెరిగిన చలిగాలుల తీవ్రత నేపథ్యంలో రొయ్యలసాగులో పలు సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని మత్స్యశాస్త్రవేత్తలు తెలిపారు.

● తరచూ రొయ్యల చెరువులో నీటిని పరిశీలిస్తూ ఎలాంటి విష వాయువులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.



● వర్షాల సమయంలో ఒక చెరువు నుంచి మరో చెరువులోకి రొయ్యల మార్పిడి చేయరాదు. దీనివల్ల వైరస్ సంబంధిత వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఎక్కువ. చెరువులకు వలలు ఏర్పాటు చేసుకోవడం మంచిది.

● చల్లని వాతావరణం లో రొయ్యలు మేతను తక్కువగా తీసుకుంటాయి. అందువల్ల చెక్ ట్రేల ద్వారా మేత వినియోగాన్ని పరిశీలిస్తూ తగిన మోతాదులో మేత వేయాలి. లేదంటే మిగిలిన మేత వ్యర్థాలు చెరువు అడుగుభాగానికి పేరుకుని కుళ్లి విష వాయువులు తయారయ్యే అవకాశం ఉంది.

● చెరువులో ఆక్సిజన్ స్థాయిలు పడిపోకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రుళ్లే కాకుండా పగలు కూడా ఏరియేటర్లను వినియోగించి ఆక్సిజన్ స్థాయికి పెంచుకోవడం ఉత్తమం.

● శీతల వాతావరణంలో రొయ్యల్లో ఎదుగుదల లోపాలు ఏర్పడే అవకాశం ఉంది. అందువల్ల తక్కువ సాంద్రతలో రొయ్యలసాగు చేయడం ద్వారా సమస్యను అధిగమించవచ్చు.

న్యూస్ బాక్స్

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

లింగసముద్రం, (ఆంధ్రజ్యోతి) అక్టోబరు 17: అన్నెబోయినపల్లి సమీపంలోని మన్నేరు వాగులో ఇసుకను రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ షేక్ మమబూబ్ సుబాని తెలిపారు. ముం దుగా అందిన సమాచారం మేరకు తన సి బ్బంది బుధవారం అర్ధరాత్రి మన్నేరు వాగు లో ఇసుక నింపుకొని వెళుతున్న ట్రాక్టర్లు, డ్రైవర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించామ న్నారు. ఈ మేరకు ఇద్దరు డ్రైవర్లపై కేసు నమో దు చేశామన్నారు.

కూలిన పొగాకు బ్యారన్

వలేటివారిపాలెం, అక్టోబరు 17 (ఆంధ్ర జ్యోతి): నాలుగు రోజులుగా ఎడతెరిపి లే కుండా కురిసిన భారీ వర్షాలకు కాకర్లవారి పాలెంలో ఉండేల వెంకటకృష్ణారెడ్డి, గోదా ర మణారెడ్డిలకు చెందిన జాయింట్ పొగాకు బ్యారన్ కూలిపోయింది. సుమారు లక్షన్నర ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు వెంకట కష్ణారెడ్డి తెలిపారు. పొగాకుబోర్డు అధికారులు తమను ఆదుకోవాలని కోరారు.

దెబ్బతిన్న పొలాల పరిశీలన

చేజర్ల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మండలంలోని టికే పాడు, కోటి తీర్థం గ్రామాలలో నీట మునిగిన పొలా లను నెల్లూరు ఆత్మ పీడీ శివనారాయణ, కేవీకే కోఆర్డినేటర్ శివజ్యోతి గురువారం పరిశీలించారు. ఈ రెండు గ్రామాలలో సుమారు 70 హెక్టార్లలో వరిపైరు నేలవాలిన నేపథ్యంలో పంట పొలాలను పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివ రించారు, ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సురేఖ, నాయక్, ఏవో శశిధర్, వీపీఏ హసన్ రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

దగదర్తి, (బిట్రగుంట) అక్టోబరు 17: నారాయణపురం మాధ వయ్య స్వామి ఆల యంలో గురువారం ధ్వజస్తంభ, విగ్రహాల ప్రతిష్ఠాపన చేప ట్టారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జి పమిడి రవికుమార్ చౌదరి, మండల అధ్యక్షుడు అల్లం హను మంతరావు, నేతలు శ్రీహరినాయుడు, మారుబోయిన వేణుగోపాల్, గోపిసాని శీనయ్య, డేగా అంకయ్య, పులి శ్రీని వాసులు, సురేష్, గద్దగుంట మాధవరావు ఉన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తిచేయాలి

ఆత్మకూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని లేఅవుట్లలో వివిధ దశల్లో ఉన్న గృహ నిర్మాణ పనులను వేగ వంతం చేయాలని హౌసింగ్ పీడీ వేణు గోపాల్ తెలిపారు. గురువారం ఆయన బోయళ్లచిరువెళ్లలోని లేఔట్‌ను పరిశీలిం చారు. లబ్ధిదారులకు అవసరమైన మెటీ రియల్‌ను అందించి ఇళ్ల పూర్తయ్యేలా చూ డాలని అధికారులకు సూచించారు.

●అనంతసాగరం: సోమశిల, అనంత సాగరం, వడ్డిపాలెంలోని లేఅవుట్‌లలో ని ర్మాణ దశలో ఉన్న ఇళ్లను హౌసింగ్ పీడీ వేణుగోపాల్ పరిశీలించారు. లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈ శరత్, ఏపీవో దయాసాగర్, ఇంజ నీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నివారణ చర్యలు

వలటివారిపాలెం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): స్థానిక బస్టాండు సెంటరు లోని మూడు రోడ్ల కూడలిలో గురువారం స్థానిక ఎస్‌ఐ మరిదినాయుడు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ నివారణకు చర్యలు తీసుకున్నారు. ఆక్రమణలో రోడ్లు అన్న ఆంధ్రజ్యోతి కథనానికి ఎస్‌ఐ మరిదినాయుడు స్పందించారు. బస్టాండు సెంటరులోని ఆటోలు, ద్విచక్రవాహనాలు రోడ్లపై లేకుండా చర్యలు తీసుకున్నారు.

విత్తనాలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలో రాయితీపై శనగ విత్తనాలు కావాల్సిన రైతులు ఆయా రైతుసేవా కేంద్రాల్లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్ వెంకట సుబ్బారెడ్డి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

'రాళ్లపాడు'కు ఏఈనే దిక్కు!

● బదిలీపై వెళ్లిపోయిన డీఈలు, ఏఈలు ● ఆయకట్టు రైతుల ఆందోళన

లింగసముద్రం, (ఆంధ్రజ్యోతి) అక్టోబరు 17: నాలుగు మండలాల్లోని రైతుల జీవనాడి అయిన రాళ్ల పాడు ప్రాజెక్టుకు ప్రస్తుతం ఒక్క ఏఈ మాత్రమే దిక్కయ్యారు. ఇటీవల జరిగిన బదిలీల్లో ప్రాజెక్టులోని సబ్ డివిజన్-1, సబ్ డివిజన్-2లో పనిచేస్తున్న ఇద్దరు డీఈలు, నలుగురు ఏఈలలో ఇద్దరు డీఈలు, ముగ్గురు ఏఈలు బదిలీ అయ్యారు. వారిస్థానంలో డీఈలు కానీ ఏఈలు కానీ రాలేదు. అలాగే సింగ రాయకొండలోని బకింగ్‌హామ్ కెనాల్ నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన ఇద్దరు లస్కర్లు, ఒక అటెండరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ నుండి కందుకూరు మైనర్ ఇరిగేషన్ డీఈగా బదిలీపై వెళ్లిన హజరత్తయ్యను రాళ్లపాడుకు ఇన్‌చార్జి డీఈగా వ్యవహరిస్తున్నారు.

● సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో..

రాళ్లపాడు ప్రాజెక్టుపై ఒక ఏఈ, ఇద్దరు లస్కర్లు మాత్రమే పని చేస్తుండడంతో తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఇన్ చార్జి డీఈగా ఉన్న హజరత్తయ్య కందుకూరు నియోజకవర్గంలోని చెరువుల పరిస్థితిని కూడా వర్షాల సమయంలో చూడాల్సి ఉంటుంది. ఆయన అటు రాళ్లపాడు ఇటు చెరువులను పర్యవేక్షించాల్సి ఉం టుంది. ఇక ప్రాజెక్టుకు కొత్తగా పనులు వస్తున్నందున వాటిని కూడా అధికారులు పర్యవేక్షించాల్సి ఉం టుంది. ప్రస్తుతం సిబ్బంది కొరతతో ప్రాజెక్టుపై రాత్రి వేళల్లో కాపలా కూడా ఉండడం లేదని తెలుస్తోంది. ఇరిగేషన్ అధికారులు సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



రాళ్లపాడు ప్రాజెక్టు

వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు



కావలి: దెబ్బతిన్న అన్నపుగుంటకు వెళ్లే రోడ్డు

కావలి అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నాలుగురోజులుగా కురిసిన భారీ వర్షాలకు పట్టణంలో అన్నపుగుంట మీదు గా వైకుంఠపురం వెళ్లే రోడ్డు, కలుగోళ్లమ్మపేట దగ్గర రైల్వే ట్రాక్‌కు సమీపంలో పెద్ద గోయ్యి ఏర్పడింది. పాతూరులో పోలేరమ్మ అరుగు-శివాలయం రోడ్డులో గుంతలు పడ్డాయి. ముసునూరులో మర్రిచెట్టు కాలనీ వద్ద ట్రంకురోడ్డు వర్షపు నీటి ప్రవాహానికి అంచులు కోతకు గురయ్యాయి. మందా డిచెరువు ప్రాంతలంలో కచ్చా రోడ్లు దెబ్బతిన్నాయి. ఇంది రమ్మ కాలనీ పాంత్రంలో పలు రోడ్లు దెబ్బతిన్నాయి. బోగోలులో రైల్వేగేట్ ఎల్‌సీగేట్ -144కు పడ మర వైపు రోడ్డు దెబ్బతిన్నది. తిప్ప-ఉడ్‌హౌస్‌పేట మధ్య రోడ్డు ప్రమాదకరంగా మారింది. విశ్వనాథరావు పేట- తాళ్లూరు పంచాయతీల మధ్య ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్డుపై గుంటలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది.

● ఉదయగిరి రూరల్, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని దిలావర్‌భాయ్ వీధిలోని షేక్ షాహిదా పెంకుటిల్లు పైక ప్పు గురువారం తెల్లవారు జామున కూలింది. ఈ సమ యంలో కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో నిదిస్తున్నా అదృష్టవశాత్తు ఎలాంటి ప్రమాదం సంభవించలేదు.



ప్రమాదకరంగా ఉన్న నారాయణంపేట రోడ్డు

● అధ్వానంగా రహదారులు

ఆత్మకూరు, అనంతసాగరం, మర్రిపాడు, (ఆంధ్రజ్యో తి): ఆత్మకూరు మండలం వాశిలి, బట్టేపాడు, అప్పారావు పాళెం, బి.చిరువెళ్ల బండారుపల్లి గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి. నల్లపురెడ్డిపల్లి రోడ్డు గుంతల మయమైంది. అనంతసాగరం మండలం కొత్తపల్లి, వడ్డిపా లెం పొలాల్లో వరద నీరు చేరగా పైరు నెలవాలడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సోమశిల, అనంత సాగరంలో కూడా వరికి నష్టం వాటిల్లింది. సుమారు 400 ఎకరాల వరకు దెబ్బతిన్నట్లు వ్యవసాయాధికారులు గు ర్తించి నివేదికను ఉన్నతాధికారులకు పంపారు. సోమశిల ప్రధాన రోడ్డు ధ్వంసమై నరకప్రాయంగా మారింది. మంచాలపల్లి, కమ్మవారిపల్లి, పడమటికంబంపాడు వద్ద గుంతలు పడి ఉండగా ప్రమాదాలు జరుగుతున్నాయి. మర్రిపాడు మండలం పెగళ్లపాడు, పొంగూరులో విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. విద్యుత్ సిబ్బంది 8 చో ట్ల కొత్త స్తంభాలు ఏర్పాటు చేశారు. ఇక డివిజన్‌లోని పలు కాలు వలు, వంకలు జలకళను సంత రించుకున్నాయి. సోమశిల జలాశయంలోకి వరద నీరు వచ్చి చేరడంతో వరి, ఇతర పంటల సాగుకు నీటిఎద్దడి తీరినట్లయింది.

● కందుకూరు, (ఆంధ్రజ్యోతి): కందుకూరు డివిజన్ లో పొగనారు, మిరప, మినుము, మామిడి, సపోటా, జామాయిల్ పంటలకు మేలు జరిగింది. అలాగే లింగస ముద్రం-కొండాపురం రోడ్డు, తిమ్మారెడ్డిపాలెం- వెంగళా పురం రోడ్డు, తాతాహోటల్ నుంచి చీమలపెంట రోడ్లు దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వలేటివా రి పాలెం-అంకభూపాలపురం రోడ్డు దెబ్బతిన్నది. ఉలవ పాడు మండలం బహింగ్‌హామ్ కాలువ అంచున రోడ్డు కోతకు గురైంది. తెట్టు జాతీయ రహదారి- రామాయ పట్నం రోడ్డులో గుంతలు పడ్డాయి.

● ఉదయగిరి రూరల్ (ఆంధ్రజ్యోతి): మండలంలో కు రిసిన వర్షాలకు వరి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.



పీకేపాడు వద్ద రోడ్డుపై ఉన్న గుంతలు

సీతారామపురం మండలం నూతివారికొట్టాలు, సీతారామ పురం, సంగసానిపల్లి తదితర గ్రామాల్లో పూత, చేతికందే దశలో ఉన్న వరి పంట దెబ్బతింది. బాధిత రైతులకు పరిహారం అందేలా చూస్తామని వ్యవసాయ సహాయ సంచాలకులు పీ.చెన్నారెడ్డి తెలిపారు.

● దెబ్బతిన్న రహదారులు

వర్షాలకు సీతారామపురం-నారాయణంపేట, వింజ మూరు-నేరేడుపల్లి, ఉదయగిరి-బండగానిపల్లి ఘాట్‌రోడ్డు, కొండాయపాళెం-పామూరుపల్లి-తొడుగుపల్లి గ్రామాలతోపా టు అప్పసముద్రం, కొత్తపేట, బండకిందపల్లి, సాతువారి పల్లి, జీ.కొత్తపల్లి, కాకొల్లువారి పల్లి, రామాపురం, నల్లబోతు వారిపల్లి తదితర గ్రామాల రహదారులు దెబ్బ తిన్నాయి.



అధ్వానంగా ఉన్న నేరేడుపల్లి రోడ్డు

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

● గ్రామ ప్రాంతాల్లో ఘనంగా పల్లె పండుగ కార్యక్రమాలు
● పాల్గొన్న కందుకూరు, ఉదయగిరి ఎమ్మెల్యేలు ఇంటూరి, కాకర్ల
● సీసీ రోడ్డు పనులకు శిలాఫలకాల ప్రారంభం

వలేటివారిపాలెం, (ఆంధ్రజ్యోతి) అక్టోబరు 17: రాష్ట్రంలో గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. గురువారం బడే వారిపాలెం, పోకూరు, శాఖవరంలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో ఆయన సిమెంటు రోడ్లకు శంకుస్థాపన చేశారు. వైసీపీ పాలకులు పంచాయతీల అభివృద్ధిని నిర్వీర్యం చేశారన్నారు. గ్రామీణ రోడ్లకు తట్టమట్టి కూడ పోసిన పాపాన పోలేదని చెప్పారు. ప్రజలు రోడ్లపై ప్రయాణం చే స్తునప్పుడు నరకాన్ని చవిచూసినట్లు గుర్తుచేశారు. ఇక నుంచి అలాటి ఇబ్బందులు లేకుండా చేయడ మే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్ర మం లో పంచాయతీరాజ్ డీఈ వెంకటేశ్వర్లు, పీఆర్ ఏఈ శ్రీనివాసరావు, ఎంపీడీఓ నరేంద్రదేవ్, టీడీపీ మండలాధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, నేతలు పొడపాటి నరసింహం, తాటికొండ సింహాద్రి, ఇంటూరి రంగారావు, పొడపాటి శకరయ్య, సోమి నేని తిరుమలరావు, వడ్లమూడి నరసయ్య, పాడు రంగారావు, లక్ష్మీనరసింహం పాల్గొన్నారు.

● ఇంటూరిని కలిసిన డీఎస్పీ

కందుకూరు నూతన డీఎస్పీగా సీహెచ్ వీ.బాలసుబ్రహ్మణం గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇంటలిజెంట్ డీఎస్పీగా ఉన్న ఈయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన డివిజన్‌లోని సీఐలు, ఎస్సైలు ఆయనకు పుష్పగుచ్చాలతో అభినందలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరా వుని పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.



వలేటివారిపాలెం: శిలాఫలకం ఆవిష్కరణలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు



కొండాపురం: శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

కొండాపురం, (ఆంధ్రజ్యోతి): పంచాయతీల అభివృద్ధి కో సమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్‌లు ప్రతిష్ఠాత్మకంగా పల్లెపండుగ కార్యక్రమాన్ని చేపట్టారని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపా రు. గురువారం గొట్టిగుండాల, ఉప్పలూరు, చింతలదేవి పంచాయతీలలో తొమ్మిది పనులకు సంబంధించి సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.47.28లక్షలతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేసి శిలాఫలకం ప్రారంభించారు. అనం తరం చింతలదేవి మాజీ సర్పంచ్ సీనియర్ నాయకుడు ఓరుగంటి కొండయ్యను పరామర్శించారు. కార్యక్రమంలో టీడీపీ కన్వీనర్ మామిళ్లపల్లి ఓంకారం, యారవ కృష్ణయ్య దామా మహేశ్వరరావు, గంటా నరసింహులు, పోలినేని రమేష్, సీహెచ్ వెంకటాద్రి, నరసింహులు పాల్గొన్నారు.

లింగసముద్రం, (ఆంధ్రజ్యోతి): ఎర్రారెడ్డిపాలెంలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీని వాసులు ఆయన మాట్లాడారు. అనంతరం ఉట్లవారిపా లెంలో రూ.18.30 లక్షలతో సీసీ రోడ్డుకు, రూ.6.50 లక్షలతో నిర్మించే ఆర్వో ప్లాంటుకు శంకుస్థాపన చేశారు. అనం తరం వెంగళాపురంలో రూ.6.67లక్షలతో నిర్మించే సీసీ రో డ్డు పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో సర్పంచు మల్లికార్జున, ఏపీఓ షేక్ సమీర్‌బాషా, కార్యదర్శి లక్ష్మీనారా యణ, నేతలు పెద్ద మాధవ, ఆర్ మాలకొండయ్య, ఎల్.ప్రసాద్, ఎన్.నారాయణ, సీహెచ్ రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



జలదంకి: నివాళులర్పిస్తున్న అధికారులు

జలదంకి, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి) : స్థానిక తహసీ ల్దా ర్ కార్యాలయంలో గురువారం మహర్షి వాల్మీకి తహ సీల్దార్ ప్రమీల ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీటీ, ఆర్‌ఐలు జూలీబా య్, శ్రీజ రీసర్వే డీటీ శ్యాంసన్, ఎఎస్‌ఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.

వలేటివారిపాలెం: స్థానిక గ్రంథాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథపాల కుడు ఎల్.ప్రభాకర్‌రెడ్డి, కొల్లిబోయన శింగయ్య, దుద్దూరు అంజయ్య, మాధవరావు పాల్గొన్నారు.

అల్లూరు: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీ ల్దారు లక్ష్మీనారాయణ వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీటీ ప్రవీణ్‌కు మార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి రూరల్: పట్టణంలోని వాల్మీకి వీధిలో వాల్మీకి సంఘ నాయకులు, ప్రజలు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే తహసీ ల్దా రు కార్యాలయంలో తహసీల్దారు సుభద్ర, ఉద్యోగులు, సి బ్బంది, మేకపాటి గౌంతరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళా శాలలో అసోసియేట్ డీన్ కృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆత్మకూరు: స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో బి పావని వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వేణుగోపాల్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ గంగాధరరావు, ఎస్‌ఐలు జిలాని, సాయిప్రసాద్ నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీడీవో బజాక్‌ప్రవీణ్, రవాణాశాఖ కార్యాల యంలో రాములు పూలమాల వేసి నివాళులర్పించారు.

● వరికుంటపాడు : భోగ్యంవారిపల్లిలో వాల్మీకి బో యసంఘం సభ్యులు వాల్మీకి జయంతి వేడుకలను ఘనం గా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు భోగ్యం నవీ న్, యు మోహన్‌రాజ, భోగ్యం వెంగయ్య, భోగ్యం మార్కం డేయులు, ఎస్ శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

● సీతారామపురం: స్థానిక మండల కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయం తిని నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో చంద్ర శేఖర్, సీని యర్ అసిస్టెంట్ ఖలీల్, కార్యదర్శి రామ్‌నాథ్‌రెడ్డి, అమీర్, ఏఎన్‌ఎం రత్తమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు: నివాళులర్పిస్తున్న డీఎస్పీ వేణుగోపాల్

● దుత్తలూరు(ఉదయగిరి రూరల్): వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా దుత్తలూరు బీసీ కాలనీలో వాల్మీకి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి సంఘ నాయకులు, ప్రజలు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియో జకవర్గ అధికార ప్రతినిధి, నియోజకవర్గ వాల్మీకి సాధికారత కన్వీనర్ చల్లా ప్రసాద్, పాల్గొన్నారు.

సంగం: స్థానిక తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాల్లో గురువారం వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు కార్యాలయం లో వాల్మీకి చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో షాలెట్ వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

బ్రిడ్జి మీదకు వాలినా పట్టించుకోరా..



కావలిలోని ఉదయగిరిరో డ్డులో వేపచెట్టు పూర్తిగా ఒరిగి ఆర్వోబీ వంతెన మీదకు వాలి పోయింది. చెట్టు బరువు వంతెన మీద పడి వంతెన దెబ్బతినే ప్రమాదం ఉంది. ఈ సమస్యతో ఆర్వోబీపై నున్న పుట్‌పాత్‌పై రాకపోకలు సాగించే పాదచా రులకు వేప చెట్టు కొమ్మలు త గులుతున్నాయి. అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరు తున్నారు.

- కావలి (ఆంధ్రజ్యోతి)

ఒరిగిన విద్యుత్ స్తంభాలు



కూనిపాలెం ప్రధాన రోడ్డులోని నాలుగైదు విద్యుత్ స్తంభాలు ఒరి గి ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ సమస్యతో విద్యుత్ తీగలు కూడా కిం దకు వేలాడుతున్నాయి. వీటితో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొ స్తుందోనని వాహనదారులు భయా ందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తు తం వర్షాకాలం కావడంతో గాలు లతో కూడిన వర్షాలు వస్తే స్తంభా లు నేలకొరిగే ప్రమాదం ఉందన్నా రు. అధికారులు స్పందించి ప్రమా దాలు జరుగక ముందే వీటిని సరిచేయాలని కోరుతున్నారు.

- వలేటివారిపాలెం (ఆంధ్రజ్యోతి

రాష్ట్రాభివృద్ధే లక్ష్యం : మంత్రి ఆనం

● పారదర్శకంగా ఉచిత ఇసుక విధానం అమలు
● ఆత్మకూరు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఆత్మకూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సరికొత్త నిర్ణయాలు తీసుకుంటు న్నారని రాష్ట్ర దేవదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. గురువారం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు రూరల్ మండల పార్టీ నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో వ్యక్తిగత అవసరా లకు ఉచితంగా ఇసుకను తీసుకెళ్లవచ్చన్నారు. అధికారులు ఎవరైనా అడు కుంటే వారిని సస్పెండ్ చేస్తామని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడాలేని విధంగా సరికొత్త మద్యం పాలసీని తీసుకొచ్చా మని, పేదవాడి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన అన్ని బ్రాండ్ల మద్యాన్ని క్వార్టర్ బాటిల్ రూ.99కే అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి ఇండస్ట్రియల్ పాలసీని ప్రవేశపెట్టారని తెలిపారు. రాష్ట్రంలో ఐదు నియోజకవర్గాలను సభ్యత్వ నమోదుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంపికచేసి అబ్జర్వర్లను నియమించారని, అందులో ఆత్మకూరు నియోజకవర్గం ఎంపిక కావడంతో ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కార్య క్రమంలో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. ఆత్మ కూరు నియోజకవర్గంతో పాటు జిల్లా సమగ్రాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రాబోవు ఐదే ళ్లలో పరిశ్రమలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటు, వివిధ రెసిడెన్షియల్ కళా శాలలు, స్కిల్ కళాశాలల ఏర్పాటుకు కృషి చేస్తామని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఆలయాల మరమ్మతులకు రూ. 5లక్షల వరకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తల సూచనలు, సలహాల మేరకు అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తామని వివరించారు. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదులో కూడా నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని తెలిపారు.

వరద బాధితులకు విశ్వోదయ సంస్థల వితరణ

● ఎమ్మెల్యేకు రూ.లక్ష చెక్కు అందజేత



ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డికి చెక్కు అందచేస్తున్న విశ్వోదయ సంస్థల బాధ్యులు

కావలి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : విజయ వాడ వరదబాధితులకు చేయూతగా విశ్వోదయ సంస్థలు రూ.లక్ష విత రణ చేశారు. గురువా రం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణా రెడ్డికి ఆయన నివాసంలో చెక్కును అందజేశారు. విరాళాలను విశ్వోదయ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, జవహర్‌భారతి జూనియర్, డిగ్రీ కళా శాల, జవహర్‌భారతి నర్సింగ్ కళాశాలల విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకే తర సిబ్బంది సమకూర్చారు. కార్యక్రమంలో జవహర్‌భారతి డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, స్వయంఉపాధి కోర్సుల డైరెక్టర్ మాల్యాద్రి, జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ శామ్యూల్‌రాజు, నర్సింగ్ కాలేజి ప్రిన్సిపాల్ బ్యూ లా, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ నాగేశ్వరరావు, హయూబ్ అహ్మద్, డిగ్రీ కళాశాల లైబ్రేరియన్ బ్రహ్మానందం పాల్గొన్నారు.

● అడవులను సంరక్షించాలి

ఆక్రమణలతో, కలప అక్రమ నరికివేతతో అన్యాక్రాంతం అవుతోన్న అడవులను సంరక్షించాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి అటవీశాఖ అధికారులకు సూచించారు. కావలి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జీ. శేషు గురువారం తమ సిబ్బందితో కలిసి మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసి పూల మొక్కను అందజేశారు.

● అల్లూరు సమస్యలపై చర్చ

అల్లూరు నగర పంచాయితీ సమస్యలపై మున్సిపల్ కమిషనర్ ఉమా మహేశ్వరరావుతో ఎమ్మెల్యే చర్చించారు. కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఉమామహేశ్వరరావు కావలిలో ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

పెన్నా పొర్లుకట్టల పటిష్టతకు చర్యలు

సంగం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): వర్షాల సీజన్ ప్రారంభమవడంతో పెన్నాతీర ప్రాంతాల్లో వరదల వల్ల ప్రమాదం వాటిల్లకుండా ముందుస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని మండల ప్రత్యేకాధికారి రమేష్ నాయక్ పేర్కొన్నారు. అందులో భాగంగా గురువారం పెన్నానది తీరంలో ఉన్న సంగం మండలాన్ని సందర్శించి చేపట్టాల్సిన రక్షణ చర్యలపై తహసీల్దారు సోమ్లా నాయక్‌తో చర్చించారు. పెన్నా కాలువల పొర్లుకట్టలు బలహీనంగా ఉంటే తమ దృష్టికి తెస్తే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రక్షణ చర్యలు చేపడతామని తెలిపారు.

లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయిస్తే చర్యలు

లింగసముద్రం, (ఆంధ్రజ్యోతి) అక్టోబరు 17: దీపావళి పండుగ సంద ర్భంగా టపాసులు అమ్మే యజమానులు సంబంధిత అధికారుల నుండి లైసెన్సు తీసుకోకుండా టపాసులు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై షేక్ మహబూబ్ సుబాని గురువారం తెలిపారు. అలాగే లైసెన్సు పొంది టపాసులు అమ్మదలచిన షాపు యజమానులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.


విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

లింగసముద్రం, (ఆంధ్రజ్యోతి) అక్టోబరు 17: వెంగళాపురంకు చెందిన ఎలిపాటి శ్రీను (48) గురువారం విద్యుదాఘాతంతో మరణించాడు. కరెంటు స్తంభం నుంచి ఇంట్లోకి వచ్చే సర్వీసు వైరుకు విద్యుత్ సరఫరా కావడం లేదు. ఈ వైరును బాగు చేసేందుకు ఉదయం 10గంటల సమయంలో స్తంభం ఎక్కి పట్టుకొన్నాడు. ఈ సమయంలో వైరుకు విద్యుత్ సరఫరా కావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. అయితే బంధువులు అతన్ని చికిత్స కోసం కందుకూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు తెలిపారు.

'రాళ్లపాడు'లో పెరిగిన నీటిమట్టం

లింగసముద్రం (ఆంధ్రజ్యోతి) : రాళ్లపాడు ప్రాజెక్టులో నీటిమట్టం 14 అడుగులకు చేరింది. ప్రాజెక్టులోకి 900 క్యూసెక్కుల మేర నీరు వస్తున్నట్టు ప్రాజెక్టు ఏఈ చంద్రమౌళి తెలిపారు. ఎగువ ప్రాంతంలో వర్షాలు ఆగడంతో నీటి ప్రవాహం తగ్గినట్టు పేర్కొన్నారు. ప్రస్తుతం ఉత్తర కాలువ నుంచి 180 క్యూసెక్కులు, మిగిలిన నీరు మన్నేరు నుంచి వస్తున్నట్టు పేర్కొన్నారు.

వైద్యశిబిరం సందర్శన



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రియంవద

ఉలవపాడు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): స్థానిక మన్నేటికోట పంచా యతీ పరిధిలోని జీవీఆర్ ఎస్టీ కాలనీలో తుఫాన్ బాధితుల పునరావాస కేంద్రలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును గురువారం జిల్లా ఉప వైద్యాధికారి ప్రియంవద సందర్శించారు. వర్షాలకు ప్రజలు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రతలపై అవగాహన కల్పించాలని వైద్యఆరోగ్య సిబ్బందికి సూచించారు. అనంతరం కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట కరేడు వైద్యాధికారి శ్రీనివాసరావు, ఎంపీహెచ్‌ఈవో ఎస్‌కే ఆరీఫ్, లక్ష్మీనారాయణ, ఏఎన్‌ఎం శోభ ఉన్నారు.